ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 244, పేజీలు : 10+4 వెల : 6.50

ముంబయిలో రూ. 1476 కోట్ల డ్రగ్స్ పట్టివేత 5లో

62.33 కోట్లకు పెరిగిన కరోనా వైరస్ కేసులు



ఆదివారం మైసూర్‌లో భారీ వర్షంలో మాట్లాడుతున్న రాహుల్

## మైసూరు చేరుకున్న రాహుల్ యాత్ర

**మహాత్ముడికి నివాళులర్పించి కొనసాగించిన కాంగ్రెస్ అగ్రనేత**

జోరు వానలోనూ ముమ్మరంగా సాగిన యాత్ర

# రైతు భరోసాతో ఆసరా

- బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు రూ. 9093 కోట్లు
- వ్యవసాయ మార్కెటింగ్ శాఖపై సిఎం జగన్ సమీక్ష
- రైతులనుంచి కొనుగోలు చేసిన పంట ఉత్పత్తులకు 10 రోజుల్లోగా నగదు చెల్లింపు





**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రాష్ట్ర పురోగతి కీలకమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు. రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయేపంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్‌ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతు ధరలు లభిస్తున్నాయా ? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్సను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. పంటలకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్ళల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విషయంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి, వేరు శనగ, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు జారీ చేసారు. పత్తి రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. పంటలను అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నయ మార్కెట్లను చూపించాలి, లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖా మంత్రి, సంబంధిత అధికారులతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. రైతులకు అందుతున్న కనీస ≫2

## దుర్గమ్మకు సిఎం పట్టు వస్త్రాలు

### వైభవంగా మూలా నక్షత్రం నాడు దసరా వేడుకలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 2, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను ఆదివారం సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకువచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ముందుగా ఆలయానికి చేరుకున్న సిఎంకు అక్కడ డిప్యూటి సిఎం, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ, మంత్రి జోగిరమేష్, ఎమ్మెల్యేలు మల్లాదివిష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ బాగ్యలక్ష్మి,లు స్వాగతించారు. పండితులు పూర్ణకుంభంతో అధికార స్వాగతం పలకగా ఆలయానికి చేరుకున్న సిఎంకు ఆలయ స్థానాచార్యులు పరివేష్టితం చేసి, అమ్మవారికి సమర్పించే పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను సిఎం తలపైపెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించి అక్కడ దుర్గమ్మకు సమర్పించారు. అంతరాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల శివప్రసాద్, ఇతర అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిఎంకు శ్రీ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:**
దుర్గమ్మను శ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా ఆదివారం రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ ఎంపిలు కేశినేని నాని, నందిగం సురేష్, బాలశౌరి, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, కొడాలి వెంకటేశ్వరరావు, కె అనిల్‌కుమార్, కిలారు వెంకట రోశయ్య, ఎమ్మెల్సీలు తలసిల రఘురాం, మొండితోక అరుణ్‌కుమార్, కల్పలతా రెడ్డి, ఎండి రుహుల్లాలు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించిన తదుపరి వేదాశీర్వచనం ≫2



గాంధీ జయంతి సందర్భంగా మహాత్మునికి నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

## పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యాన్ని అమలు చేస్తున్నాం

శాస్త్రీజీ ఆశించిన రీతిలో వ్యవసాయం అభివృద్ధి

ఇద్దరు మహానేతలకు నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతి యుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశ మిచ్చారన్నారు. మాటల కన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాల న్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిం ≫2

## హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర భగ్నం

జంటనగరాలలో బాంబుదాడులకు యత్నం

సిటీ పోలీసులకు చిక్కిన ముగ్గురు వాంటెడ్ ఉగ్రవాదులు

ఐఎస్ఐ ఉగ్రవాదుల నుంచి నిధులు, హ్యాండ్ గ్రనేడ్ల చేరవేత



పోలీసులు అరెస్టు చేసిన ఉగ్రవాదులు

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో బాంబు దాడులకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పన్నిన కుట్రను సిటీ పోలీసులు భగ్నం చేశారు. దసరా ప ండగ వేళ జనసమూహం వున్నచోట హ్యాండ్ గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోం సృష్టించేందుకు కుట్ర పన్నిన ముగ్గురు ఉగ్రవాదులు ఈ సందర్భంగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి నాలుగు హ్యాండ్ గ్రేనేడ్లతో పాటు భారీగా నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

దేశ వ్యాప్తంగా ఉగ్ర దాడులకు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) పన్నిన కుట్రలను భగ్నం చేసిన పోలీసులు ఈ క్రమంలో ఇతర ఉగ్ర సంస్థలతో పాటు వాటి సానుభూతిపరులపై నిఘా వుంచగా సిటీ పోలీసులకు ఆదివారం నాడు ముగ్గురు కరుడుగట్టిన ఐఎస్ఐ ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మలక్‌పేట్‌లోని మూసారాంబాగ్‌కు చెందిన అబ్దుల్ జాహెద్ అలియాస్ మోటు (40), అదే ప్రాంతంలోని అక్బర్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ అలియాస్ అబ్దుల్ సమీ (39), హుమాయూన్‌నగ ర్‌కు చెందిన మాజ్ హసన్ ఫారూక్ అలియాస్ మాజ్ (29) అనే ముగ్గురు ఉగ్రవాదులు జంట నగరాలలో దసరా పండగ వేళ నగరంలో జనం ఎక్కువగా వుండే ప్రాం తాలలో గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోమం సృష్టించాలని వ్యూహం రచించారు. ఈ ముఠాకు జాహెద్ నాయకుడు. ఇతనిపై అనేక ఉగ్ర కేసులున్నాయి. ఇందులో 2005లో బేగంపేట్‌లో అప్పట్లో వున్న సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి కేసు కూడా వుంది. ఈ కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా వున్న బం గ్లాదేశ్‌కు చెందిన దాలిన్‌తో పాటు ఇతన్ని అడ్డుకున్న హోంగార్డు సత్యనారాయణ కూడా బలయ్యాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేపింది. దేశంలో పారా మిలటరీ, రక్షణ బలగాల కార్యాలయాలు మినహా శాంతి భద్రతల పోలీసు కార్యాలయాలపై ఈ తరహా దాడులు జరగడం అదే మొదటిసారి.

ఈ కేసులో జాహెద్ సహా అనేక మంది నిందితులున్నారు. కాగా ఈ ఘటన తరువాత జాహెద్ అరెస్టయి బెయిలుపై విడుదలై పారిపోయి అజ్ఞాతంలో వుంటూ పాకిస్తాన్‌లోని ఐఎస్ఐ ఉగ్రవాదులతో కలిసి హైదరాబాద్‌లో బాంబుదాడులకు కుట్రలు పన్నుతూనే వున్నాడు. ఈ క్రమంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల నుంచి జాహెద్‌కు భారీగా నిధులతో పాటు హ్యాండ్ గ్రానేడ్లు అందాయి. ఈ గ్రానేడ్లను వాడి దసరా రోజున జంట నగరాలలో విధ్వంసం సృష్టించేందుకు జాహెద్ వ్యూహం రచించాడు. ఇందుకుగానూ తనకు నమ్మకంగా వున్న స మీయుద్దీన్, హాసన్ ఫారుక్‌లను ఎంచుకు న్నాడు. ఈఇద్దరుకూడా ఉగ్రవాదులే కావడం గమనార్హం. వీరికి కూడా పాక్‌లోని ఉగ్రవాదుల నుంచి దండిగా డబ్బులు అందాయి.

ఇదే సమయంలో పాక్‌లో రహస్యంగా వున్న హైదరాబాద్‌కు చెందిన ఉగ్రవాదులు షర్ఫతుల్లా ఘోరీ అలియాస్ సిద్ధిఖీ, సిద్ధిఖీ బిన్ ఉస్మాన్ ≫2

## పార్టీలో సంస్కరణలు నా లక్ష్యం: శశిథరూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన అభ్యర్థులు మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్ ప్రచారం ముమ్మరం చేశారు. అందులో భాగంగా శశిథరూర్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. కాంగ్రెస్ నేతలను కలువనున్నారు. తాజాగా ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ... ఇదేమీ యుద్ధం కాదని, తామీమీ శత్రువులం కాదని స్పష్టం చేశారు. ఇవి తమ పార్టీ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు మాత్రమేనని అన్నారు. ఖర్గే కాంగ్రెస్ పార్టీలోని టాప్-3 నేతల్లో ఒకరని తెలిపారు. అయితే ఖర్గే వంటి నేతలు పార్టీలో ఎలాంటి మార్పును తీసుకురాలేరని, ఉన్న వ్యవస్థలనే కొనసాగించడం తప్ప వారేమీ కొత్తగా చేయలేరని థరూర్ పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్న మార్పు నాతోనే సాధ్యం అంటూ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల మధ్య బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇటీవల బ్రిటన్ ప్రధానిని ఎన్నుకునేందుకు కన్జర్వేటీవ్ పార్టీ అనుసరించిన విధానం తరహాలోనే సభ్యుల మనోగతాలను తెలుసుకోవాలని శశిథరూర్ సూచించారు. సంస్థాగత సిద్ధాంతాలను తోడు ప్రభావవంతమైన నాయకత్వమే కాంగ్రెస్ పార్టీని సమర్థంగా నడిపించగలమని అభిప్రాయపడ్డారు. నెహ్రూ-గాంధీ కుటుంబీకులకు కాంగ్రెస్ శ్రేణుల హృదయాల్లో ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. ఈక్టోబర్ 17న కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి.

## దసపల్లా భూములపై రాజకీయం వద్దు

### ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలు

**విశాఖపట్నం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** నగరంలోని దసపల్లా భూములపై రాజకీయ రంగు పులమొద్దు అని ఆ భూముల యాజమాని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేశారు. రాజకీయపరమైన అవసరాల నేపధ్యంలో పలువురు చేస్తున్న ఆరోపణలతో తీవ్రంగా కలత చెందారని దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టంచేశారు. రాజకీయంగా లబ్దిపొందేందుకు రాజకీయ పలుముకొని... కొంతమంది రాజకీయ ప్రముఖులను ఈ అంశంలోకి తీసుకొనిరావడం సమంజంసం కాదని ఆయన స్పష్టంచేశారు. భూములకు సంబంధించిన అంశం కోర్టులో వుందని, కొంత స్థలంపై కోర్టు వివాదం నడుస్తుండగా, మరికొంత స్థలం క్రయ, విక్రయాలకు అనుకూలంగా వుందనిచ ఆ స్థలం థర్డ్ పార్టీకి విక్రయించినట్టు ఆయన స్పష్టంచేశారు. రాజకీయమైన రంగును పులుముతూ... మమ్ముల్ని నవ్వులపాలు చేస్తూ... రాజకీయంగా లబ్దిపొందాలని ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆ భూముల యాజమాని మహారాణి రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ పేరిట ఆయన తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ వివరించారు. విశాఖ నగరంలో దసపల్లా భూములకు చట్టబద్ధమైన, నిజమైన యజమానులైన దసపల్లా మహారాణి రాణి కమలా దేవి, ఆమె కుమారుడు దిగ్విజయ్ చంద్రదేవ్ భాంజ్ మాత్రమేనని వివరించారు. ఈ దసపల్లా భూములను సుప్రీంకోర్టు సైతం ప్రయివేటు భూములుగానే ప్రకటించినట్టు ఆయన పేర్కొన్నారు.

2015లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏపీ అడ్వకేట్ జనరల్ దసపల్లా రాణి కుటుంబసభ్యులకు, సన్నిహితులకు తెలియజేశారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా తెలియజేసినట్టు వివరించారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థులు స్వార్థ రాజకీయ పూరితంగా దాఖలు చేసిన వ్యాయజ్యాలు సైతం కోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. మహారాణి కమలాదేవికి అనుకూలంగా డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు నేపధ్యంలో... స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయాయి. దసపల్లా కుటుంబం 1959 నుంచి తమ భూమిలో కొంత భాగాన్ని థర్డ్ పార్టీలకు విక్రయించడం.. దసపల్లా కుటుంబానికి చెందిన కొనుగోలుదారులు, దసపల్లా కుటుంబ సభ్యులు కలిసి మిగిలిన భూమిని నిషేధిత రిజిస్టర్ నుంచి డి-నోటిఫై చేయాలని ప్రభుత్వంతో అవిశ్రాంతంగా ఉద్యమించారు. దసపల్లా కుటుంబ సభ్యులు, వారి కొనుగోలు దారులు ఆ భూములను అభివృద్ధి చేసేందుకు అష్యూర్ డెవలపర్స్ ఎల్ఎల్‌పితో సంయుక్తంగా అభివృద్ధి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని తెలియజేసుకుంటున్నాం. దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో కానీ, ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి లేదా అతని కుటుంబ సభ్యులతో రాజకీయ సంబంధాలు మా భూములకు సంబంధించి లేవని, మా భూములకు సంబంధించి మాలో మేము రాజకీయ నాయకులు సంప్రదించలేదని స్పష్టచేస్తున్నట్టు న్యాయవాదిఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టం చేశారు.


దసపల్లా కుటుంబం, భూమిని కొనుగోలు చేసి ఇతర లావాదేవీలు పూర్తిగా వారి వ్యక్తిగత లావాదేవీలని, పేర్లను ప్రమేయం చేయవద్దని, జోడించవద్దని దసపల్లా భూముల యాజమానులు అభ్యర్తిస్తున్నట్టు వివరించారు. ఈ భూమికి ఏదైనా రాజకీయ రంగు అయినప్పటికీ కొన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయిందని వివరించారు. అష్యూర్ డెవలపర్‌లతో ఒప్పందం పూర్తిగా మా ఇష్టానుసారంగా, వాణిజ్యపరమైన పరిశీలనపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఎటువంటి ఒత్తిడి, బలవంతం కానీ లేదని పేర్కొన్నారు.

దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో, పార్టీలోని వ్యక్తులతో మాకు సంబంధం లేదని, వ్యక్తిగత లావాదేవీలు మాత్రమేనని తెలియజేసుకుంటున్నామని ఆయన వివరించారు. దసపల్లా భూములపై ఎటువంటి లావాదేవీలైనా.. మా వ్యక్తిగతమైనవి మాత్రమేనని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేసినట్టు ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టం చేశారు.



## ఎదురు కాల్పుల్లో లష్కరే ఉగ్రవాది హతం

**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లో రక్షణ దళాలు గాలింపుచర్యలు ముమ్మరంచేసారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో బస్కుచరన్ ప్రాంతంలో మిలిటెంట్లు సంచరిస్తున్నారన్న నిర్దిష్టమైన సమాచారం అందడంతో గాలింపులు ముమ్మరంచేసారు. దీనితో మిలిటెంట్లు ఎదురపడిన జవాన్లపై కాల్పులకు తెగపడటంతో భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో లష్కరే తాయిబా ఉగ్రవాది చనిపోయాడు. మిలిటెంట్ షోపియన్ ప్రాంతంలోని నౌపోరా ప్రాంతానికి చెందిన నసీర్ అహ్మద్‌భట్ అని తేలింది. మిలిటెంట్ చనిపోయిన తర్వాత కూడా గాలింపుచర్యలు ముమ్మరంగా కొనసాగాయి. అయితే ఈమిలిటెంట్ స్థానికుడేనని, లష్కరేకు పనిచేస్తున్నట్లు తెలిపారు. అదనపు డిజిపి విజయ్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయిన ఉగ్రవాది అనేక ఉగ్ర నేరాల్లో పాలుపంచుకున్నాడని, ఇటీవలికాలంలోనే ఒక ఎన్‌కౌంటర్‌ప్రాంతంనుంచి తప్పించుకున్నట్లు కూడా తెలిపారు. సంఘటన ప్రాంతంలో ఉగ్రసమాచారంతోపాటు ఆయుధ సామగ్రి, ఒక ఎకె 47 తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 62.33 కోట్లు |
| మరణాలు-65.50 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 3,364 |
| మరణాలు - 7 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 66 |
| మృతులు -0 |






గాంధీజీ, శాస్త్రిజీలకు ఘన నివాళులు

ఆదివారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీజీకి, విజయ్ ఘాట్ వద్ద లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

## వారం - వర్జ్యం

**3-10-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తె హస్త
అష్టమి మ.3-36; పూర్వాషాఢ రా.12-25
వర్జ్యం ఉ.11-01 ల 12-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** దేవాలయాలు సందర్శిస్తారు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. భూ వివాదాలు తీరుతాయి.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు. ఆకస్మిక సంఘటనలు జరిగే సూచనలున్నాయి.

**వృశ్చికం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల విషయంలో జాగ్రత్త.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కుంభం:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# అహింసను మించిన ఆయుధం లేదు

## మహాత్మాగాంధీ, లాల్‌బహాదూర్ శాస్త్రికి నివాళులర్పించిన గవర్నర్ హరిచందన్



మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి** :అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అహింసా దినోత్సవం"గా జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ 153వ జయంతి దివంగత ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి 118వ జయంత వేడుకలు రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ, దివంగత ప్రధాని లాల్ బహుద్దూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్ప డానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పౌరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాదిమంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు. గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు.

మరోవైపు లాల్ బహుదూర్ శాస్త్రిజయంతిని ఈ రోజు కూడా జరుపుకుంటున్నామని, 'జైజవాన్ జై కిసాన్' అన్న శాస్త్రీజీ నినాదం మనందరి మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి సామాన్యులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేపథ్యంలో ప్రజా జీవితం దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. లాల్‌బహుదూర్ శాస్త్రి బలమైననాయకునిగా దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పటికి వినయంతో, మృదువుగా మాట్లాడేవారని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌పి సిసోడియా, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి

>>చారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేశ,జాతీయ ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయరంగం దోహదం చేస్తుందన్నారు.ఆ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రైతు క్షేమంగా ఉండాలని దివంగత ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి ఆశించారన్నారు,ఆయనను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ వ్యవస్థ,గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ అనుహ్య పాలనా మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వ పరిపాలన తరలివచ్చిందన్నారు.మన గ్రామాల్లో మన ఇంటి వద్దకే వచ్చి మన తలుపు తట్టి మనకు ఏ సహాయం కావాలన్నా కూడా వివక్షకు తావు లేకుండా, లంచాలకు తావులేకుండా మనకు మంచి చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి అక్టోబర్ 2, గాంధీజయంతికి మూడేళ్ళు పూర్తయిందన్నారు.

గ్రామస్వరాజ్యం మన అందరికీ కూడా కళ్ల ఎదుటే కనిపించేవిధంగా వీరందరూ సేవలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను అభినందిసూ ప్రజలంతా ఏక కాలంలో వారిని చప్పట్లు కొట్టి అభినందించడం సంతోషంగా ఉందన్నారు.ప్రజా సంబంధిత సేవలకు సంబంధించి ఇప్పటికి అమలులో వున్న విధానాన్ని బట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.మండల కేంద్రాల్లోని తహసీల్దార్,మండల పరిషత్, వ్యవసాయ శాఖ,సహకార వ్యవస్థలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు..

చిన్న ధృవీకరణ పత్రానికి సైతం వారాలు తరబడాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు..ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ కార్యాలయాల్లో.అర్జీలు అందించిన 72గంటల్లో పూర్తయ్యే 10 సేవలను మొదట ఈ సచివాలయాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ సేవలను క్రమేపీ పెంచుతూ పూర్తి స్థాయిలో సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు..,ఈ కార్యాలయాల ద్వారా మరణ.జనన ధృవీకరణ పత్రాల నమునాలను తక్షణం అందజేస్తారు .ప్రతిరోజు గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమం కొనసాగుతుంది..అమ్మఒడి,ఆరోగ్యశ్రీ,రైతు భరోసా,పించన్లు,ఫీజు రీయింబర్సుమెంటు తదితర పథకాలకు సంబంధించిన సేవలన్నింటిని సచివాలయాల ద్వారా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన క్రమంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యాలయాల ద్వారా సేవలు అందుతాయని విషయాన్ని అధికారులు నిరూపిస్తున్నారు.ప్రతి గ్రామంలో,వార్డుల్లో జనభాను అనుసరించి సచివాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు.

ఈ కార్యాలయాల పరిధిలో ఆయా పథకాలు అమలుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆయా సేవలకు సంబంధించి ఉద్యోగులకు విధి విధానాలు,బాధ్యతలకు సంబంధించి అవగాహన సదస్సులను,,శిక్షణను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అందిస్తున్నట్లు తెలిపారు.

కరోనా నియంత్రణ చర్యల్లోను,ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రయోజనదారుల దగ్గరికి చేర్చడంలో అనితర సాధ్యమైన రీతిలో వార్డు వాలంటీరులు పనిచేస్తున్నారన్నారు.ప్రజలకు ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రభుత్వం చేసిన వాగ్దానాల్లో 95శాతం పూర్తి చేసామన్నారు. గ్రామాల రూపే రేఖలు మారుతున్నాయన్నారు.

పట్టణాలు,నగరాలకు దీటుగా అంతర్జాలం, డిజిలైజేషన్ వంటి సదుపాయాలు వచ్చాయన్నారు.గ్రామాలనుంచి కుడా వర్క్ ఫ్రం హోంను నిర్వహించుకునే అవకాశం తీసుకుని వచ్చామన్నారు. గ్రామాలో అత్యంత ఆధునీక వైద్యసేవలను అందించే రీతిలో విలేజీ క్లినిక్ వ్యవస్థను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాలు దేశ చరిత్రలోనే నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు.ఈ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా మన ప్రభుత్వం కీలక సంస్కరణలు తెచ్చిందన్నారు.లాల్ బహుద్దూర్ శాస్త్రికుడా రైతులు బాగుండాలని ఆశించారన్నారు.ఆ రీతిలోనే మనం వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# రైతు భరోసాతో ఆసరా

>>మద్దతు ధరలు,కొనుగోళ్ళపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు్ల ఖర్చు చేసున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు.డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్ ,ఆక్వా ఇన్‌ఫ్రాస్టక్చర్,అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ఫ్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాససింగ్ ప్లాంట్లు,ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు.

రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలనా న్నరు.పై అన్ని రకాల పనులన్ని కుడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్పుష్టంగా కన్పించాలన్నారు.గ్రామాల్లో ఫ్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు. గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు.

బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. డెలవరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికి మించి క్వాలిటీకి పెద్దపీట వేయాలన్నారు. ప్రభుత్వం ఆ దిశలో చర్యలను పకడ్బందిగా తీసుకుం టుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరికరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది ధరల స్థిరికరణ నిధికి రూ.3500కోట్లు కేటాయించింది, వ్యవసాయ ఉత్పత్తులన్నింటికి కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.

## ఉగ్రకుట్ర భగ్నం

>> అలియాస్ రఫీక్, అ బ్దుల్ హంజా అలియాస్ మజీద్‌లు జాహెద్‌కు సహకారం అందించారు. పాక్‌లో తలదాచుకున్న షర్వతుల్లా ఘోరీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలు నగరంలో గత ంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో నిందితులుగా వున్నారు. 2002లో దిల్‌సుక్ నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద జరిగిన బాంబు దాడి, 2005లో సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి, 2004లో సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయం వద్ద పేలుడుకు జరిగిన కుట్రలోనూ నిందితులుగా వున్నారు. దీంతో పాటు ముంబాయిలో జరిగిన ఉగ్ర దాడుల్లో కూడా వీరి పాత్ర వెలుగు చూసింది.

కాగా హైదరాబాద్‌లో దసరా పండగ వేళ వరుస దాడులకు పన్నిన కుట్ర భ గ్నం అయిన తరువాత ఇందులో కీలక నిందితుడుగా వున్న జాహెద్‌ను పోలీసులు విచారించగా అనేక విషయాలను వెల్లడించాడు. పాకిస్తాన్‌లో వున్న షర్వతుల్లా ఘోరీ, సిద్ధిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలతో తాను నిత్యం మాట్లాడుతూనే వున్నానని, వారు తనకు అక్కడి ఉగ్రవాదులతో కలిసి భారీగా డబ్బులు పంపడంతో పాటు దస రా పండగ నాడు బాంబు దాడులకు పథకం రచించాలని ఆదేశించారని వెల్లడించాడు. వీరి ఆదేశాలతోనే తాను తనతో నమ్మకంగా వుండే సమీయుద్దీన్, మాజ్ హసన్‌లను ఉగ్రవాదులుగా భర్తీ చేశానని, వారికి కూడా డబ్బుల ఆశచూపి తనతో వుండేలా చేసుకున్నానని జాహెద్ తెలిపాడు.



దుర్గమ్మకు పట్టువస్త్రాతలు సమర్పించడానికి వెళుతున్న సిఎం జగన్

# పట్టు వస్త్రాలు

>> పలికారు. ఆదివారం మూలానక్షత్రం ఈ రెండు ఒకేమారు రావడంతో దుర్గమ్మ భక్తులు వెల్లువలా తరలివచ్చారు. శనివారం ఆలయం మూసివేసే సమయానికి భక్తులు రాత్రి నుండి క్యూలైన్ల లో కి చేరుకుని దుర్గమ్మను ఆదివారం దర్శించుకోటానికి సిద్ధంగా వచ్చేశారు. దాంతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఉదయం 2 గంటలకు దర్శనాలు మొదలైనాయి. ముందుగా వివిఐపిలు, విఐపిలను అనుమంతించి ఉదయం 3 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులందరికి శీఘ్రంగా దర్శనం కలిగించడానికి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ఢిల్లీరావు, ఇఒ డి భ్రమరాంబలు ఆలయం, క్యూలైన్లు పరిశీలిస్తూ ఎక్కడా జాప్యం లేకుండా దర్శనం కలిగేలా తగు చర్యలు తీసుకున్నారు. ఇక సిఎం పర్యటన వుండడంతో మధ్యాహ్నం 2.30 గంటలకు దర్శనాలు నిలిపివేసి, మరలా మధ్యాహ్నం 3.30 గంటలకు భక్తులను దర్శనాలకు అనుమతించారు. సిఎం పట్టువస్త్ర సమర్పణ విజయవంతంగా పూర్తవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**6వరోజు ఆలయ ఆదాయం:**
దసరా నవరాత్రుల్లో అయిదవ రోజు శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం రోజు వివిధ సేవల టికెట్‌లు కొనుగోలు, ప్రసాదాలు అమ్మకాల ద్వారా రూ.60,59,248/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంబ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సిఎం పర్యటన వున్నప్పటికి భక్తులకు శీఘ్రంగా దర్శనం: మంత్రి కొట్టు**
దుర్గమ్మను దర్శించుకోటానికి తరలివచ్చిన భక్తులకు ఒక్క గంటసేపు మాత్రమే ఆదివారం దర్శనాలు నిలిపివేశామని, సిఎం పర్యటన వేగంగా ముగించి సామాన్య భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేల ఏర్పాట్లు చేయడంతో భక్తులంతా హర్షం వ్యక్తం చేసినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి అయిన కొట్టు సత్యనారాయణ మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం దేవస్థానం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది భక్తజనానికి త్వరగా దర్శనమ్యేలా తాము చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలిచ్చాని సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఉత్సవ ఏర్పాట్లు భేష్:డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి**
దుర్గమ్మ ఆలయానికి దసరా సందర్భంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేగంగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయడాన్ని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించారు. సరస్వతి మాత అలంకారంలో ఆదివారం దుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. ఆయనకు దర్శనానంతరం తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి మెమొంటోలను అందజేశారు.

**దసరాల్లో అపశృతి:**
దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక వృద్ధుడు ఆదివారం మధ్యాహ్నం క్యూలైన్లో వుండగా ఉన్నట్లుండి కుప్పకూలిపోయాడు. ఆయనను వెంటనే అధికారులు వైద్యశాలకు తరలించగా అక్కడ వైదు ్యలు ఆయన మరణించినట్లు ధృవీకరించారని జిల్లా వైద్య శాఖాధికారిణి ఎం సుహాసిని వెల్లడించారు.

**క్యూలైన్లలో పడిగాపులు పడిన భక్తుల అగచాట్లు:**
దుర్గమ్మ దర్శనానికి 45 నిముషాలు మాత్రమే పడుతున్నట్లు మంత్రులు, అధికారులు ఆర్భాటంగా ప్రకటిస్తున్నప్పటికి ఆదివారం కనీసం 5 గంటలు పట్టినట్లు దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు వెల్లడించారు.

క్యూలైన్లలో తమకు మంచినీరు, తదితర సౌకర్యాలందించినప్పటికి 5.30 గంటలపాటు క్యూలైన్లోనే వుండాల్సి రావడంతో తామంతా పలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. మంత్రులు అధికారులు 45 నిముషాల్లోనే సామాన్యునికి దర్శనం అన్నమాటలు నమ్ముకుని వచ్చిన తమకు ఇంత ఆలస్యమవుతుందని ముందుగానే తెలిస్తే కనీసం ఏమన్నా ఆహారం తెచ్చుకునేవారమంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



శ్రీవారి ఆలయంలో భక్తితో ధ్వజస్తంభానికి మొక్కుతున్న సిజెఐ జస్టిస్ లలిత్

# అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారి దర్శనంలో సుప్రీం సిజెఐ జస్టిస్ లలిత్

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ తెలిపారు. రెండు రోజుల తిరుమల సందర్శనలో ఆదివారం ఉదయం జస్టిస్ లలిత్ దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ మహాద్వారం వద్ద టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసా దాలను, చిత్ర పటాన్ని అందించారు. డ్రైఫ్లవర్స్ తో రూపొందించిన శ్రీవారి ఫోటోఫ్రేమ్‌ను ప్రత్యేకంగా బహుకరించారు. సిజెఐ జస్టిస్ లలిత్ వెంట ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర ఉన్నారు.

# మైసూరు చేరుకున్న రాహుల్ యాత్ర

**మైసూర్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం 25వ రోజున మైసూర్ చేరుకుంది. ప్రస్తుతం కర్నాటకలో యాత్ర సాగిస్తున్న రాహుల్..జాతిపిత మహాత్ముడి జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం ఆయనకు నివాళులర్పించి ఆ తర్వాత ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1927లో కర్నాటక మైసూర్ జిల్లాలోని బాదనవాలులో గాంధీ సందర్శించిన ఖాదీ గ్రామోదయ కేంద్రంలో మహాత్ముడికి రాహుల్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ ప్రసంగిస్తూ..గాంధీ సిద్ధాంతాన్ని వల్లించడం కేంద్రంలో అధికారంలో ఉన్నవారికి సులభంగానే ఉంటుంది. కానీ, ఆయన అడుగుజాడల్లో నడవడం మాత్రం కష్టమంటూ విమర్శించారు. జాతిపితను చంపిన సిద్ధాంతమే గడిచిన ఎనిమిదేళ్లుగా దేశంలో అసమానత్వం, విభజనవాదాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ ఆరోపించారు. దేశం కన్న గొప్పబిడ్డ గాంధీఅని రాహుల్ అన్నారు. అహింస, ఐక్యత, సమానత్వం, న్యాయం ఆయన సిద్ధాంతమని రాహుల్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో భారత్ జోడో యాత్రను కొనసాగిస్తున్నామన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీ పోరాడినట్లే, మహాత్ముడిని చంపిన సిద్ధాంతంపై తాము యుద్ధం ప్రకటించామని రాహుల్ అన్నారు. సాయంత్రం కూడా రాహుల్ తన యాత్రను కొనసాగించారు. రాహుల్ యాత్ర మైసూర్ చేరుకున్న సందర్భంగా భారీ జన సమీకరణ జరిగింది. జోరున వర్షం కురుస్తున్నా రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఈ సందర్భంగా రాహుల్ 'భారత్‌ను ఐక్యం చేయకుండా మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు. భారత్ వాణిని వినిపించకుండా మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు సాగే భారత్ జోడో యాత్రను ఎవరూ అడ్డుకోలేరు' అంటూ హిందీలో ట్వీట్ చేశారు.

# అరుదైన వ్యాధి చికిత్సకోసం సిఎం జగన్ ఉదారత

## చిన్నారి హనీ వైద్యానికి రూ.కోటి మంజూరు

## మొదటి విడతగా రూ.10లక్షల విలువ చేసే 13 ఇంజక్షన్లు అందజేసిన కలెక్టర్



**అమలాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నక్కా రామేశ్వరానికి చెందిన కొప్పాడి రాంబాబు నాగలక్ష్మి దంపతులకు చెందిన రెండున్నర సంవత్సరాల చిన్నారి హనీకి గాకర్స్ వ్యాధి చికిత్స కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రూ.కోటి బడ్జెట్ కేటాయించారని కలెక్టర్ తెలిపారు. చిన్నారి హనీకు పుట్టుకతో ఈ వ్యాధి వచ్చిందని ఈ వ్యాధి మూలంగా లివరు పనిచెయ్యదని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా తెలిపారు. ఆదివారం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కలెక్టర్ పాప తల్లి దండ్రులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా చేసిన 13 ఇంజక్షన్లను చిన్నారి తల్లి దండ్రుల కు అందజేశారు. ఇటీవల గోదావరి వరదలు మూలంగా వరద ప్రాంతాల సందర్శనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వారిని కలవడానికి ఆ దంపతులు ప్లేకారు ప్రదర్శించి కాన్వాయ్‌ని ఆపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికు ఆ దంపతులు పాపకు అనారోగ్యంగా ఉందని మీరే సహకారం అందించాలని కోరారని, ఆయన వెంటనే స్పందించి అక్కడికక్కడే ప్రభుత్వ ఉన్నతాధికారులు, వైద్యాధికారులను జిల్లా కలెక్టర్‌ని సంప్రదించి వైద్య సహాయం అందించాలని ఆదేశించారని ఆ మేరకు గత రెండు నెలలుగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. అవి మంజూరు కావడంతో పాటు పాప హనీ భవిష్యత్తు కోరకు మొత్తం ముఖ్యమంత్రి రూ.కోటి బడ్జెట్ కేటాయించారని కలెక్టర్ తెలిపారు. ఈ గాకర్స్ వ్యాధి నివారణ కోరకు రాష్ట్ర ప్రభుత్వం 52 ఇంజక్షన్లను మంజూరు చేసి ప్రస్తుతం 13 ఇంజక్షన్లను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.1,25,000 రాయితీలో రూ.74వేలకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి ఉచితంగా ఇప్పించడం జరిగిందని ఈ ఇంజక్షన్ అమెరికాలో తయారవుతుందని ఇప్పటి వరకూ రూ.1008,000లు విలువ చేసే ఇంజక్షన్లను ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా చేశారని తెలిపారు. ఈ ఇంజక్షన్ 15 రోజులకు ఒకమారు రెగ్యులర్‌గా పాపకి ఇవ్వాలని, పాప భవిష్యత్తు ఎడ్యుకేషన్ పరంగా కూడా ముఖ్యమంత్రి స్పందించి ఉదారంగా సహకారం అందించారన్నారు. పాప భవిష్యత్తుకు కూడా ప్రణాళికను రచించడం జరుగుతోందన్నారు. పింఛన్ ఇప్పించేందుకు కూడా చర్యలు చేపట్టామన్నారు. దేశంలో ఈ వ్యాధి చాలా అరుదుగా సంక్రమిస్తుందని దేశవ్యాప్తంగా ఇటువంటి వ్యాధితో బాధపడుతున్న వారు 14మంది ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి వైద్యం ఇప్పటివరకూ అందించలేదని తొలుతగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ఈ తరహా వ్యాధి నివారణ చర్యలు ఆరంభమయ్యాయన్నారు. శరీరంలో జీవక్రియలు జరగడానికి లివర్ అనేది చాలా ముఖ్యమని ఇది జీవితాంతం ఉండిపోతుందని ప్రతీ నెల రెండు పర్యాయాలు అందించాల్సి ఉందన్నారు. పాప తండ్రి కొప్పాడ రాంబాబు తన స్పందన తెలియ జేస్తూ ముఖ్యమంత్రి వర్యులను కలవగానే ఎంతో ఉదారంగా స్పందించి ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు నేను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని భరోసా కల్పించారన్నారు. భరోసా ఇచ్చిన రెండు నెలల్లో వైద్య సేవలు ఆరంభంకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకర్రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్ భరత్ లక్ష్మీ, స్థానిక ప్రజాప్రతినిధులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# అశేష భక్తులకు గరుడసేవ

## సంతృప్తికర దర్శనంపై ఆనందం!

## శ్రీవారిసేవకుల, పోలీసుల,ఉద్యోగుల సేవలు అభినందనీయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దసరా సెలవులు, వారాంతం, ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు శనివారం రాత్రి గరుడవాహనసేవ విజయవంతంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. పదిరోజుల పక్కా ప్రణాళికలు, కార్యాచరణతో టిటిడి ఉద్యోగులు, తిరుపతి జిల్లా పోలీసుయంత్రాంగం, టిటిడి నిఘాభద్రత విభాగం సమన్వయంతో పనిచేయడంతో 3లక్షల మంది భక్తులకు గరుడవాహన వీక్షణం ప్రశాంతంగా చేయించారు. సాధారణంగా ఏడుకొండలపై 70వేలమంది భక్తులు పెరిగితేనే అటు స్వామివారి దర్శనం ఇటు వసతి సదుపాయం గగనంగా మారుతుంది. టిటిడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటిది ఒక్కసారిగా 3.50లక్షలమంది భక్తులు కిటకిటలాడినా చిన్నపాటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం టిటిడి పనితీరు అభినందనీయం. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలుగంటలు నిరీక్షించినా ,ప్రతి భక్తునికి శ్రీవారిసేవకులు, పోలీసులు, టిటిడి నిఘాభద్రత సిబ్బంది, ఉద్యోగులు చక్కటి సేవలందించి అన్నప్రసాదాలు, తాగునీరు, టీ అందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. సాధారణరోజుల్లో రోజుకు 90వేల మంది నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమల కొండపై 4లక్షలమందికి సేవలుచేయడం టిటిడికి పెద్ద క్లిష్టమైన సమస్యకాదు....అయితే శనివారం దసరా సెలవులు ,ఆపై గరుడసేవరోజు విచ్చేసిన అశేషభక్తులకు నిరంతరాయంగా సకల సదుపాయాలు కల్పించడం వెనుక టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఓ నరసింహాకిశోర్ తమతమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్వయంగా పరిశీలించారు. గరుడవాహనసేవను విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు,స్కౌట్స్ గైడ్స్, శ్రీవారిసేవకుల సమిష్టి పనితీరును టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి,తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి పత్యేకంగా అభినందించారు. శనివారం మధ్యాహ్నానికే 4లక్షలమంది భారీసంఖ్యలో భక్తులు తిరుమలకొండపైకి తరలిరావడం, మాఢ వీధుల్లోని గ్యాలరీల్లో దాదాపు 2లక్షలమంది భక్తులు వుండటం, వెలుపల మరో 50వేలు, కొండపై మరో 50వేల వరకు పలుచోట్ల వేచి వున్న భక్తులకు సకల సౌకర్యాలు, సేవలందించారు.

# కొండపై కొనసాగుతున్న దసరా సెలవుల రద్దీ

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకున్న సమయంలో దసరా సెలవులు, పెరటాసిమాసం రద్దీతో భక్తులతో కిటకిటలాడుతోంది. శుక్రవారం నుంచే భక్తులరద్దీ విపరీతంగా పెరిగింది. దసరా సెలవులు కొనసాగుతుండటంతోబాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. వైకుంఠం–2లో 32కంపార్టుమెంట్లలో భక్తులు నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు14గంటలు నిరీక్షిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులు అన్నప్రసాదాలు, టీపంపిణీచేస్తున్నారు. ఆదివారం సాయంత్రంవరకు 48వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

# బాలుర విజేత చిత్తూరు, బాలికలు విశాఖ



మొదటి స్థానం సాధించిన చిత్తూరు,వైజాగ్ బాల బాలికలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరిగిన మూడు రోజుల ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆదివారం ఫైనల్ మ్యాచ్‌లలో చిత్తూరుజిల్లా బాలురు విజేతలు కాగా బాలికల విభాగంలో విజేతగా విశాఖ జిల్లా విజేతలుగా నిలిచారు. ఆదివారం సాయంత్రం విజేతలకు కప్‌లు, ప్రైజ్‌మనీ అందించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు విజేతలకు బహుమతులు అందించారు.

**ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లు**

శ్రీకాళ హస్తిలో మూడు రోజుల పాటు ఉత్కంఠభరి తంగా సాగిన మ్యాచ్‌లు ఆదివారంతో ముగి సింది. మ్యాచ్‌లు జరిగిన మూడు రోజులు వర్షం భయభ్రాంతుల్ని చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలు సజావుగా సాగాయి.13జిల్లాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు. 8వ ఇంటర్‌డిస్ట్రిక్ట్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో నిర్వహించారు.ఆదివారం సాయంత్రం ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి.ఇటు బాలురు అటు బాలికల ఫైనల్ పోటీలు క్రీడాకారుల ఉత్సాహ భరితంగా సాగాయి. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మ్యాచ్‌లను తిలకిస్తూ సాగించారు.

**బాలుర పోటీలో చిత్తూరు విజేత**

ఇక్కడ జరిగిన 13జిల్లాల పోటీల్లో బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా విజేతలయ్యారు. వారికి కప్‌తోపాటు నగదు బహుమతి రూ.10 వేలు అందించారు. క్రీడాకారులు, విజేతల హర్షధ్వనాల మధ్య శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందించారు.కాగా రన్నర్‌గా ప్రకాశం జిల్లా క్రీడాకారులు, మూడవ స్థానంలో విశాఖ, నాల్గవ స్థానం కృష్ణాజిల్లా క్రీడాకారులు గెలుపొందారు. వారికి బహుమతులతోపాటు కప్పులను అందించారు.

**బాలికల విభాగం విజేతలు విశాఖ**

శ్రీకాళహస్తిలో జరిగిన 8వ ఇంటర్‌డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలికల విభాగం విజేతలుగా మూడవ సారి విశాఖ పట్టణానికిచెందిన టీం గెల్చుకున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో వరుసగా మూడవ సారి మొదటి బహుమతిని గెల్చుకున్నారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి కప్‌తోపాటు ప్రైజ్‌మనీ రూ.5వేలు నగదును అందించారు. కాగా ద్వితీయ స్థానంలో నెల్లూరుజిల్లా టీం బహుమ తులు అందుకున్నారు.ఇక మూడవ స్థానంలో తూర్పు గోదావరిజిల్లా నిలిచింది. నాల్గవ స్థానంలో విజయనగరం క్రీడాకారులు నిలిచారు. వారికి బహుమతుల్ని అందించారు.

# శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతాం:మధుసూధన రెడ్డి



ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** క్రీడాకారులు, కళాకారుల, సంప్రదాయాలకు నిలయమైన పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తినో క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతామని ఇక్కడ అద్భుతమైన స్టేడియంను నిర్మిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిసాయి.

ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అతిధులను రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు విజయశంకర్‌రెడ్డి స్వాగతం పలికారు. సభకు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది వెంకటస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు, శాప్ డైరెక్టర్ వీరరాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి బాలాజి,తమిళనాడుకు చెందిన దేవనాథ్‌న్‌యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ శ్యాం రాయల్, మున్నారాయల్, అర్కాట్ శంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ నేడు రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు శాసన సభ్యుని ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.ఆయన చొరవే లేకుంటే ఈ పోటీలు నిర్వహించలేమన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని పలు పారిశ్రామిక నిర్వాహకులు సహాయం అందించారని వివరించారు.ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.


**దేశ పేరు ప్రతిష్టల కొరకు పోటీ పడాలి:**

ముఖ్యఅతిధి దేవనాధన్ యాదవ్ మాట్లాడుతూ తాను పలు క్రీడల పోటీలకు సంబంధించి అధ్యయనం చేసానని అయితే తల్లిదండ్రులు, క్రీడాకారులు చదువులతో పాటు ఉద్యోగవకాశాల కోసం మాత్రమే కృషి చేస్తున్నారన్నారు. క్రీడాకారుల్లో రాష్ట్ర జాతీయ స్థాయి ఖ్యాతి కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగాల కోసం పోటీలకు స్వస్తి చెప్పాలని పిలుపు నిచ్చారు.అయితే ఇక్కడ పోటీలను తిలకించానని క్రీడాకారుల్లో గెలవాలనే కసి ఉందన్నారు.అయితే గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. నేడు ఓడిన వారు రేపు గెలవవచ్చునన్నారు.

**అద్భుతమైన స్టేడియం నిర్మిస్తాం:**

బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు నిలయమైన శ్రీకాళహస్తి మంచి క్రీడా నిలయమని, దివ్యక్షేత్రమని, పుణ్యక్షేత్రమని ఇక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మించుటకు ప్రభుత్వం నుంచి నిదులు సాధిస్తామన్నారు. ఇప్పటికే శాప్‌ను ఇక్కడస్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. టెన్నిస్ పోటీలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడనుంచి ప్రారంభమయ్యాయన్నారు. అలాంటి ఖ్యాతి గాంచిదన్నారు. ఇక్కడి పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా కారులు పాల్గొనటం విశేషం అన్నారు. శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు రాష్ట్ర అసోసియేషన్ అవకా:శం కల్పించటం అభినందనీయం అన్నారు. ఇక ఇక్కడ పోటీలు నిర్వహించటం క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు ఆధ్మాత్మిక చింతన అలవడుతుందని వివరించారు. పోటీలు అన్నది ప్రతిభకు గీటు రాయి అన్నారు. నేడు గెలిచినంత మాత్రాన శాశ్వతం కాదని ఓడిన వారు వెనుకబడదరని గుర్తించుకోవాలన్నారు. గెలుపు ఓటములు దైవాదీనాలన్నారు. మనం ఇతర రాష్ట్రాల మీద గెలవాలనే దృక్పధం ఉండాలని ఎంఎల్ఏ సూచించారు. శ్రీకాళహస్తీ శ్వరాలయానికి మంచి చైర్మెన్‌ను నియ మించాము.

మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నా టకల్లో కూడా మంచి పేరు సంపాదించారన్నారు. శ్రీకాళహస్తిలో టెన్నిస్‌పోటీల నిర్వహణకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.ఈ పోటీలకు గోపి,చంద్ర, చెంచురత్నం, రవి,పురుషోత్తం, టీసు,నరేష్, పిఇటిలు కిషోర్, కుమార్, చెంగల్ రాయులు, వెంకటముని తదితరులు సహక రించారు.



# జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ విఆర్వోల సంఘ అధ్యక్షుడిగా రాంబాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో వీఆర్వోల కారుణ్య నియామకాలకు జీవో 658 ఇవ్వడం పట్ల సీఎం జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావులకు రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు కృతజ్ఞతలు తెలిపారు. జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోల సంఘం డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ స్థాయి సంఘ ఎన్నిక నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్షుడిగా అడపా రాంబాబు (కొయ్యలగూడెం), కార్యదర్శిగా ఎస్‌కె.బాబ్జీ (జంగారెడ్డిగూడెం), ఉపాధ్యక్షుడిగా ప్రవల్లిక (కామవరపుకోట) జి. పుల్లారావు (టి.నర్సాపురం), కోశాధికారిగా మడకం సురేష్ (బుట్టాయగూడెం), సంయుక్త కార్యదర్శిగా జి.జెన్నిఫర్ (పోలవరం), కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రాంబాబు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఏలూరు డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిరియాల నారాయణ, నర్సాపురం డివిజన్ అధ్యక్షుడు సత్తిబబు, ఏలూరు జిల్లా నాయకులు రవి, అజయ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌వి.సుబ్బారావు, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు గెల్లా బాబూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు అభినందిస్తూ వీఆర్వోలు తీవ్రమైన పని ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తానని, లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని తెలిపారు. గ్రేడ్–2 వీఆర్వోలకు రెండేళ్ళు పూర్తి కావడంతో షరతులతో సంబధం లేకుండా వెంటనే ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి, పే–స్కేలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి డివిజన్‌లోని 10 మండలాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు. జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం డివిజన్‌కు ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. డివిజన్ అధ్యక్షుడు అడపా రాంబాబు, కార్యదర్శి బాబ్జీ, కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# భార్యా దాసుడు కాదు.. భుజాలపై ఎక్కించుకుని అలిపిరి మెట్లపై

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కాలినడకన తిరుమల మెట్లెక్కి రావడం జరుగుతుంది. అయితే ఏకంగా ఓ వ్యక్తి తన భార్యను భుజాలపై మోసుకుని మెట్లదారిలో కొంతదూరం నడవడం విశేషం. ఆదివారం మధ్యాహ్నం ఈ ఆశ్చర్యకర సంఘటన చోటుచేసుకుంది. తూర్పుగోదావరిజిల్లా కడియం కడియపులంకకుచెందిన లారీ ట్రాన్స్‌పోర్టు యజమాని వీరవెంకటసత్యనారాయణ (సత్తిబాబు),తన భార్య లావణ్యను భుజాలపై ఎక్కించుకుని 70మెట్లు ఎక్కాడు.అయితే ఇదేదో మొక్కుబడి కాదు, సరదాగా తన భార్యకంటే వేగంగా మెట్లెక్కడంతో మాట కోసం ఇలా చేశాడు. తోటి నడకదారి భక్తులను ఆశ్చర్యపరిచాడు. వీరికి 24ఏళ్ళ క్రిందట వివాహమైంది. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసిపంపారు. వెంకన్న దర్శనానికి వస్తూ సరదా సవాల్‌తో ఇలా భుజాలపై ఎక్కించుకని కొంతదూరం నడవడటం ప్రత్యేకతగా మారింది.

# ప్రజాస్వామ్యంలో శత్రువులు ఉండరు

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**రేణిగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులు ఉంటారే తప్ప శత్రువులు ఉండరని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు పూర్తి చేసుకుని సొంత ఊరు వెళుతూ ఆదివారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో ఆయన అభిమానులు బీజేపీ నేతలు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఆయనపై పుష్పవర్షం కురిపించారు. అభిమానుల అభిమానానికి పరవశించిపోయిన వెంకయ్యనాయుడు వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విమానాశ్రయం పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సంతృప్తికరంగా నిర్వర్తించామన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అంకితభావంతో పని చేస్తే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందన్నారు. తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు హుందాతనంగా, క్రమశిక్షణతో క్రమశిక్షణతో ప్రవర్తించి ప్రజా సమస్యల పట్లస్పందిస్తూ అర్థవంతమైన చర్చలు జరిపినప్పుడు ప్రజాస్వామ్యం మరింత గొప్పగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తప్పు చేసేప్పుడు ప్రశ్నించవచ్చని, నిరసన తెలియ చేయవచ్చని అయితే అవి ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ కార్యకరర్తలు క్రమశిక్షణతో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయాల్లో నిజాయితీగా ఉండడం కోసం అందరూ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండాలన్నారు. రాజకీయాల్లో రుజువర్తన, నైతిక ప్రవర్తన కట్టుబడి ఉండాలన్నారు. ఈ బాధ్యతలు పూర్తిగా రాజకీయ పార్టీలపై ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు తగ్గకుండా నిజాయితీగా వ్యవహరించాలన్నారు. దీని వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్నారు. ప్రపంచంలో అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశం భారతదేశం అన్నారు. నియామ నిబద్ధతలకు కట్టుబడి ఉండాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు హుందాగా ఉండాలని ఓడినవారు ఓర్పుతో ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులు గెలిచిన ఓడిన వారు శత్రువులు కారని ప్రజాస్వామ్యంలో వారంతా ప్రత్యర్థులుగా అభివర్ణించారు. అనంతరం ఆయన భారీ కాన్వాయ్‌తో నెల్లూరు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ రాష్ట్ర మంత్రి కాకని గోవర్ధన్‌రెడ్డి, కోస్తా జిల్లాల ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బీడీ బాలాజీ, పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఘన స్వాగతం పలుకుతున్న బీజేపీ శ్రేణులు

# వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి

**సచివాలయం. అక్టోబర్ 2. ప్రబాతవార్త:** మహాత్మాగాంధి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహాత్మాగాంధి, మాజి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ చి త్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అహింసే ఆయుధంగా బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి, దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహానీయులు మహాత్మాగాంధి అన్నారు. జైజవాన్, జైకిసాన్ అనే నినాదంతో దేశ అభివృద్ధిలో లాల్ బహుదూర్ శాస్త్రీ ప్రముఖపాత్ర వహించారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చే దిశగా గ్రామసచివాలయాలు ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేసిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహానీయులు సూచించిన బాటలో నడుస్తూ, భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మాజి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణామూర్తి మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవచ్చునని నిరూపించిన మహానీయుడు మహాత్మాగాంధి అన్నారు. దేశ రాజకీయాలలో నిబద్ధతతో పని చేసిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రీ అన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధి ఆశయబాటలో అందరూ పయనించాలన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధి అహింసతో దేశ స్వాతం త్ర్యాన్ని సముపార్ధించారన్నారు. దేశానికి ప్రధానమం త్రిగా మంచి పరిపాలన అందించిన నిబద్ధత గల నేత లాల్ బహుదూర్‌శా స్త్రీ అన్నారు. ఈ కార ్యక్రమంలో ఎమ్మె ల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత, ఎమ్మెల్యే మద్దాళి గిరి, వ్యవసాయ మిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, నవరత్నాల ప్రోగ్రామ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తిలతో పాటు పలువురు పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

వార్త


నిలకడ లేని మనసున్నవారు ధర్మమార్గాన్ని అనుసరించలేరు.

-రోజర్

# జాప్యానికి ఉక్రెయిన్ మూల్యం!


ప్రపంచదేశాధినేతల్లో సామ్రాజ్యవాదం, విస్తరణ కాంక్ష మరింతగా పెరుగుతోంది. నిన్నమొన్నటివరకూ చైనాను మాత్రమే ఈ కోణం నుంచి చూసాం. సరిహద్దుల్లో కొద్దికొద్దిగా ముందుకువస్తూ ఆప్రాంతాలను చివరకు తమవిగా ప్రకటించుకుంటూ చైనా అక్కడే తిష్టవేసి శాశ్వత స్థావరాలను నిర్మించుకుంటున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలోకి తన చిరకాల మిత్రదేశం రష్యా చేరుతోంది. ఒకప్పుడు యుఎస్ఎస్ఆర్‌గా వెలుగొందిన సోవియట్ రష్యాను మళ్లీ పాతపద్ధతిలోనే పునర్నిర్మించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోంది. 2014లోనే ఇందుకు సంబంధించి క్రిమియాపై దాడిచేసి ఆ ప్రాంతాన్ని సోవియట్ భూభాగంగా ప్రకటించిన రష్యా ఈ ప్రాంతానికి నేరుగా వెళ్లేమార్గం కూడా ఏర్పాటు చేసుకున్నారు. అందుకు అనుగుణంగానే గడచిన ఏడునెలలుగా చిన్న దేశం అయిన ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న దండయాత్రలో తన పరిధిలోకి వచ్చిన నాలుగు కీలక నగరాలను సోవియట్ భూభాగంలో చేరినట్లు ప్రకటించారు. అంతేకాకుండా ఎవరు ఈ భూభాగంపై దాడులు చేసినా రష్యా భూభాగంపైనే దండయాత్ర చేసినట్లు పరిగణిస్తామని, ప్రతిగా కఠిన ప్రతిఘటన ఉంటుందని కూడా హెచ్చరించడం చూస్తే పుతిన్‌లో కూడా సామ్రాజ్యవిస్తరణ కాంక్ష రగులుతోంది. పాత రష్యా కూటమి దేశాలను మళ్లీ చేర్చుకుని అమెరికాకు ధీటుగా అత్యంతశక్తివంతమైన ప్రపంచదేశంగా తీర్చిదిద్దుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు ఉక్రెయిన్‌నుంచే ఆయన శ్రీకారం చుట్టినా నాటో సైనిక కూటమి నుంచి అందుతున్న అప్రతిహత సహకారంతో ఉక్రెయిన్ అలుపెరగని పోరాటం చేస్తోంది. నాటోలో తమకు ఇప్పటికైనా నేరుగా సభ్యత్వం ఇవ్వాలని అప్పుడే రష్యా చర్యలను కట్టడి చేయగలుగుతామని ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలన్‌స్కీ మరోసారి నాటో కూటమికి ప్రతిపాదనలు చేసారు. జాప్యం జరిగేకొద్దీ ఉక్రెయిన్ భారీ మూల్యం చెల్లించే స్థితికి చేరుతుందని, అయినా ప్రాణాలకు సైతం తెగించి పోరాడి తమ భూభాగాన్ని రక్షించుకుంటామని ఆయన ప్రకటించారు. ఇవేమీ పట్టించుకోని పుతిన్‌మాత్రం నాలుగు ప్రధాన నగరాలు డోనెట్స్క్, లుహాన్స్క్, ఝపోరిఝిఝియా, ఖెర్సన్ ప్రాంతాలను తమ దేశంలో విలీనం చేసుకున్నారు. యూరోపియన్ కూటిమిలోని 27 దేశాలు ఈ ఏకపక్ష దండయాత్రను నిష్కర్షగా ఖండించాయి. ఏడు దేశాల కూటమి జి7లోని బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, అమెరికా దేశాలు, యూరోపియన్ కూటమి ఉన్నతస్థాయి ప్రతినిధి కూడా ఈ దండయాత్రను, స్వాధీనాన్ని నిర్ద్వందంగా ఖండించాయి. అయినా కూడా పుతిన్ వెనక్కి తగ్గలేదు. తన ఏకపక్ష నిర్ణయంతోనే ఈ ప్రాంతాలపై సైనిక చర్యకు దిగితే రష్యా రక్షణ చర్యలు చేపడుతుందని స్పష్టంచేయడం చూస్తే ఉక్రెయిన్ మొత్తాన్ని ఆయన బలవంతంగా అదుపులోకి తెచ్చుకునే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇప్పటికైనా ఉక్రెయిన్ యుద్ధం మాని తమతో సంప్రదింపులకు రావాలని, లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరికలు కూడా చేసారు. ఈ ఏకపక్ష నిర్ణయాలకు ప్రతిగా యూరోపియన్ కూటమి రష్యా నుంచి ఎగుమతులపై ఆంక్షలు ప్రకటించింది. ఏడు వందల కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతోపాటు రష్యా చమురుపై ధరలపరిమితులు విధించింది. ఇప్పటికే అమెరికా రష్యాపై అనేక ఆంక్షలు ప్రకటించింది. రష్యా నుంచి ఆయుధ కొనుగోళ్లు చేయవద్దని కూడా ఇతర ప్రపంచదేశాలకు పిలుపునిచ్చింది. అసలు పుతిన్ ముందున్న లక్ష్యం ఏమిటి? ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకోవడం ద్వారా ప్రపంచదేశాలకు ఇచ్చే సంకేతాలేమిటి? ఉక్రెయిన్‌ను పూర్తిగా వశపరుచుకునే ప్రక్రియను నాటో కూటమి ప్రతిఘటిస్తుందా? నాటో విస్తరణ లక్ష్యం ఎంత వరకూ వచ్చింది. నాటో సభ్యత్వం ఉక్రెయిన్‌కు ఇవ్వడంలో నాటో ఎందుకు తాత్సారం చేస్తోంది? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ఇపుడు నాటో చేస్తున్న జాప్యానికి ఉక్రెయిన్ మూల్యం చెల్లించుకుంటోంది. నాటో దేశాల్లో సభ్యత్వం ఇవ్వకూడదన్న ఆంక్షలతోనే పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్రకు పూనుకున్నారు. ఇప్పటికి రెండుసార్లు దరఖాసు చేసుకున్నా ఉక్రెయిన్ నాటోలో చేరలేకపోయింది. పరోక్షంగా మద్దతును మాత్రమే పొందగలుగుతోంది. ఇప్పటికే యుద్ధం కారణంగా 2 లక్షల కోట్ల డాలర్లవరకూ ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ నష్టపోయిందని నిపుణులు తేల్చారు. ఉక్రెయిన్‌పై మరింత ప్రతీకార చర్యలకోసం రష్యా మిలిటరీ ప్రత్యేక టార్చర్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసాయి. వివిధ పద్ధతుల్లో యుద్ధనేరస్తులను భౌతికంగా నిర్వీర్యంచేసే ప్రక్రియను చేపట్టి ఆదేశ ప్రజలను మరింత భయపెట్టే చర్యలకు పాల్పడుతోంది. ఈ సంఘటనల నేపథ్యంలోనే ఇపుడు రష్యా భూభాగంలోకి చేరిన క్రిమియాకు నేరుగా వెళ్లేందుకు వీలుగా అక్కడ సరిహద్దుల్లో ఉన్న ప్రధాన నాలుగు నగరాలను తమ భూభాగంలో కలిపేసుకుంది. ఈ ప్రాంతాలు మళ్లీ ఉక్రెయిన్ అదుపులోకి రావాలంటే ఉక్రెయిన్ తన యుద్ధతంత్రాన్ని మరింత విస్తరించక తప్పదు. తద్వారా ఇప్పటికే స్మశానంగా మారిన ఆ దేశంలో మరింతగా రక్తపుటేరులు ప్రవహించక తప్పదు. ప్రపంచ శాంతి, సామరస్య వాతావరణం పెంపొందించాలని పాటుపడే అగ్రరాజ్యాలు తమ రక్షణరంగ వాణిజ్యాన్ని పక్కనపెట్టి ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రత్యక్షంగా ఎదుర్కొంటే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదని చెప్పవచ్చు. ఈలోపు రష్యా మరిన్ని ప్రాంతాలను తమలో కలిపేసుకున్నా ఆశ్చర్యపోనవసరంలేదు.

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.



పుల్లర్

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలాకష్టమైన పని.



సిసిరో

## ప్రజావాక్కు



### గో సంరక్షణ చట్టం తీసుకురావాలి

గో సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గుడికో గోమాత కార్యక్రమాన్ని ప్రారంభించడం ముదావహం. రాష్ట్రంలోని మఠాలు, వంశపారపర్యపర్యవేక్షణ ఆలయాలు, లేదా పాఠశాలలకుతితిది, రాష్ట్రప్రభుత్వం సంయుక్తంగా సదరు కార్యక్రమం ద్వారా దేశవాళి ఆవుదూడలను ఉచితంగా అందించే సదరు బృహత్తర కార్యక్రమం గోవులసంతతి అభివృద్ధికి నిస్సందేహంగా తోడ్పడుతుంది. హైందవ ధర్మంలో ఆవుకు తల్లిస్థానం ఇచ్చారు. గోసంతతి సుభిక్షంగా ఉన్నప్రాంతాలలో అష్టఐశ్వర్యాలు అభివృద్ధిచెంది ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో గోసంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ముసలి, అనారోగ్యంతో ఉన్న ఆవులకు ప్రత్యేక వైద్యసదుపాయం అందించాలి. కళేబరాలకు గోవులను తరలించడాన్ని నిషేధిస్తూ గోసంరక్షణ చట్టం తీసుకురావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కాదా?

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులను, ఉపాధ్యాయులను జైళ్లలో పెడుతున్నారంటూ తెలంగాణా రాష్ట్రమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించగా, అలాంటిదేమి లేదని మన విద్యాశాఖమంత్రి సెలవిచ్చారు. అయితే గతంలోకూడా తెలంగాణ మంత్రులు ఆంధ్రాలో కరెంటు లేదని, రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. రాజధానే లేదంటూ పలు వ్యంగ్య వ్యాఖ్యానాలు చేశారు. వాటిలో నిజం లేకపోలేదు. ఇలాఎవరైనా సామాన్యులు సోషల్ మీడియాలో పోస్టులుపెడితే వారిపై పోలీసు కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేయడం చూస్తున్నాం. మరి అవే చట్టాలు పక్క రాష్ట్రాల మంత్రులు చేస్తే వర్తించవా? ఇదెక్కడి ద్వంద్వ నీతి?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కాంగ్రెస్ అవినీతి ఎక్కడ!

కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్లరూపాయలు సంపాదించుకున్నారనిబిజెపినాయకులు అదేపనిగా విమర్శిస్తుంటారు. ప్రజల మనసులలో ఈ మాటలు నాటుకుపోయేలా చేస్తుంటారు. అధికారం కోసంప్రజలను మాయచేస్తుంటారు. ఇన్ని చేస్తున్నవారు కాంగ్రెస్ హయాంలో అవినీతికి పాల్పడినది ఎంత మంది? వారుఎవరు? ఎమ్‌పిలా, ఎమ్మెల్యేలా, మంత్రులా, అనేది తెలుసుకోలేకపోతున్నారు. అవినీతిఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది అనేదికూడా తెలుసుకోలేకపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల ప్రజలలోఉన్న అనుమానాలను తీర్చలేకపోతున్నారు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### మహిళా హక్కుల్ని గౌరవించే సుప్రీం తీర్పు

వైవాహిక స్థితితో సంబంధంలేకుండా మహిళ చట్టబద్ధంగా అబార్షన్‌పై నిర్ణయం తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుఅభినందనీయం. ఇంతవరకూ 20నుంచి 24 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునే హక్కు అవివాహితులకు లేదు. ఒక్క వివాహితులకు, ఆరోగ్యపరమైన అవసరాలు ఉన్నవారికే పరిమితమైన హక్కు అని అందరికీ కల్పించడం ద్వారా మహిళకున్న నిర్ణయాధికారాన్ని సుప్రీంసమర్థించింది. చట్టపరమైన అడ్డంకుల్ని తొలగించింది. తద్వారా తన శరీరంపై, గర్భధారణ పట్ల తన స్వీయాధికారంపైమహిళ నిర్ణయం తీసుకోవచ్చు. దేశంలో జరిగే అబార్షన్లలో సగభాగందొంగచాటుగా, సరైన వైద్యనిపుణుల పర్యవేక్షణ లేకుండా జరుగుతున్నాయి. చట్టం ఒప్పుకోని సమయం లోవక్రమార్గంలో జరుగుతున్న వీటివల్ల తల్లిప్రాణాలకు ముప్పు ఎక్కువ కావడమే కాకుండా అవమానభారం, ఆర్థికభారం వారిపై పడుతుంది. ఇప్పుడీ తీర్పు ద్వారా అలాంటి సంఘటనలు కూడా తగ్గుతాయి. గర్భవిచ్ఛిత్తికై నిర్ణయించుకున్న వంచితులైన మైనర్ బాలికల పేర్లు, అవివాహితల పేర్లు బహిరంగపరిచే అవసరం వైద్యులకు లేనందున వారి వివరాలు గోప్యంగా ఉండివారి హక్కు పరిరక్షించబడుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఒక్కసారి ఆలోచించండి

తమ కోరికలు తీర్చినందుకు దేవుడికి మొక్కులు పేరిట ధనాన్ని హుండీలో వేస్తున్న వారు, అలా చేస్తే నిజంగా దేవుడు సంతోషిస్తాడా అని ఒక్కసారి ఆలోచించాలి. ఆ డబ్బులతో పేదవారికి అన్నంపెట్టి వారి కడుపు నింపితే అప్పుడు నిజంగా దేవుడు సంతోషిస్తాడు అని తెలుసుకోవాలి. అంతేకాదు దేవుడికి ఏ కానుకలు అవసరం లేదని ఆ ధనంతో ఏ జీవి ఆకలి తీర్చినా ఆ భగవంతుడు మిక్కిలి ఆనందించి వారిపై తన చల్లనిచూపు ప్రసరింపచేస్తాడు అని గ్రహించగలగాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

పేదలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలు అనేకం వైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకుఆరుకిలోల చొప్పున దొడ్డ బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. రకరకాల కారణాలతో వీటిని నల్ల బజారులో కిలోకు పదినుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికినచ్చిన ఖరీదైన బియ్యంకొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనం ఏమిటి?

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార భద్రతకు భరోసా ఏది?

**ఆహార ధాన్యాల ఉత్పత్తి చేసే వ్యవసాయరంగానికి తక్కువ నిధులు మంజూరు చేస్తూ, కమర్షియల్ లాభసాటి వ్యాపారానికి ఎక్కువనిధులు మంజూరు ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. ఆహార భద్రతా చట్టం అందరికీ ఆహారం అందించడమేకాదు. అన్ని విష యాల్లో భాగస్వామ్యం అని గ్రహించాలి. ముఖ్యంగా భవిష్యత్‌లో భారత్‌లో ఆహార కొరత నివారించడానికి ప్రజలందరూ, ప్రభుత్వా లు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకుని యుద్ధప్రాతిపదికన కదలాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచడానికి బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. రైతు లకు అండగా నిలవాలి. రైతులే దేశానికి విధాతలు అని తెలియ చేయాలి. భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దాలి.**

ఐ.పి.రావు

కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలవటంతోపాటు ఆహార ద్రవ్యోల్బణాన్ని కూడా సృష్టించింది. దీనికితోడు ప్రస్తుతం కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పుండుమీద కారం చల్లినట్లు వ్యవసాయరంగాన్ని అతలాకుతలం చేసింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి, మార్కెట్, సరఫరా గొలుసును గందరగోళంతో ముంచెత్తింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార సమస్యలు పెరుగుతున్నాయి. అందరికీ ఆహారం అందని ద్రాక్షవలే ఉండబోతోంది. మానవుని మనుగడనే ప్రశ్నార్థకం చేయనుంది. చాలా అప్రమత్తంగా ఉంటూ, చాకచక్యంగా ఈ సమస్యల నుండి ఈ సమాజం బయటపడాలి. భవిష్యత్తు తరాలకు ఆహార నిల్వలు సమకూర్చాలి ఇదే ప్రపంచదేశాలకు, దేశాధినేతల భుజస్కంధాలపై ఉన్న తక్షణ కర్తవ్యం. ప్రస్తుతం 93శాతం పేద మధ్యతరగతి దేశాలు, 89 శాతం మధ్య ఉన్నతివర్గ దేశాలు ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారని పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ 2022 ఏప్రిల్-జూన్ నెలల మధ్యకాలంలో ఐదు శాతం ఆహార ద్రవ్యోల్బణం చవిచూసాం. 2022 ఆగస్టు ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 23 దేశాలు ఆహార ధాన్యాల ఎగుమతులపై నిషేధం విధించారు. మరో ఏడు దేశాలవారు ఆహార ధాన్యాల ఎగుమతులపై ఆంక్షలు, నిబంధనలు విధించారు. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూ.ఎఫ్.పి) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 345 మిలియన్ల జనాభా 82 దేశాల్లో ఆహార లేమితో బాధపడుతున్నారు అని తెలిపారు. ఇది మరింత ముదిరి ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి మరో 20 దేశాలు మరింతగా ఆహార సంక్షోభంలోకి నెట్టవేయబడతాయి అని తెలిపారు. నగరీకరణ పట్టణీకరణ పేరులో గ్రామాల్లో ప్రజలు అందరూ పట్టణాలకు వలస వెళ్లడం, వాతావరణ మార్పులు, వ్యవసాయరంగాన్ని సంక్షోభంలో పడేశాయి. అభివృద్ధి చెందుతున్న, అధిక జనాభా కలిగిన మనలాంటి దేశానికి ఈ ఆహార భద్రత విషయంలో భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్' సంస్థ నివేదిక ప్రకారం భారతదేశంలో సుమారు 189 మిలియన్ల జనాభా పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ఇదే అభిప్రాయాన్ని ఇటీవల మన నేషనల్‌కుటుంబ ఆరోగ్య సర్వే కూడా పలు విషయాలు బహిర్గతం చేసింది. ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది మనదేశంలోనే పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ఉత్పత్తి సరఫరా ప్రకారం నేటికీ మనదేశం వ్యవసాయరంగంలో అగ్రస్థానంలో ఉంది. అయినా 60 శాతం వంటనూనెలు, 35 శాతం పప్పుదినుసులు దిగుమతి చేసుకుంటున్నాం. ఇదే విచిత్రం. మిగులు ఉత్పత్తి లేకుండా దేశం అభివృద్ధి సాధించలేదు. ఆహార భద్రతకు భరోసా ఇవ్వలేదు అని పాలకులు గ్రహించాలి. అనగా ఎగుమతులు పెరిగి దిగుమతులు తగ్గాలి. భారత్‌లో సేద్యం చేయడం ఖరీదుగా మారింది. సన్నచిన్నకారు రైతులు ఆర్థికంగా చితికిపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడం, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించలేకపోవడం, భూసారం తగ్గటం వలన వ్యవసాయం భారంగా మారింది.



పంట దిగుబడి తక్కువగా ఉండుట గమనార్హం. 1991-2011 మధ్యకాలంలో సుమారు 14 మిలియన్ల మంది వ్యవసాయరంగాన్ని విడిచిపెట్టడం జరిగింది. కొందరు తమ భూములను కౌలు రైతులకు ఇవ్వడం జరిగింది. దీనికి కారణం ఆర్థిక ఇబ్బందులు, వలస కార్మికుల సమస్యలు. భవిష్యత్తులో ఆహార ధాన్యాల కొరత మనదేశానికి పెను సవాలుగా పరిణమిస్తున్నాయి. రాబోయే కాలంలో ఇండియా జనాభా 150 కోట్లు, 200 కోట్లు పెరిగే పరిస్థితుల్లో అందరికీ మూడు పూటలా ఆహార ధాన్యాలు సమకూర్చడం నిజంగా పెద్ద సవాల్. ఇకనుంచైనా ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడానికి పలు నిర్ణయాలు తీసుకోవాలి. కొవిడ్ నియంత్రణకు ఎంత శ్రమపడ్డారో అంతకంటే ఎక్కువగా ఆహార భద్రత అందరికీ కల్పించుటలో ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. అప్పుడే భారత్ 'అన్నపూర్ణ' అనే పేరు సార్థకం చేసుకుంటుంది. అమెరికా తరువాత ఇండియాకు 1.56 మిలియన్ల స్క్వేర్ కిలోమీటర్ల సాగు విస్తీర్ణం ఉంది. అయితే వసతులు కొరత వెంటాడుతూనే ఉంది. ముందుగా కనీస మద్దతు ధర ఇవ్వడం ద్వారానే వ్యవసాయం పరిపూర్ణ అభివృద్ధి సాధించదు అని గ్రహించాలి. నేటికీ 70 శాతం జనాభా వ్యవసాయరంగంలో ఉపాధి పొందేవారు ఉండగా వీరిలో 82 శాతం మంది సన్నచిన్నకారు రైతులు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఆర్థిక సహకారం రైతులకు ఇవ్వాలి. సబ్సిడీలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసం. నకిలీల బెడదలు తొలగించాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్, వ్యవసాయ పనిముట్లు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. సకాలంలో అందరికీ అందివ్వాలి. పంటమార్పిడి విధానం ప్రోత్సహించాలి. భూసార పరీక్షలు నిర్వహించాలి. ఖరీఫ్‌తో సమానంగా రబీలోనూ సమానంగా పంటలు పండించే విధంగా లక్ష్యం నిర్దేశించాలి. రబీ కాలంలో నాలుగోవంతు భూమినే సాగు చేయుట గమనార్హం. వ్యవసాయంపైపెట్టే ఖర్చులు కూడా 2010-11లో 11 శాతం ఉండగా 2019-20 నాటికి 9.5శాతం తగ్గింది. ఇదే అమెరికాలో అయితే 33శాతం, ఇటలీలో 43శాతం ఉంది. ఆదాయం పెరుగుదలకు, అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయి. కానీ ప్రొడక్షన్ విషయంలో డబ్బులు ఖర్చు చేయడం లేదు. అదే మత్స్యరంగం అభివృద్ధికి 73 శాతం, యానిమల్ అజబెండరికి 26 శాతం ఎక్కువగా నిధులు మంజూరు చేశారు. అనగా ఆహార ధాన్యాల ఉత్పత్తి చేసే వ్యవసాయరంగానికి తక్కువ నిధులు మంజూరు చేస్తూ, కమర్షియల్ లాభసాటి వ్యాపారానికి ఎక్కువనిధులు మంజూరు ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. ఆహార భద్రతా చట్టం అందరికీ ఆహారం అందించడమేకాదు. అన్ని విషయాల్లో భాగస్వామ్యం అని గ్రహించాలి. ముఖ్యంగా భవిష్యత్‌లో భారత్‌లో ఆహార కొరత నివారించడానికి ప్రజలందరూ, ప్రభుత్వాలు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకుని యుద్ధప్రాతిపదికన కదలాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచడానికి బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. రైతులకు అండగా నిలవాలి. రైతులే దేశానికి విధాతలు అని తెలియ చేయాలి. భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దాలి. ●

# పొంచి ఉన్న ఆర్థిక మాంద్యం

మేకిరి దామోదర్

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో ఉండేది. కానీ నేడు ద్రవ్యోల్బణం పెరిగి రూపాయి మారక విలువ డాలర్‌తో పోల్చితే గణనీయంగా పతనమవుతుంది. సుమారుమూడు దశాబ్దాల కాలం నాడు ఒక డాలర్ రూ. 21 పలికేది. 2014 ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన నాటికి అది కాస్త 63 రూపాయలకు చేరింది. నేడు ఒక్కో డాలర్ 81 రూపాయల స్థాయి తాకుతుండడం గగ్గోలు పుట్టిస్తుంది. ఇలా రూపాయి విలువ ఇదివరకు ఎప్పుడూ లేని స్థాయికి క్షీణించింది. దీనితో దేశీయంగా స్టాక్ మార్కెట్లో భారీ పతనం, ఎఫ్ఐఐలు తరలిపోవడం, విదేశీ మారకం విలువల్లో తగ్గుదల, వాణిజ్యలోటు పెరుగుదల మొదలగు పరిణామాలు రూపాయి విలువను పతనానికి దారితీస్తున్నాయి. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్‌టైం కనిష్టం కావడం గమనార్హం. ఇలానే పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తే మహామాంద్యానికి చేరువ అవుతున్నామా అనిపిస్తుంది. భారత ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మందగమనం ప్రారంభమైంది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్టీ అమలు వంటి చర్యలు ఆర్థికరంగం జోరుకు కళ్లెం వేశాయి. అదే సమయంలో కరోనా విజృంభించి దేశ ఆర్థికాన్ని పాతాళానికి నెట్టింది. ఆ తర్వాత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మరింత కుంగదీసింది. దీనితో ధరలు పెరిగి సామాన్యుని జీవనం పెనుభారంగా మారింది. కారణంగా అధిక ద్రవ్యోల్బణంతో ఏం కొందామన్నా, ఏం తిందామా అన్న భరించలేని భారమైంది. అన్ని రకాల వస్తువులు, సేవలు, ధరలు పెరిగి చుక్కలు నడుతున్నాయి. దీనితోపాటు తినుబండారాలు, కూరగాయలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగినాయి. అంతేకాదు మూడేళ్లలో స్టీల్, సిమెంట్, ఇసుక ధరలు 50 శాతం పెరిగినాయి. స్కూల్, కాలేజీల ఫీజులు, పాలు, పండ్లు, పప్పు, ఉప్పు బియ్యం నూనెలు కూరగాయలు నిత్యవసరాల అన్నింటి ధరలు ఆకాశానంటుతున్నాయి. ధరల నియంత్రణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేయడంతో ప్రజల బతుకులు గాలిలో దీపంగా మారింది. మరోవైపు స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. ధరల భారంతో పేద, మధ్య తరగతి వారి కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పేద, గొప్ప వ్యత్యాసం లేకుండా అందరి ఆకలి తీర్చేది అన్నం. కానీ నేడు ఆ బియ్యం ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. గత



రెండునెలల కింద క్వింటాల్ ధర 4200గా బియ్యం ధర రూ. 5200వరకు చేరింది. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని బియ్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మార్కెట్‌ను శాసిస్తున్నారు. నూనెల ధరలు మార్చిలో లీటరు ధర 133 దాకా ఉండేది. మే నెల వచ్చేసరికి వాటికి రూ. 195 నుండి 200వందలవరకు చేరింది. నేడు కొంత తగ్గినప్పటికీ ఇంకా తగ్గాల్సి ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ 2014లో సిలిండర్‌ధర రూ.399 ఉండేది. ప్రస్తుతం అది 1130 చేరింది. గ్యాస్ సిలిండర్ ధర కొన్నాళ్లుగా అసాధారణ స్థాయిలో పెరుగుతూ వస్తుంది. ఇది చాలదన్నట్లు కేంద్ర ప్రభుత్వం 'మూల్గే నక్కపై తాటిపండు'లా గ్యాస్ రాయితీని వెనక్కి తీసుకుంది. నామమాత్రంగా రూ.40 రూపాయలు మాత్రమే రాయితీ ఇస్తుంది. రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు కూడా పెరిగాయి. ఇంతకుముందు 50 యూనిట్లలోపు కరెంటు వాడి 87రూపాయల వరకు చెల్లించేవారు. ఇప్పుడు 150 రూపాయల వరకు కట్టాల్సివస్తుంది. స్కూల్ ఫీజులు 50 శాతం వరకు పెంచారు. ప్రైవేట్‌పాఠశాలలు, కళాశాలలో కరోనా కాలంలో కుదేలై వారు ఫీజులను గణనీయంగా పెంచారు. ఈ కట్టలేని వారు ప్రభుత్వపాఠశాలలో వాళ్ల పిల్లలను చేర్పిస్తున్నారు. దీనికితోడు పుస్తకాలు, ఆటో, బస్సు ఛార్జీలు కూడా గణనీయంగా పెరిగినాయి. అలాగే నిర్మాణ భారం కూడా పెరిగిపోయింది. మూడు ఏళ్ల కిందట ప్రతి చదరపు అడుగుకు రూపాయలు వెయ్యి ఉండగా, అది ఇప్పుడు 1600 రూపాయలకు చేరింది. అలాగే స్టీల్, సిమెంట్, ఇసుక ధరలు 50 శాతం పెరగడంతో ఆ మేరకు పెంచక తప్పలేదని నిర్మాణదారులు అంటున్నారు. రిజిస్ట్రేషన్ విలువ కూడా ప్రభుత్వాలు గణనీయంగా పెంచాయి. కొత్త ఇల్లు కట్టలేరు, ఇంటి జాగలు కొనలేరు. ఇంటి అద్దె రేట్లు కూడా పెరిగినాయి. వీటికితోడు సర్కారి దోపిడీ అంతే లేదు. టాక్సీలు, సెస్సులు, సర్చార్జీల రూపంలో అన్నింటిపై వసూలు చేస్తున్నారు. మద్యం ధరలు పెంచారు. ట్రాఫిక్ నిబంధన పేరుతో బాదుడు శృతిమించుతుంది. ఇలాధరల విజృంభణతో బతుకుబండి అమాంతం తలకిందులై సాధారణ జనం అల్లాడిపోతున్నారు. ధరల స్థిరత్వంపై ఆర్‌బిఐ ద్రవ్యక్రమశిక్షణపై ప్రభుత్వం దృష్టికేంద్రీకరించాలి. రూపాయి బలపడాలంటే వస్తు ఉత్పత్తి, సేవలరంగాల్లో మనదేశం అంతర్జాతీయస్థాయి అందుకోవాలి. విదేశీ చెల్లింపులకు సంబంధించి మిగులు స్థాయిలోనే దిగుమతులు జాబితాను కనిష్టస్థాయికి కుదించాలి. ఈ ద్రవ్యోల్బణాన్ని, నిరుద్యోగాన్ని, ఉపాధి లేమిని సాధ్యమైనంత మేరకు నియంత్రించాలి. రూపాయి క్షీణతతో పెరిగే రుణభారం మనదేశానికి ఎంత మాత్రం ఆర్థికపరంగా క్షేమంకాదు. రూపాయి విలువబలపడితేనే మన దేశ ఆర్థిక రంగం కోలుకుంటుందనే ఆర్థిక నిపుణల సూచనల మేరకు ప్రతికూలతలు, ప్రతిబంధకాలను అధిగమిస్తూ ప్రభుత్వం వెంటనే శాస్త్రీయ, ప్రణాళిక బద్ధ కార్యాచరణతో నిపుణులు సూచన మేరకు దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలి. ●

# నేతల వరాలు ప్రజలకు శాపం కారాదు!

బి. లలితానంద ప్రసాద్

ఏ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి అయినా సమిష్టికృషి అవసరం. సాంఘిక చైతన్యం తప్పనిసరి. తద్వారానే సమస్త వనరుల సంపూర్ణ సద్వినియోగం జరిగేది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కొనుగోలుశక్తి, జీవన ప్రమాణాలు పెరిగేది. ఇందుకు మన పొరుగు రాష్ట్రం తమిళనాడు ప్రత్యక్ష సాక్ష్యం అన్నది జగమెరిగినది. అందుకు పూర్తి భిన్నంగా ఉండుటవిభక్తి, అవిభక్త మనరాష్ట్రం ఉండటం సర్వజన విదితం. ఇది మరోసారి తాజాగా నిరూపితమవుతుంది. ఎంతో గట్టిపోటీలో సొంత ప్రభుత్వం ఉన్న కర్ణాటక రాష్ట్రాన్నికాదని, ఎన్నో సదుపాయాలు ఉన్న ఇతర దక్షిణాది రాష్ట్రాలనీకాదని కేంద్రం మన రాష్ట్రానికి 'బల్క్ డ్రగ్ పార్క్' కేటాయించడం హర్షనీయం. అయితే కొందరు రాజకీయ జీవులు, ఆర్థిక జీవులు, సాంకేతిక జీవులు కలగలసి, విడివిడిగా, పరస్పరం మమేకమై పలు రూపాల శంకుల లేవనెత్తడం, అనుమాన బీజాలు నాటడం, సందేహాలు గుప్పించడం వారి సహజ నైజానికి నిలువెత్తు నిదర్శనం. వారు ఎల్లవేళలా మానవతా హృదయంతో అందరి శ్రేయస్సును మనసారా కోరే సాంస్కృత్ జీవులకు అతీతంగా అన్నింటా వక్రంగా, క్రూరంగా ఆలోచిస్తుంటారు. అంతా అలాగే ఉండాలని, ఉంటారని ఆశిస్తారు. పైగా కొంతకాలంగా రకరకాల సంకుచితత్వంలతో నిండిన ఊబిలో కొందరి మేధస్సు కూరుకుపోయి ఏకపక్షంగా కోరిన వారి సేవలో తరిస్తోంది. 'మేక వన్నె పులి' లాగ వీరు ప్రజల పేరుతో స్వీయ రాగద్వేషాల విషాన్ని విరజిమ్ముటకు నిరంతరం ప్రయత్నిస్తుంటారు. వీరి కారణంగా ఆయా ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, దీర్ఘకాల, బహుళ ప్రయోజనాలకు తీవ్రంగా ఎప్పటికీ కోలుకోలేనంతగా విఘాతం కలుగుతుంటుంది. వీరిని ప్రభుత్వం, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండి ఎల్లవేళలా గమనిస్తుండాలి. స్వీయరక్షణతో కార్యాచరణకు పూనుకోవాలి. తమతమ రక్షణ, శాశ్వత ప్రయోజనాలు ప్రస్తుత రాబోవు తరాల కోసం కాపాడుకోవాలి. కేవలం ప్రత్యర్థులనే కారణంతో వారి వాదనను పూర్తిగా కొట్టిపారేయకూడదు. ఎంత పాక్షికమైనా వారి వాదనలో అభిప్రాయాలలో వాస్తవాలు ఉంటే వాటిని తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ ఏ ఒక్కరి గుత్తసొత్తుకాదని గ్రహించాలి. వాస్తవాల్ని అంగీకరించాలి. వారు చెప్పే ప్రమాదాలకు నిజంగా అవకాశం ఉంటే వాటి నివారణకు, నిరోధానికి తొలి నుండి సంపూర్ణంగా జాగ్రత్తలు గైకొనాలి. వారు ఎవరుఅన్నది కాదు ముఖ్యం. చెప్పేదానిలో నిజాయతీ వాస్తవం ఎంత అనేది కీలకం. ప్రజల ప్రాణాల కన్నా మించినది ఏదీలేదు. ఉండదు, ఉండకూడదు. దీనికి సంబంధించి అనేక భయాలు కాలుష్యాలకు సంబంధించినవిగా ఉన్నాయి. వాటిని సంబంధితులు తప్పనిసరిగా నివృత్తి చేయాలి. విజ్ఞతతో కూడిన నిర్ణీత కాలప్రణాళిక, కార్యాచరణ, సమీక్ష, నిరంతరం పర్యవేక్షణతో, పారదర్శకతతో మెరుగుదల ఉండాలి. విశ్వస్థాయిలోప్రపంచ అనుభవాన్ని, పరిణామాల్ని, పర్యవసానలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఎక్కడ ఎలాంటి రాజీలకు సర్దుబాటుకు తావివ్వరాదు. ఈ సందర్భంలో విమర్శకులను అంతా గుర్తు చేసుకోవాల్సింది. గతంలో చెర్నోబిల్ అణుప్రమాదం అనంతరం ఘోరాతిఘోరదారుణాలు అన్నీ తెలిసి ఉండి మన దేశం అమెరికాతో అణు ఒప్పందం ఏర్పర్చుకోవడం జగద్వితం. అలాగే భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో తరతరాలుగా బహురూపాల పీడనకు గురవుతున్న అక్కడి ప్రజల గోడు మన ఉన్నత న్యాయస్థానాల ఉక్కుగోడల ఉపరితలాన్ని స్పృశించలేకపోవడం, దశాబ్దాలుగా గడుస్తున్నా సభ్యసమాజం జనులంతా అప్పటి హృదయవిదారక దారుణాలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. విలువల బేరీజులకు సామాన్య ప్రజల ప్రాణాల కన్నా మానవతా రహిత సంపన్నుల లాభార్జనలే మిన్నగా రూపుదాల్చడం అత్యంత విచారకరం. రాష్ట్రానికి సంబంధించి ఇటీవల కేంద్రం కేటాయించిన బల్క్‌డ్రగ్ పార్క్ విషయంలో ప్రముఖంగా వెల్లడవుతున్న ఆందోళన కాలుష్యానికి సంబంధించినది. ప్రజల ప్రాణాలను కాటువేయగల కాలుష్య విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సమస్త ముందు జాగ్రత్తలు గైకొనాలి. లేకుంటే ఇప్పుడు 'వరం' అనుకుంటున్న ఈ బల్క్‌డ్రగ్ పార్క్ రాబోయే రోజుల్లో శాపం కాగలదు. అలా కాకుండాచూడాల్సిన సంపూర్ణ బాధ్యత ప్రభుత్వానిది. అందులోను సంబంధిత యంత్రాంగంది. ఇక్కడ డ్రగ్ కర్మాగారాల్లో నిర్మాణం నుండి అత్యాధునిక ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అన్ని రకాల కాలుష్యం నివారణకు, లేక వీలైనంతగా తగ్గింపునకు ప్రయత్నించాలి. మిగతా ఫ్యాక్టరీలకు మించి వీటిలో ముడిపదార్థం నుండి తుది పదార్థం వచ్చేలోపు కాలుష్యం కలిగించే విసర్జకాలు అనేకం ఉంటాయి. అవి అవిభాజ్యం. వీటి కారణంగా తయారీ నిలిపివేస్తే ప్రపంచమంతా వాటి తయారీ నిలిచిపోతుందనే కనీసఅవగాహన అవసరం. ఈ అత్యవసరాలు లేకుంటే మానవాళి అస్తిత్వమే ప్రశ్నార్థకం అవుతుంది. కొవిడ్ కాలంలో ప్రపంచ ప్రజానీకం అందరికీ ఈ విషయం బాగా అవగతమైంది. కాలుష్య కారణంగా పరిశ్రమలు అందునా ప్రాణావసర మందులవి వద్దనడం, జీర్ణం కాదని తినరాదనడం, ఉపద్రవాలతో పంటలు పండవని విత్తులు నాటొద్దనడం లాంటిదే. వీటన్నింటి రీత్యా మందుల తయారీలో వీలైనంతగా పలురకాల కాలుష్యాల తగ్గింపు, నిల్వ, విడుదల, వగైరా ప్రక్రియల్లో అన్నివిధాల తటస్థీకరణ జరిపి జనావాసాలకు సుదూరంగా విడుదల చేయాలి. భూగర్భజలాలు ఏమాత్రం కలుషితం కాకుండా చూడాలి. నదులు, సముద్రంలోకి విడుదల చేసే వాటి వలన అక్కడ జలచరాలకు హాని కలగరాదు. పారిశ్రామిక కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడటంలో తమ కర్తవ్య నిర్వహణ, విద్యుక్తధర్మం నెరవేర్చడంలో ప్రలోభాలకు అతీతంగా ఉండాలి. అన్నివిధాలా తమ అస్తిత్వలక్ష్యాన్ని అకింతభావంతో నిర్వర్తించాలి. పారిశ్రామికవేత్తల కాసుల పంటల కన్నా, వారి ద్వారా పొందే నిధుల గుట్టల కన్నా ఈ పార్కు తీరప్రాంతంలో రావడంతో కొన్ని సౌలభ్యాలు ఉంటాయి. మరికొన్ని ఇబ్బందులు ఉంటాయి. మొదటి వాటిని సంపూర్ణంగా వినియోగించుకోవాలి. రెండో వాటిని అధిగమించడానికి అన్నివిధాలా ప్రయత్నించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ అక్కడిప్రజల ప్రాణాలకు, అందరికీ తిండి పెట్టే పొలాలకు, పంటలకు ఏ రూపంలోనూ ఏమాత్రం హానిజరగనివ్వరాదు. వ్యతిరేకులు, ప్రత్యర్థులు అనే పేరుతో ప్రతిదీ తిరస్కరించనవసరం లేదు. వాటిల్లో నిజాయితీతో కూడిన వాస్తవిక ప్రాతిపదికపై ప్రజాశ్రేయస్సు రీత్యా నిష్కల్మషంగా వచ్చిన వాటిని అన్ని విధాలా పరిగణనలోకి తీసుకొని అవసరమైనచోట తగురీతిలో సవరించుకోవాలి. దీర్ఘకాలంలో అవి అందరికీ మేలు చేస్తాయి. బహుళ ప్రయోజనాలనిస్తాయి. నిజమైన విలువైన సలహాలు పాటించగలిగితే అవి ఇచ్చిన వారికన్నా పాటించిన వారే ప్రయోజనం పొందుతారు. ఈ విజ్ఞత పాలకులలో ఏ మేరకు ఉంటే ఆ సమాజం అంతగా సర్వతోముఖాభివృద్ధి చెందుటకు ఎక్కువఅవకాశాలు ఉంటాయి. ●

# గాంధీజీ ఆదర్శాలకు పునరంకితం

● 153వ జయంతి సందర్భంగా ఘన నివాళి ● రాజ్‌ఘాట్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా



**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ జీవితాదర్శాలైన శాంతి, సమానత్వం, మత సామరస్యానికి మనమందరం పునరంకితమవుదామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. మహాత్ముడి 153వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ఆమె ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాల వేళ జరుపుకుంటున్న ఈ జయంతికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ముర్ము అన్నారు. గాంధీజీ కలలుకన్న భారతదేశం సాకారం కావడం కోసం మనమంతా కృషి చేయాలని ఆమె సూచించారు. అక్టోబర్ 2న జన్మించిన మరో ప్రముఖ నేత,మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి కూడా రాష్ట్రపతి నివాళులర్పించారు. విజయ్‌ఘాట్‌లోని శాస్త్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. జైజవాన్, జైకిసాన్ నినాదాలిచ్చిన శాస్త్రీజీ హరిత విప్లవం, శ్వేత విప్లవంలో కీలక పాత్ర పోషించారని ముర్ము గుర్తు చేశారు.

**గాంధీజీకి నివాళిగా దేశీయ ఉత్పత్తులు కొనాలి : ప్రధాని మోదీ :** ప్రధాని మోదీ కూడా రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్ముడికి నివాళులర్పించారు. గాంధీజీకి నివాళిగా ఖాదీ, దేశీయ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. మహాత్ముడి ఆదర్శాలకు అనుగుణంగా జీవించాలన్నారు. లాల్ బహదూర్‌శాస్త్రికి కూడా ప్రధాని నివాళులర్పించారు. నిరాడంబరతకు శాస్త్రీజీ పెట్టింది పేరని, దేశ చరిత్రలో కీలక సమయంలో ఆయన పటిష్ఠ నాయకత్వం అందించారని ప్రధాని గుర్తు చేశారు. గాంధీజీ,లాల్‌బహదూర్‌శాస్త్రీజీలకు నివాళులర్పించినవారిలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జునఖర్గే, కేంద్రమంత్రులు, ఇతర పార్టీల నేతలున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా ప్రస్తుతం కర్నాటకలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మైసూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మహాత్ముడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ వెంట సీనియర్ నేత డికె శివకుమార్‌సహా ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలున్నారు.

**నేటి ప్రపంచ సవాళ్లకు ఆయన మార్గమే పరిష్కారం : ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరెస్**

మరోవైపు గాంధీ జయంతిని ఏటా అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెరెస్ మహాత్ముడి ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు. గాంధీ బాటలో అహింసా మార్గాన్ని అనుసరిస్తూ ప్రపంచవ్యాప్తంగా శాంతిసాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే యావత్ ప్రపంచం ఇప్పుడు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగ మించగలదని ఆయన అన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3364, మృతులు 7
## దేశంలో మొత్తం బాధితులు 4,45,94,487

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3364 కేసులు నమోదయ్యాయి. 7 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,94,487కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,28,370 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,673కు చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,21,873కి చేరగా,79,70,493మంది వరకు కోలుకున్నారు.1,48,346 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,05,661కి చేరింది.అందులో 67,22,898మంది కోలుకున్నారు.71,158 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,64,979కిచేరింది.అందులో40,21,860మంది కోలుకున్నారు. 40,284 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,83,613కి చేరింది.అందులో35,40,100మందికోలుకున్నారు. 38,047మంది మరణించారు.



## ముంబయిలో 1476 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**ముంబయి,అక్టోబరు 2:** భారత్‌లో మరోసారి భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడ్డాయి. నవీ ముంబయిలో 198 కిలోల హైప్యూరిటీక్రిస్టల్ మెథాంపెటమైన్ తొమ్మిదికిలోల హైప్యూరిటీ కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మాదకద్రవ్యాల విలువ 1476 కోట్లరూపాయలుంటుందని అంచనా వేసారు. ఈ మత్తు ఉత్పత్తులను వాలెన్సియారెంజ విదేశీ కమలా ఫలాల బాక్సుల్లో ఉంచి అక్రమ రవాణాచేస్తున్నారు. ఈ హైప్యూరిటీ డ్రగ్స్ తీసుకున్నవారికి ఆమత్తు 12 గంటలవరకూ ఉంటుందని నిపుణులు చెపుతున్నారు. దక్షిణాఫ్రికానుంచి భారత్‌కు ఈ మత్తు ఉత్పత్తుల అక్రమ రవాణాచేస్తున్నట్లు అధికారుల అనుమానం. ఈ డ్రగ్స్‌ను దిగుమతిచేసుకున్న వ్యక్తిని డిఆర్ఐ అధికారులు అరెస్టుచేసారు. ఆతడికి సహకరించిన కస్టమ్స్ హౌస్ ఏజెంట్‌ను స్థానిక నార్కోటిక్స్ నెట్‌వర్క్ సభ్యుల కోసం అధికారులు, దర్యాప్తు ఏజెన్సీలు విస్తృత గాలింపు చేపట్టాయి.

## సమస్యలు,సవాళ్లు అధిగమించేందుకు కేడర్ సిద్ధం కావాలి
## చైనా కమ్యూనిస్టు మహాసభలకోసం అధ్యక్షుడు జిన్‌పింగ్ దిశానిర్దేశం



**బీజింగ్, అక్టోబరు 2:** భవిష్యత్తులో భారీ సవాళ్లు, మరింత సంక్లిష్ట పరిస్థితులనుఅధిగమించేందుకు చైనా కమ్యూనిస్టు పార్టీ కేడర్ సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. పార్టీ సభ్యులు తమ ప్రయాణంలో సంయమనం, సమైక్యతను పాటించి పట్టుదలతో ముందుకు పోవాలని కోరారు. ఈనెలలోనే చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభలను జరుగనున్నందున పార్టీకేడర్‌ను సమాయత్తం చేసేందుకు జిన్‌పింగ్ ఇప్పటినుంచే సిద్ధం అయ్యారు. చైనా నేషనల్‌డే సందర్భంగా పార్టీ జర్నల్ క్విషిలో ప్రచురితం అయిన వ్యాసం ప్రకారంచూస్తే మన ప్రయాణంలో చివరి మైలువరకూ కూడా సవాళ్లు సమస్యలే ఎక్కువ ఉన్నాయని జిన్‌పింగ్‌చెప్పినట్లు తెలుస్తోంది. మన ప్రయాణంలో ఎదురయ్యే భారీ అడ్డంకులన్నింటినీ అధిగమించి వివాదాలనుపరిష్కరించుకోవాల్సిన తరుణం ఆసన్నం అయిందని, కొత్త చరిత్రాత్మక నిర్ణయాలతో మరిన్ని భారీ సంఘర్షణలకు సిద్ధం కావాల్సి ఉందని అన్నారు. ఐదేళ్లకోసారి చైనాలో జరిగే అధికార చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభల నిమిత్తం జిన్‌పింగ్ సౌత్‌చైనా మార్నింగ్‌పోస్టులో సంపాదకీయం కూడా రాసారు. 96 మిలియన్ల సభ్యత్వం ఉన్న కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ఈ అక్టోబరులోనే జరగనున్నాయి. ఇదే సమావేశాల్లో జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం లేదా చైనాకమ్యూనిస్టుపార్టీకి శాశ్వత అధ్యక్షుడుగారావడం అధ్యక్షుడి ప్రధాన లక్ష్యంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే జరిగితే పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత పదేళ్లకు మించి అధికారంలో ఉన్న ఏకైక నేతగా జిన్‌పింగ్ నిలుస్తారు. అయితే తైవాన్‌పైచైనా వైఖరికి అటు అమెరికా, ఇటు యూరోపియన్ యూనియన్, జపాన్‌లు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తుండటంతోపాటు సైనిక చర్యను అడ్డుకుంటామని తైవాన్‌కు భరోసా ఇవ్వడం, దేశీయంగా కూడా పలు ఒత్తిళ్లు ఎదురవుతుండటంతో జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షఎన్నికకావడం ఆయనకు సవాలుగానే మారింది. జిన్‌పింగ్‌చేపట్టిన జీరో కొవిడ్‌పాలసీతో దేశీయంగా ఆర్థిక మందగమనం చోటుచేసుకుంది. పాతవిధానాలు, పిడివాదం, మూస విధానాలకు మళ్లీ వెళ్లేప్రశ్నేలేదని జెండాలుమార్చే పద్ధతులు అలవాటులేదని ఆదివారం కేడర్‌నుద్దేశించి జిన్‌పింగ్ హితబోధచేసారు. రాజకీయ వ్యవస్థను మార్చే విప్లవాత్మక భావజాలంతోనే ముందుకువెళతామని జిన్‌పింగ్ కమ్యూ నిస్టుపార్టీ కేడర్‌కు దిశా నిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. 2012 లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక జాతాను కొనసాగించారు. పదిలక్షలమందికిపైగా ప్రభుత్వ సిబ్బంది, టాప్ మిలిటరీ అధికారులు డజను కుపైగా శిక్షలకు లోనయ్యారు. ఈ విధానంతోనే జిన్‌పింగ్ తన పార్టీ, ప్రభుత్వంపై పట్టును పెంచుకోగలిగారని, మిలిటరీపైనా తన పట్టును కొనసాగించగలుగుతున్నారని పరిశీలకులు అంటున్నారు. ఐదేళ్లకోసారి చైనా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలు జరగడం సహజమే అయినా ఈసారి జరిగే సమావేశాలు నాయకత్వ మార్పుకోసం జరుగుతున్నట్లుగా ఉండటంతో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. చైనా ప్రీమియర్ లీ ఖెcయాంగ్ మాట్లాడుతూ స్థానిక సంస్థలు మరింతగా కృషిచేసి ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేయాలని కోరారు. జిన్‌పింగ్ తర్వాత రెండో స్థానంలో ఉన్న కీలకమైన ప్రతినిధి కావడంతో ఆయనకు సైతం చైనా ప్రభుత్వంలో మంచి పట్టుంది. కెఃయాంగ్‌మాట్లాడుతూ చైనా ఆర్థిక వ్యవస్థ ఇపుడు అనేక కష్టాలు,సవాళ్లను ఎదుర్కొంటున్నదని, సమయం మనకోసం ఆగదని, మనమే అన్ని నివారణ చర్యలకు ఉపక్రమించాలని, ఆర్థికవ్యవస్థ స్థిరీకరణ ముఖ్యలక్ష్యంగా పనిచేయాలనిసూచించారు.

## ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలంలో రష్యా డ్రోన్‌దాడులు



**క్యీవ్, అక్టోబరు 2:** ఉక్రెయిన్‌పై తన దండ యాత్రను కొనసాగిస్తున్న రష్యా తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలం క్రివ్యీరీహ్‌పై ఆత్మా హుతి డ్రోన్లతో దాడులునిర్వహించింది. లైమాన్ నగరాన్ని రష్యాదళాలనుంచి ఉక్రెయిన్ సైనికులు తిరిగి తమ అధీనంలోకి తీసుకోవడంతో ఇపుడు రష్యా మరింతగా రెచ్చిపోతోంది. లైమాన్‌నగరం కీలకమైన రవాణా హబ్‌గా నిలిచింది. దీనితో ఇపుడు తమ స్వాధీనంనుంచి తిరిగి ఉక్రెయిన్ పట్టులోకి వెళ్లిపోవడంతో రష్యాకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను తమభూభాగంలోనివేనని ఎవ్వరు దాడులుచేసినా రష్యాపై దాడులుచేసినట్లుగానే పరిగణిస్తామని అధ్యక్షుడు పుతిన్ చెప్పిన తర్వాత 24 గంటల్లోనే లైమాన్ నగరాన్ని స్వాధీనంచేసుకుని ఉక్రెయిన్ దళాలు తమ పట్టును మరింత పెంచుకున్నాయని తెలుస్తోంది. లైమాన్ నగరంలో ఉక్రెయిన్‌పతాకం ఎగురుతోందని, మరో వారంరోజుల్లో మరికొన్ని నగరాల్లో ఉక్రెయిన్‌పతాకాలు కనిపిస్తాయని, డాన్‌బాస్‌పైనా ఉక్రెయిన్‌పతాకం ఎగురుతుందని అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ తెలిపారు. కాగా ఆదివారం ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలంలోని పాఠశాలపై ఆత్మాహుతి డ్రోన్‌దాడిజరిగిందని, ఈ మంటలను సకాలంలోనేఆర్పివేసినట్లు ఆప్రాంత గవర్నర్ వెల్లడించారు. రష్యా తన దాడులను జపోరిఝియాపైనే కేంద్రీకరించిందని తెలిపారు. రష్యాకు చెందిన ఆయుధడిపోపై దాడిని చేసామని, చెర్నిహివ్‌లో ఉన్న ఈ ఆయుధడిపో ధ్వంసంతో రష్యాకు భారీ నష్టం కలిగించగలిగినట్లు ఉక్రెయిన్‌మిలిటరీ వెల్లడించింది. రెండు ఎస్300 యాంటి ఎయిర్‌క్రాఫ్ట్ బ్యాటరీలను కూడా నాశనంచేసింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ మళ్లీ పట్టు సాధించి తిరిగి స్వాధీనంచేసుకోవడంతో రష్యాకు ఆగ్రహం పెంచింది. మరింత ఉద్రేకానికి లోనయింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు పెరుగుతున్న ఈ మద్దతు అంతా అమెరికా పర్యవేక్షణలోనే జరుగుతోందని రష్యాను మరింత నాశనం చేయాలన్న కుట్రతోనే అమెరికా వ్యవహరిస్తోందని విమర్శించారు. పశ్చిమదేశాలన్నీ ఒక్కటయినా రష్యా తన సార్వభౌమత్వ పరిరక్షణకు అవసరమైతే అణుదాడులకుసైతం సిద్ధం కావాల్సి వస్తుందని మరోసారి ఆయన హెచ్చరికలుచేసారు.

## ఆర్థికవ్యవస్థ స్థిరీకరణకే నా తొలిప్రాధాన్యం: బ్రిటన్‌ప్రధాన మంత్రి లిజ్‌ట్రస్



**లండన్, అక్టోబరు 2:** ప్రభుత్వ వ్యయపరిమితులు పెరిగిపోతుండటం, పౌండ్ కనిష్టస్థాయికి తాకినందున బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని బ్రిటన్ కొత్తప్రధాన మంత్రి లిజ్‌ట్రస్ వెల్లడించారు. బిబిసి టివితో జరిగిన చిట్‌చాట్‌షోలో ఆమె మాట్లాడుతూ కేబినెట్ మంత్రులకు ప్రభుత్వం పన్నుల్లో ఉన్న టాం రేట్‌ను రద్దుచేస్తామన్న సమాచారం ఇవ్వలేదని, బడ్జెట్‌కు సంబంధించిన రూపకల్పన, తీసుకునే నిర్ణయాలు కొన్ని గోప్యంగానే జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. అయితే తాము చేపట్టే ఆర్థిక స్థిరీకరణ చర్యలకు మార్కెట్లనుంచి ప్రతికూల స్పందన కూడా అతితక్కువగానే ఉండేటట్లు చూస్తామని అన్నారు. కన్సర్వేటివ్‌పార్టీ వార్షిక సదస్సు సందర్భంగా మొదటిరోజు లిజ్‌ట్రస్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ స్థిరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తానని, ఆర్థికవృద్ధి ప్రణాళికపైనే తాను కొనసాగుతానని, ఇన్వెస్టర్లు, ఆర్థికవేత్తలు విమర్శలు చేసినా అదనపు వ్యయంకోసం ప్రస్తుతం బిలియన్లకొద్దీ పౌండ్లను కేటాయింపులు జరిపినా కొన్ని వివరాలు మాత్రమే ఇవ్వడంపై వచ్చిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. వారి ఆందోళనను అర్థంచేసుకోగలనని, మేం ప్రకటించిన ప్యాకేజికే తాను కట్టుబడి ఉన్నానని, సత్వరమే అమలుకు సైతం బాధ్యత తీసుకుంటానన్నారు. అయితే ఇం దుకు క్షేత్రస్థాయినుంచి మంచి ప్రణాళికను అమలు చేయాల్సి ఉందన్నారు. తన కేబినెట్‌లోని కీలక మంత్రులకు టాప్‌రేట్‌టాక్స్ రద్దుపై ముం దస్తు సమాచారం లేదన్న ప్రశ్నలపై ఆమె మాట్లాడుతూ ఈ నిర్ణయం తమ ఆర్థికమంత్రి క్వాసీ క్వార్టెంగ్ తీసుకున్నారని, ట్రెజరీ ఛాన్సలర్ తీసుకున్న నిర్ణయం అని ఆమె తెలిపారు. బడ్జెట్లను రూపకల్పన చేసే సమయంలో వాటిని అత్యంత గోప్యతతో కూడిన విధానంలో రూపొందిస్తారని లిజ్‌ట్రస్ వెల్లడించారు.

## ఆప్‌ను ఓడించేందుకు ఒక్కటైన కాంగ్రెస్, బిజెపిలు
## గుజరాత్‌లో ఆప్ అధినేత కేజ్రీవాల్

**అహ్మదాబాద్, అక్టోబరు 2:** గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలోకి వస్తే గోవుల పరిరక్షణకోసం రోజుకు 40 రూపాయలుచొప్పున చెల్లిస్తామని, పాడిలేని పశువులకోసం కొత్తగా షెల్టర్ ఏర్పాటుచేస్తామని ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వెల్లడించారు. హిందూ ఓటర్లను ఆకట్టుకునేందుకు గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ పలు హామీలు కుమ్మరిస్తున్న సంగతి తెలిసిందే. బిజెపి, విపక్ష



కాంగ్రెస్‌పార్టీలు ఆప్ ఓట్లను చీల్చేందుకు ఇపుడు రాష్ట్రంలో ఒక్కటి అయ్యాయని ఇంటెలిజెన్స్ నివేదికలే స్పష్టంచేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల నంతరం తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీలో తాము ప్రతి గోవుకు రోజుకు 40 రూపాయలు చెల్లిస్తున్నామని, ఢిల్లీ ప్రభుత్వం 20 రూపాయలు, మున్సిపల్‌కార్పొరేషన్ 20 రూపాయలు చెల్లిస్తు న్నట్లు తెలిపారు. ఆప్ గుజరాత్‌లో అధికారంలోకి వస్తే రోజుకు ఒక్కొక్క గోవుకు 40 చొప్పున చెల్లిస్తామన్నారు. పశువులకోసం గోశాలలు ఏర్పాటుచేస్తామని ప్రతిజిల్లాలోను పాడి ఇవ్వని పశువులకు కూడా గోశాలలునిర్మిస్తామన్నారు. దీనివల్ల గోవులు రోడ్లపై తిరగడం తగ్గుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో గోసరంక్షణకు ఆప్ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టుందన్నారు. గోశాలలకోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన 500 కోట్ల నిధులను విడుదలచేయడంలో జరుగుతున్న జాప్యంపై షెల్టర్ నిర్వాహకులు చేపట్టిన నిరసనలపై ఆప్ అధినేత స్పందించారు. తాను భోజనంచేసిన ఆటోడ్రైవర్ తాను బిజెపికే మద్దతిస్తానన్న వ్యాఖ్యలపై వ్యక్తులను పార్టీల ఆధారంగా వివక్ష చూపించలేనని అదివారి స్వేచ్ఛ అని ఆయన అన్నారు. వారు కాంగ్రెస్ అయినా బిజెపి అయినా వారు తనను డిన్నర్‌కు ఆహ్వానించారని, అందువల్లనే పార్టీ రహితం గానే ఆలోచించి తాను వారి ఇంటికి వెళ్లానన్నారు. వారి స్వేచ్ఛకు అనుగుణంగా ఏపార్టీకి అయినా వారు ఓటువేయవచ్చన్నారు. నేనెవ్వరినీ మీరేపార్టీకి ఓటువేస్తారని అడగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన మరుసటిరోజునుంచే అన్ని వర్గాలప్రజల సంక్షేమానికి పనిచేస్తామని ఎలాంటి వివక్ష ఉండబోదన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఇపుడు గుజరాత్‌లో ఒక్కటిఅయ్యాయని, ఆప్‌ను ఓడించే లక్ష్యంతోనే పనిచేస్తున్నాయన్నారు. గుజరాత్‌లో బిజెపి ఆప్ ఓట్లను సంగ్రహించేందుకు కాంగ్రెస్‌పార్టీకి బాధ్యతలు అప్పగించిందన్నారు. ఇంటెలిజెన్స్ నివేదికలు వచ్చిన తర్వాతనుంచే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వణుకు ప్రారంభం అయిందని, రెండు పార్టీలు ఒక్కటయ్యాయని, రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నాయన్నారు. 182 మందిసభ్యులున్న గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీకి ఈసారి పదిస్థానాలకు మించి రావన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ బిజెపిజేబులోని మనుషులేనన్నారు. అవసరమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని, మరికొందరిని అలా స్టాకులో పెట్టుకుందని ఎద్దేవాచేసారు. దేశం మొత్తం ఇపుడు ఇదే జరుగుతోందని దుయ్యబట్టారు. ప్రధానిమోడీ ప్రారంభించిన 20వేల కోట్ల ప్రాజెక్టులు కాంట్రాక్టర్లు, మంత్రులకే లాభం చేకూరుతుందని, ప్రజలకు కానేకాదని అన్నారు. ప్రజలకు మంచి విద్య, ఉపాధి, విద్యుత్ వ్యయంలో తగ్గింపు, సురక్షిత మంచినీరు, ద్రవ్యోల్బణంనుంచి ఊరట కలిగించాలని కోరుతున్నారని, ఢిల్లీ పంజాబ్‌లలో మేం చేసి చూపించామని, గుజరాత్‌లో కూడా చేపట్టిన విజయం సాధిస్తామన్నారు.

## ఇరాన్ హిజబ్ నిరసనల్లో ఇప్పటివరకూ 92 మందిమృతి

**టెహ్రాన్,అక్టోబరు 2:** మెహసా ఆమిని మృతిసంఘటనను పురస్కరించుకుని ఇరాన్‌దేశవ్యాప్తంగా ఎగిసిపడిన నిరసనల్లో ఇప్పటివరకూ 92 మంది చనిపోయారు. ఇరాన్ నైతికత పోలీసులు అరెస్టుచేసిన మహసా అమినిని దారుణంగా హింసించడంతో ఆమె చనిపోయింది. నార్వే కేంద్రంగాపనిచేస్తున్న ఇరాన్ మానవహక్కుల ఎన్‌జిఒ ఆదివారం మొత్తం 92 మంది చనిపోయారని ప్రకటించింది. ఇరాన్‌ప్రభుత్వ అకృత్యాలపై అంతర్జాతీయ సమాజం విచారణచేయాల్సిన అవసరం ఎంతో ఉందని సంస్థ డైరెక్టర్ మహమూద్ అమిరి మోఘద్దమ్ వెల్లడించారు. అంతకుముందు 83 మంది చనిపోయారని, రానురాను నిరసనలు మరింత ఉధృతం అవుతుండటంతో అణిచివేత కార్యాచరణలో పోలీసులు చేపట్టిన దమన కాండలో 92 మంది ఇప్పటివరకూ చనిపోయినట్లు మహమూద్ అమిరి తెలిపారు. హిజబ్ నిబంధనల ప్రకారం వదులుగా ఉన్న దుస్తులు ధరించి పూర్తిగా శిరస్సును కూడా కప్పి వేసుకోవాలని ఆవిధమైన వస్త్రధారణమాత్రమే అనుమతిస్తామని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై ఇరాన్‌మహిళలనుంచి తీవ్రస్థాయి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. మోహసా అమిని మృతితో ఇపుడు ఈనిరసనలు దేశవ్యాప్తంగా ఎగిసిపడుతున్నాయి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## హనుమంతునిపై 'వేంకటాద్రిరాముడు'

**తిరుమల,అక్టోబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** అంజనాద్రీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఆదివారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజ నేయుడిపై వేంకటాద్రిరాముడుగా దర్శనమిచ్చాడు.ఏడుకొండల్లో అంగరంగవైభ వంగా జరుగుతున్న సాలకట్లబ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఆదివారం ఉదయం మలయప్పస్వామి విశేషఅలంకారభూషితుడై వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. ఇక్కడ వేద మంత్రోచ్చరణల నడుమ స్వామివారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. భక్తులు ఆదపమొక్కులవాడా..గోవిందా..వేంకట రమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు.

**భగవంతుని వాహనంమోసిన సిజెఐ లలిత్:** దేశఅత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి అయినా భగవంతుని చెంత సేవకుడిగానే జస్టిస్ యుయు లలిత్ దంపతులు భక్తితో హనుమంతవాహనాన్ని భుజాలపైమోశారు. దైవంముందు సేవకులుగా అనందపరవశుల య్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్‌దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర దంపతులు, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు,బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,నందకుమార్,ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు,డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు,పేష్కార్ శ్రీహరి,విజిఒ బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## ఉభయదేవేరులతో స్వర్ణరథంపై శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడు, భక్తులకు కొంగుబంగారంగా నిలిచిన ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదివారం సాయంత్రం తనకెంతో ఇష్టమైన స్వర్ణరథంపై ఉభయదేవేరులతో కలసి ఊరేగారు.కలియుగవైకుంఠమ్‌లో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు సాయంత్రం బంగారుదేవుడు స్వర్ణాభూషితఅలంకృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యాసమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలుదేరింది. ఈ స్వర్ణరథోత్సవంలో కల్యాణకట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారథి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. స్వర్ణరథంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,నందకుమార్,ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహాకిశోర్, మహిళా భక్తులు పాల్గొన్నారు.



## గజవాహనంపై గోవిందుడు దర్శనం

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలదేవుడు ఆదివారం రాత్రి గజవాహనాన్ని అధిరోహించి మాఢవీధుల్లో భక్తులకుదర్శనమిచ్చాడు. శ్రీవారి సాలకట్లబ్రహ్మోత్సవాలలో ఆదివారం రాత్రి గజవాహనంపై గజరాజరక్షకుడు అభయమిచ్చాడు. రాజులకు విజయచిహ్నంగా గజాలపై యుద్ధాలకు వెళతారు. అంతటి శక్తివంతమైన గజాన్ని దేవదేవుడు వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు దర్శనమివ్వడం శుభకరం. రాత్రి 7గంటలకు అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనం బయలుదేరింది. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవిసుబ్బారెడ్డి దంపతులు,ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## 62.33 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ కేసులు
## 65.50 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదివారంనాటికి కరోనా కేసులు 62.33 కోట్లకుపైగా నమోదుకాగా 65.50 లక్షలమంది చనిపోయారు. మరో 39,485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.32కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.77 కోట్లమందికికరోనాసోకి 19.21 లక్షలమంది చనిపోయారు. మరో 9324 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.64 కోట్లమందికి కరోనాసోకి 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 8091 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 11.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19కోట్లమందికికరోనాసోకితే వారిలో 14.80లక్షలమంది మృతిచెందారు. మరో 10,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.42 కోట్లకుపైగా నమోదు కాగా మరో 43.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 64.11కోట్లకుపైగాబాధితులుంటేవారిలో 13.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,03,633 మంది ఇప్పటికీ వైరస్‌తో ఉన్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం కరోనాబాధితులు 1.26 కోట్లకుపైగా ఉంటే వారిలో 2,57,633 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా మరో 4.02 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లమందికి కరోనాసోకి 20,973 మందిచనిపోయారు.రికవరీలు 1.22కోట్లకు పైగా ఉన్నాయి. మరో 1.36లక్షల మంది ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లోనే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈ దేశాలనుంచి నివేదికలు వెళ్లాయి.



# విశాఖలో భీమ జ్యుయెలరీ

## సినీనటి నిక్కీ గల్రానిచే ప్రారంభం

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 2, ప్రభాతవార్త:** బంగారం, వజ్రాలు కొనాలనుకునేవారికి శుభవార్త ప్రముఖ ఆభరణాల సంస్థ భీమ జ్యూయలరీ స్టోర్ తన సరికొత్త షోరూంను ఆదివారం విశాఖలో ప్రారంభించారు. ఆశీలమెట్ట సంపత్ వినాయక గుడి రోడ్డు వేమనమందిరం దరి లాంఛనంగా ప్రారం భించింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనా కార్యక్రమం సినీనటి నిక్కీ గల్రాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నేపధ్యంలో ముఖ్యఅతిధులు మాట్లాడుతూ భీమ గ్రూప్ దక్షిణ భారతదేశం, యు.ఎ.ఐ లలో 50 వరకు షోరూమ్‌లను కలిగివుందన్నారు. బెంగళూరు, మంగుళూరు, ఉడిపి, హాసన్ షిమోగ, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, మధురై, అడోర్, మర్తనదం, అతింగల్, సేలం, కాసరాగాడ పోతిన్‌కోడ్, తిరున్‌వెల్లి, పతనమ్‌తిట్ట, విజయవాడల్లో స్టోర్స్ ఉన్నాయన్నారు. వివిధ ప్రాంతాలు, తరాల అభిరుచులకు అనుగుణంగా ఆధునిక ట్రెండ్స్ ప్రకారం, భీమ తమ ఆభరణం స్వచ్ఛత యొక్క ఉన్నత ప్రమాణాలైన 916 హాల్ మార్క్‌ను కలిగి ఉంటుందన్నారు. చైన్స్, గాజులు, ఆభరణాలు, డిజైనర్‌వేర్, వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలను నిష్కలంకమైన పనితనంతో సమకాలిన, సాంప్రదాయ డిజైన్స్‌ను భీమ అందిస్తుందన్నారు. మా ఖాతాదారుల జీవితంలోని ప్రతి దశలోనూ పాపాయి కడియాల నుంచి మంగళకరమైన మంగళ సూత్రం వరకు భీమ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని డాక్టర్ బి.గోవిందన్ తెలిపారు. వివిధ ప్రాంతాల అభిరుచులకు అనుగుణంగా ట్రెండ్స్ ప్రకారం భీమ తన ఆభరణాలను స్థిరంగా రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు సంస్థ ప్రతినిధులు గాయిత్రి సుహాస్, ఎంఎస్ సుహాస్, దీపా కపూర్, సుదీర్ కపూర్, ఆర్తీ గురురాజ్, గురురాజ్, జయ, శివన మేనేజర్ కృష్ణభాస్కర్, వివిధ సంస్థల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు కేంద్రానివి: స్టిక్కర్లు వైఎస్సార్సీపి

## జనం గమనిస్తున్నారు: ప్రజాపోరు ముగింపు సభలో సిఎం రమేష్

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మూడేళ్లుగా అంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ కట్టుబడి పని చేస్తున్నారని అయితే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తాము అందిస్తున్న పథకాలకు తమ స్టిక్కర్లు అంటించుకుంటూ ఫోజులు కొడుతూ తామే అభివృద్ధి చేస్తున్నామని బజా బజాన దారుణమని రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ అన్నారు. రాష్ట్రంలో 14రోజుల పాటు నిర్వహించిన 'ప్రజాపోరు' కార్యక్రమాలు ఆదివారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండం వాంపల్లిలో ముగించారు. ఈ మేరకు రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ భారి ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సభకు ముఖ్యఅతిధిగారాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రదాని నరేంద్రమోదీ సుపరిపాలనలో అంధ్ర రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వాటిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలన్ని తామేఅమలుచేస్తున్నట్లు ప్రజల్ని మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర నుంచి రాష్ట్రాభివృద్ధికి నిధులు అందిస్తున్నా తమ పబ్బం గడుపుకొనుటకు తామే అందిస్తున్నట్లు కలరింగ్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం అందిస్తున్న ఉచిత బియ్యంను కూడా నిలిపివేసి పేదల కడుపు కొట్టి అక్రమంగా



బహిరంగ సభలోమాట్లాడుతున్న సిఎం రమేష్

సంపాదనలతో వారి జేబులు నింపుకకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఈ ముఖ్యమంత్రి చేసిందేమి లేదన్నారు. అలాగే ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కి నేడు ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. నవరత్నాల పేరుతో పథకాలంటూ పేదలకుపది రూపాయలు అందిస్తూ మద్యం ద్వారా వేలు జేబులు నింపుకుంటున్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు దోపిడికి అలవాటు పడి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసులను తమ జేబు రుమాలుగామార్చుకొని ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు తమ బాధ్యతల్నిఎరిగి పరిపాలించాలని కోరారు. పోలీసు అధికారులు రక్షక భటులమనే వాస్తవాన్ని విస్మరించకూడదన్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్న అదికారులు రాబోవు రోజుల్లో తప్పక మూల్యం చెల్లించుకుంటారని విమర్శించారు.

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్ని అక్రమ వ్యాపారాలే:** శ్రీకాళహస్తి నియోజకవర్గం దివ్యక్షేత్రం ఇక్కడ భక్తిభావం చోటు చేసుకుంటుంది. అలాంటి దివ్యక్షేత్రంలో నేడు ఆరాచక పాలన సాగుతుంది. ఇసుక, ఎర్రచందనం అక్రమరవాణా విచ్చల విడిగా సాగుతుందని తనకు ఈ దివ్యక్షేత్రంలో ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. అయితే నేడుపోలీసులను తమ తాబేదార్లుగామార్చుకొని పాలకులు పబ్బం గడుపుకుంటున్నారని కాని వారి ఆగడాలకు చివరి రోజులు వచ్చాయని ధ్వజమెత్తారు. అధికార పార్టీకి తొత్తులుగామారి ప్రతి పక్షాల పై అక్రమకేసులు బనాయిస్తున్న పోలీసులు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని సిఎం రమేష్ విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వైకాపా తగిన గుణపాఠం చెబుతున్నారని కొన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయే పరిస్తితి ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, నియోజకవర్గ బిజెపి నాయకులు కాసరంరమేష్, అబ్బూరి పుల్లయ్యనాయుడు, గాండ్ల శివకుమార్, కుమార్‌నాయుడు, ధర్మయ్య యాదవ్, తిరుపాల్‌నాయుడు, మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, బాలాజి, బొబ్బిలి రెడ్డి, వేదాంకృష్ణయ్య, బొక్కసం యుగందర్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి అధినేత వస్తున్నా మీకోసం పాదయాత్రకు 10యేళ్లు

**మంగళగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 2012లో చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్రకు నేటితో 10ఏళ్ళు పూర్తియిన సందర్భంగా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు అధినేతను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. నాటి పాదయాత్ర విశేషాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల కోరిక మేరకు చంద్రబాబు కేక్ కట్ చేశారు. 2012అక్టోబర్ 2వ తేదీన ప్రారంభమైన వస్తున్నా మీకోసం పాదయాత్ర 208రోజుల పాటు సాగింది. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు 63ఏళ్ళ వయస్సులో చంద్రబాబు నాయుడు 2817కిమీ మేర పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పార్టీనేతలు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, చంద్రదండు ప్రకాష్ నాయుడు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

## రైల్వేలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, ముగిసిన స్వచ్ఛ భారత్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ త్యాగనిరతి వల్లే నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని, డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 153వ జయంతి, స్వచ్ఛత పక్షోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాల ఆదివారం స్థానిక డిఆర్ఎం కార్యాలయ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఎం రమణారెడ్డి ఆంగ్లములోను, అదనపు డిఆర్ఎం మురళీ కృష్ణ హిందీ భాషల్లో, స్వచ్ఛతను నిత్యం పాటిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయించారు. అనంతరం డిఆర్ఎం రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏటా సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ ఆశించిన స్వరాజ్యం, సుపరిపాలనలు అందించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలోరైల్వే అధికారులు శీతల్ బన్సల్, జయశంకర్‌చౌహాన్, డాక్టర్ మురళీ, మోహన్, ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, మల్లికార్జున, వామన మూర్తి, సుదర్శనరెడ్డి, గంగరాజు, ప్రశాంత్ క్రిష్ణసాయి, కిశోర్‌కుమార్, రామస్వామినాయక్, మధుసూధన్‌రావు, ఎస్ఎస్ఈలు శివప్రసాద్‌రెడ్డి, నీలకంఠప్రసాద్, డి.శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, హరికృష్ణ, ఆయా విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది, రైల్వే పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పర్యవరణ పరిరక్షణను పాటిస్తానని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

## రైల్వే సిబ్బందికి 78 రోజుల బోనస్


### ఒక్కో కార్మికుడికి రూ.17,951ల చొప్పున గుంతకల్లు డివిజన్ పరిధిలో నేటి నుంచి పంపిణీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బందికి 2021-22 ఆర్థిక సంవత్సరానికిగాను రైల్వే శాఖ 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్ మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడు రూ.17వేల 951ల బోనస్‌ను పొందనున్నట్లు వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో బోనస్ ప్రక్రియను పూర్తి చేసిన డివిజన్‌గా గుంతకల్లు రైల్వే డివిజన్‌రికార్డు నమోదు చేసింది. డివిజన్ పరిధిలో మొత్తం 151 బిల్ యూనిట్‌లలో పనిచేస్తున్న 13వేల305 మందిసిబ్బందికి సంబంధించి, రూ.23 కోట్ల02లక్షల52వేల750 రూపాయల బోనస్‌ను, సెలవు దినమైన ఆదివారం కూడా పర్సనల్, అకౌంట్స్ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబులుతమ తమతమ కార్యాలయాల్లోనేఉండి, స్వయంగా పర్యవేక్షిస్తు కేవలం ఆరు గంటల స్వల్పకాల వ్యవధిలో బోనస్ బిల్లులను ఆమోదించి ఇందుకు సంబంధించిన చెక్కులను కార్మికుల బ్యాంకు ఖాతాలుగల బ్యాంకులకు పంపించారు. దీంతోదక్షిణ మధ్య రైల్వే జోన్ పరనిధిలో బోనస్ ప్రక్రియను కేవలం ఆరు గటల స్వల్ప కాల వ్యవధిలో పూర్తి చేసిన తొలి డివిజన్‌గా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే గుంతకల్లు రైల్వే డివిజన్ రికార్డు నెలకొల్పింది. రైల్వే సిబ్బంది సోమవారం నుంచి తమ తమ ఖాతాలున్న బ్యాంకుల ద్వారా తమ బోనస్‌ను పొందునట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## లారీ ఆటో ఢీ: ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు

**మాడ్గుల,అక్టోబరు 2, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని నాగర్జునాసాగర్ ప్రదాన రహదారిపై ఆగివున్న లారీని ఆటో డీ కొని ఒకరు మృతి చెం దారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సిఐ కృష్ణ మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కూబ్య తాండ పంచాయితీ పరిధిలోని మాన్య తాండాకు చెందిన నేనావత్ లాలూ, మంజులలు హైదరాబాదులో కూలి పని చేస్తూ జివనం సాగించేవారు. దసరా పండగ కోసం తమ సొంత గ్రాయానికి వస్తుండగా కొలుకులపల్లి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మంజుల (28)మృతి చెందింది. లాలూనాయక్‌ను చికిత్సకోసం హెదరాబాద్‌కు తరలించారు. మంజుల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కృష్ణమోహన్ తెలిపారు.





వేదాద్రిలో గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వం అమలుచేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

## పేదరికం ఏ ఒక్కరి చదువుకు ముగింపు కాకూడదు

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదని, విద్యకు, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వటంలేదని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నరు. గ్రామంలోని ఎంబిబిఎస్, ఎండి విద్యార్థి భూక్యా సునీల్ చదువు నిమిత్తం జగనన్న విద్యాదీవెన ద్దారా రూ.17.25 లక్షలుమంజూరుకాగా అలాగే ఇతర సంక్షేమ పథకాల ద్వారా రూ.2.53 లక్షలు మొత్తం రూ.19.80 లక్షలను వీరికుటుంబం లబ్ధిపొందినట్లు ఉదయభాను వెల్లడించారు. అమ్మఒడి, విద్యాదీవెన విద్యారంగంలో అమలవుతున్న విశిష్ట పథకాలన్నారు. విద్యార్థులకు ఈప్రభుత్వం చేదోడుగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామస్థాయి వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



రాంకో సిమెంట్స్‌ను సందర్శించి, ఇంటర్‌షిప్‌లో వాగ్దేవి మహిళా కళాశాల బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థినులు.

## రాంకో సిమెంట్స్‌లో వాగ్దేవి ఇంటర్న్‌షిప్

**జగ్గయ్యపేట,అక్టోబర్ 2ప్రభాతవార్త :** ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు పట్టణమైన ఎన్‌టిఆర్ జిలా జగ్గయ్యపేట ప్రాంతంలోని రాంకో సిమెంట్స్‌లో వాగ్దేవి మహిళా కళాశాల విద్యార్థినులు డిగ్రీ నూతన విధానంలో భాగంగా శనివారం ఇంటర్‌షిప్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో నూతన విద్యా విధానాన్ని నిర్దేశిస్తూ జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా ఈవిద్యాసంవత్సరం నుండి ఏపి ఎస్‌సిహెచ్ఇ కృష్ణా విశ్వవిద్యాలయం వారు డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు ఎనిమిది వారాలు ఇంటర్‌షిప్‌ను సమీపంలోని పారిశ్రామిక సంస్థల్లో చెయ్యాలని సూచనలు జారీచేశారు. వాగ్దేవి కళాశాల బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థినులు ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీని సందర్శించి ఎంసిఎల్ హెచ్‌ఆర్ సాయి ద్వారా ఉత్పత్తి, క్వాలిటీ కంట్రోల్, రీసైక్లింగ్, తదితర విధానాలగురించి తెలుసు కున్నారు. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరిత, సీనియర్ అధ్యాపకులు అబ్బాస్ అలీ, కంప్యూటర్ అధ్యాపకులు లింగరాజు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లల్లో అరకొర కాస్మొటిక్స్

> **తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు**
> **ఇప్పటికీ 14 యేళ్ల క్రితం చార్జీలే దిక్కు**
> **అమలుకాని సౌందర్య సాధనాల కిట్**

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** క్రాప్ వేయించుకోలేక, తలకు రాసుకు నేందుకు నూనె లేక, స్నానం చేసేందుకు సబ్బు లేక, పళ్ల తోముకునేందుకు పేస్ట్ లేక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. చింపిరి జుట్టు, అపరిశుభ్రతతో విద్యార్థులు కొట్టుమిట్టాడు తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు అయినా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇచ్చే కాస్మొటిక్ చార్జీలు మాత్రం పెరగ లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 14 ఏళ్ల క్రితం పెంచిన చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారు.

ప్రతీ ఏటా కాస్మొటిక్ రేట్లు, ముఖ్యంగా కరోనా తరువాత భారీగా వాటి ధరలు పెరిగాయి. అయితే ఇందుకు అనుగుణంగా సంక్షేమ హాస్టళల్లో ఇచ్చే కాస్మొటిక్ చార్జీలను పెంచకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో గత ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే కాస్మొటిక్ చార్జీలకు బదులుగా కాస్మొటిక్ కిట్లు అందించాలని గతంలో మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అయితే ఈ ప్రతిపాదనలు అటకెక్కాయి. కాస్మొటిక్ కిట్లు ఇవ్వకపోయినా, కనీసం కాస్మొటిక్ చార్జీలను అయినా పెంచుతారని ఆశించిన విద్యార్థులకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. చివరి సారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 సంవత్సరంలో కాస్మొటిక్ చార్జీలను అప్పటి ప్రభుత్వం పెంచింది. ఓ వైపు ధరలు భారీగా పెరిగినా అప్పటి నుండి వీటిని సవరించ లేదు. ప్రస్తుతం బాలికలకు నెలకు 75 రూపాయలు, బాలురకు 50 రూపాయలను ఇస్తున్నారు. అది కూడా మూడు, నాలుగు నెలలకు ఒకసారి ఇస్తుండటంతో పెరిగిన ధరలతో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

ప్రస్తుత ధరలకు అనుగుణంగా విద్యార్థినులకు నెలకు కనీసం 450 రూపాయల నుండి 500 రూపాయలు, బాలురకు నెలకు 300 రూపాయల నుండి 350 రూపాయల వరకూ కాస్మొటిక్ చార్జీల కింద చెల్లించాల్సిన అవసరం ఉందని సంక్షేమ శాఖలకు చెందిన అధికారులే చెబుతున్నారు. అరకొర చార్జీలతో స్నానం సబ్బులు, దుస్తుల సోపులు, టూత్ పేస్టు, బ్రెషలు వంటి వాటిని కొనలేని పరిస్థితి ఉందని అంటున్నారు ఇక కొబ్బరి నూనె, టాల్కం పౌడర్లు, షాంపూలు, బాలికలకు శానిటరీ నాప్కిన్లు, బాలురకు ప్రతీ నెలా క్షవరం వంటి వాటి ఖర్చులకు ఈ సొమ్ము సరిపోవడం లేదు. క్షవరం చేయడానికే 100 రూపాయలకు పైగా తీసుకుంటున్నారు. మరోపక్క కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడంతో శానిటరీ నాప్కిన్లు కొనలేక తరగతులకు హాజరు కాలేక డుమ్మా కొట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని బాలికలు వాపోతున్నారు.

## డబుల్‌బెడ్ ఇళ్ల పేరిట 150 మందికి బురిడీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** డబుల్ బెడ్ ఇళ్లు ఇప్పిస్తామని 150 మందిని మోసం చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం ఏజీ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మియాపూర్ న్యూహాఫీజ్‌పేట్, ప్రేమ్‌నగర్‌కు చెందిన పండరి బాలరాజు(29), మీర్‌పేట్ వరలక్ష్మీనగర్‌కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ పావని రాజు(47)తో కలిసి డబల్‌బెడ్ రూమ్‌లు ఇప్పిస్తామని సుమారు 150మంది వద్ద డబ్బులు వసూలు చేశారు. డబల్‌బెడ్‌రూమ్‌కు రూ.70వేల నుంచి లక్ష రూపాయలు, వ్యక్తిగత ఇంటి గురించి లక్ష రూపాయల నుంచి రూ.1.50 లక్షల వరకు వసూలు చేశారు. వీరు హౌసింగ్ సొసైటీ ఉద్యోగి అయినా ఆనంద్‌కిషోర్‌తో కలిసి మోసానికి పాల్పడ్డారు. పలు బస్తీలకు చెందిన వారిని టార్గెట్ చేసి వారిని నమ్మబలికి ఈ ముగ్గురు మోసానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చాలా రోజుల నుంచిడబల్‌బెడ్ రూమ్ కానీ, వ్యక్తిగత ఇల్లు కానీ ఇచ్చే విషయంలో ఎటువంటి ప్రయోజనం కనిపించలేదు.

## కంచి పీఠాధిపతుల సమక్షంలో గోపూజచేసిన టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎం ఎల్ఏ శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) పెద్దాపురం లలిత బ్రాండ్ రైస్ వారి ఆహ్వా నంతో ఆదివారం కంచి శంకరపీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి సమక్షంలో గోపూజ నిర్వహించారు.

అనంతరం స్వామివారి ఆశీస్సు లు స్వీకరించారు. మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాంసుబ్బారావు, వ్యాపార ప్రము ఖులు శ్రీరాం రామ్మూర్తి, పెనుగొండ సతీష్, పెనుగొండ రాజీవ్, శ్రీరాం కృష్ణ పవన్, శ్రీడ్రెసెస్ నాగేశ్వరరావు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్న వేళ శ్రీస్వామివారి కరుణా కటాక్షాలు లభించటంపట్ల రాజగోపాల్‌స్వామివారికి కృతజ్ఞతాపూర్వక నమస్సులు సమర్పించారు.



కంచి శంకరపీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి సమక్షంలో గోపూజ చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

# దసరా పర్వదినం తర్వాత ప్రచారం ఉధృతం

## మునుగోడులో జాతీయ పార్టీ తరుపునే పోటీ

## సర్వేలన్నీ టిఆర్ఎస్‌కే అనుకూలం: తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** దసరా తర్వాత మునుగోడు ప్రచారాన్ని ఉధృతం చేయాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మంత్రి జగదీశ్ రెడ్డితో సమావేశమయ్యారు. ఏ క్షణమైనా మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ రావచ్చని సిఎం కెసిఆర్ చెప్పారు. సర్వేలన్నీ టిఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు కోరారు. టిఆర్ఎస్ పేరు మార్చుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే జాతీయ పార్టీ తరఫున అభ్యర్థిని మునుగోడు ఎన్నిక బరిలోకి దింపుతామని చెప్పారు. ఈసారి మునుగోడు బరిలో మూడు జాతీయ పార్టీలు ఉంటాయని వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో అన్ని వర్గాలు టిఆర్ ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతిపితకు ఘన నివాళులు అర్పించిన మంత్రులు

## వివిఐపిలు, విద్యార్థులు లేక బోసిపోయిన బాపూఘాట్

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 2, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, ప్రశాంత్‌రెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కేశవరావ్ పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం మంత్రులు బాపూఘాట్‌కు వచ్చి నివాళులు అర్పించారు. గాంధేయవాదులు, టిఆర్ఎస్ నాయకులు మహాత్మాగాంధీ అమర్‌హై అంటు పెద్దపెట్టున నినాదాలు చేశారు. బాపూఘాట్ మైదానంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి కూడా పుష్పాలతో నివాళులు అర్పించారు. సిఎం, గవర్నర్ రాకపోవడంతో ఈసారి బాపూఘాట్ కళతప్పి కనిపించింది. బాపూఘాట్ నిర్మించిన తరువాత తొలిసారిగా ఇలా వివిఐపిలు లేకుండా గాంధీజయంతి వేడుకలు జరుపు కోవడం బాధగా ఉందని పలువురు గాంధేయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతిపిత గాంధీ జయంతి వచ్చిందంటే బాపూఘాట్‌లో పండగ వాతావరణం ఉండేదని, ఈసారి ఆ కళనే కనిపించలేదని పేర్కొన్నారు. సెలువులు ఉండడం వలన విద్యార్థులు కూడా రాకపోవడంతో ప్రాం గణమంతా బోసిపోయి కనిపించింది. ప్రముఖులెవరూ బాపూఘాట్‌కు రావడం లేదని తెలియడంతో పోలీసు బందోబస్తు కూడా అంతంతమాత్రంగానే నిర్వహించారు. బాపూఘాట్‌లో ఏర్పాట్లు ఘనంగానే చేసినా వివిఐపిలు రాకపోవడంతో సాదాసీదాగా సాగింది. పలువురు స్థానిక నాయకులు, గాంధేయవాదులు, జర్నలిస్టులు బాపూ జీ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఘన నివాళులు అర్పించారు.



### మహాత్ముడి స్ఫూర్తితో ముందుకు సాగాలి : భట్టి విక్రమార్క

**మెహిదీపట్నం:** మహాత్మాగాంధీ ఇచ్చిన శాంతి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో జరిగిన జయంతి వేడుకల్లో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతురావు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ వైస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి. నీరంజన్, మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డితో కలిసి గాంధీ సమాధి, విగ్రహం వద్ద పూలమాళలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ నాయకులు కూరాకుల కృష్ణ, చంటిబాబు స్థానిక నేతలు ఉన్నారు.

# సమసమాజ స్థాపనకు బసవేశ్వరుడి బాటలో పయనిద్దాం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కోకాపేట్‌లో బసవేశ్వర భవనానికి భూమిపూజ

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 2, ప్రభాతవార్త :** సమసమాజ స్థాపన కోసం బస వేశ్వరుడు చూపిన బాటలో పయనిద్దామని వైద్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం గండిపేట్ మండలంలోని కోకాపేట్‌లో ఎకరం భూమిలో రూ.10.కోట్లతో నిర్మిస్తున్న "బసవేశ్వర భవనం"కు మంత్రులు సబితారెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి హరీశ్‌రావు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభ సభా వేదిక వద్దకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన వేలాది మంది లింగాయత్‌లను ఉద్దేశించి హరీష్‌రావ్ ప్రసంగించారు. బసవేశ్వరుడు 12.వ,శతాబ్దంలోనే కుల,మతాలకు అతీతంగా సమానత్వం ఉండాలని, మహిళలకు కూడా సమాన అవకాశాలు దక్కాలని పోరాడారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఓట్ల కోసం లింగాయత్‌లను వాడుకున్నారని, స్వరాష్ట్రం ఏర్పడిన తరువాతనే రూ.కోటి వెచ్చించి బసవేశ్వరుడి విగ్రహంను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని కుల సంఘాలకు సీఏం కేసీఆర్ రాష్ట్రంలోనే అత్యంత విలువైన కోకాపేట్ భూములలో ఆత్మీయ భవనాలు నిర్మించి ఇస్తున్నారని తెలిపారు. అన్ని ప్రాజెక్టులకు దేవతల పేర్లు పెట్టారని, అలాగే సంగారెడ్డి జిల్లాలో 2.లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే ప్రాజెక్టుకు బసవేశ్వరుడి పేరు పెట్టినట్లు ప్రకటించారు. పాఠ్యపుస్తకాలలో ఆ మహాత్ముడి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టడం జరిగిందన్నారు. లండన్ పార్లమెంట్ భవనం వద్ద బసవేశ్వరుడి విగ్రహంను చూసి సంతోషం కలిగిందన్నారు. లింగాయత్‌లను తెలంగాణలో బిసిలుగా గుర్తింపునిచ్చామని, కేంద్రంలో ఓబీసీలుగా గుర్తింపు ఇచ్చేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృషి చేయాలన్నారు. భవన నిర్మాణం పూర్తయిన తరువాత భారీ బసవేశ్వరుడి విగ్రహంను పెట్టి, స్వయంగా సీఏం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకుందామని హరీష్‌రావ్ తెలిపారు. ఈ సందర్భంగా సభా ప్రాంగాణమంతా జై బసవ అంటూ లింగాయత్‌లు పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిలు బిబి.పాటిల్, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, క్రాంతికిరణ్‌లతోపాటు లింగాయత్ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



కోకాపేట్‌లో బసవేశ్వర భవన్ భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు



# ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ 'సద్దుల బతుకమ్మ' శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** రాష్ట్ర పండుగ బతుకమ్మ ఆఖరి రోజు 'సద్దుల బతుకమ్మ' సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటా పాటలతో,పల్లెలు పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావరణాన్ని సంతరించుకున్నాయని అన్నారు. విజయవాలనందించే విజయ దశమిని స్వాగతిస్తూ ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని సిఎం కెసిఆర్ తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి వొక్కరికి అభినందనలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా,ప్రజలంతా సుఖ శాంతులతో జీవించేలా దీవించాలని మరోసారి అమ్మవారిని సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

# తగ్గిన ఆయిల్‌పాం గెలల రేట్లు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆయిల్ ఫాం గెలల రేటు తగ్గింది. ఫ్యాక్టరీలు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల వద్ద నుండి తీసుకునే ఆయిల్ ఫాం గెలలను టన్నుకు 3 వేల రూపాయలు చొప్పున తగ్గించి ఫ్యాక్టరీలు కొనుగోలు చేస్తున్నాయి. సెప్టెంబర్ నెలలో ఆయిల్ పామ్ గెలలు టన్నుకు 16,295 రూపాయల చొప్పున ఫ్యాక్టరీలు కొనుగోలు చేయగా, ఇప్పుడు అందులో 3 వేల రూపాయలు కోత పెట్టి కొనుగోలు చేస్తామని చెబుతున్నాయి. దీంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట్‌లోని పామాయిల్ ఫ్యాక్టరీలో రైతులు శనివారం ఆందోళన చేశారు. మూడు రోజులుగా పడిగాపులు పడుతుంటే కొత్తగా వచ్చే ధరను ఇస్తామని ఫ్యాక్టరీ స్పష్టం చేయడంతో రైతులు ఫ్యాక్టరీ గేట్ వద్ద ట్రాక్టర్లను అడ్డం పెట్టి పాత రేటుకే కొనుగోలు చేయాలని నిరసన తెలిపారు.

# మత్స్య రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఆత్మనిర్భర భారత్ ప్యాకేజీలో భాగంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎంఎంఎస్‌వై) కింద ఐదేళ్ల కాలంలో దేశంలో మత్స్య రంగంలో కేంద్రం 20,050 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెడుతోంది. ఈ నిధులను 2024-25 సంవత్సరం వరకూ తెలంగాణతో సహా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఖర్చు చేయనున్నట్లు కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఈ మొత్తంలో 12,340 కోట్ల రూపాయలను ఆక్వా, మత్స్య రంగంలో పెట్టుబడులు పెడతారు. మరో 7,710 కోట్ల రూపాయలను ఆయా రంగాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం పెట్టుబడిగా వినియోగించనున్నారు. ఈ పథకం వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరం వరకూ దేశంలో అదనంగా మరో 70 లక్షల టన్నుల మత్స్య సంపద పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా మత్స్య రంగం ఎగుమతుల ద్వారా 1.5 లక్షల కోట్ల రూపాయల ఆదాయం సమకూరనుంది. అలాగే మత్స్యకారులకు కలిగే నష్టాలు 25 నుండి 19 శాతానికి తగ్గుతాయి. తద్వారా దేశంలో 55 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని మత్స్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో తగ్గిన పప్పు ధాన్యాల సాగు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో పప్పు ధన్యాల సాగు తగ్గింది. గత ఏడాది కంటే పప్పు ధాన్యాల సాగును పెంచాలని వ్యవసాయ శాఖ పట్టుదలతో ప్రయత్నం చేసినా రైతాంగంలో స్పందన కనిపించ లేదు. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో గత ఏడాది ఇదే సమయంలో సాగైన విస్తీర్ణం కంటే తగ్గింది. వ్యవసాయ అధికారుల నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పప్పు ధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 10,36,198 ఎకరాలు కాగా వానాకాలం పంట సమయం ముగిసిన నాటికి 64 శాతం మేర 6,59,202 ఎకరాల్లో కంది, పెసర, మినుము, ఉలవలు తదితర పప్పు ధాన్యాలను రైతులు సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 9,12,785 ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగయ్యాయి. కాగా ఈ వానాకాలం సీజనులో ఇంత వరకూ కంది 5,62,007 ఎకరాల్లోను, పెసర 66,869 ఎకరాలు, మినుములు 29,578 ఎకరాల్లోను, ఉలవలు 376 ఎకరాల్లో, బొబ్బర్లు, అనుములు 362 ఎకరాల్లో సాగయ్యాయి. గత ఏడాది ఇదే కాలానికి కంది 7,71,217 ఎకరాలు, పెసర 89,139 ఎకరాల్లోను, మినుములు 47,730 ఎకరాల్లోను, బొబ్బర్లు, అనుములు 3,681 ఎకరాల్లో సాగయ్యాయి.

### వైఎస్ఆర్‌టిపి అధికారంలోకి వస్తే.. వంద రోజుల్లో

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం

### పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**మెదక్ అర్బన్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌టీపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల అన్నారు. ఆదివారం మెదక్‌లో వైఎస్. షర్మిల పాదయాత్ర కొన సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీ ఆర్ అధికారంలోకి రాకముందు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కారని, చెరుకు రైతుల పొట్టగొట్టార న్నారు. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆ రోగ్యశ్రీ పథకాన్ని రామాయంపేట పట్ట ణం నుండే ప్రారంభించారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దీంతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందకుండా చేస్తున్నారన్నారు. కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలన్నారు. లబ్ధిదారులందరికీ డుబల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి అందజేయాలన్నారు. వీఆర్‌ఏలు 70 రోజులుగా దీక్ష చేస్తూ ఇప్పటికీ 40 మంది వీఆర్‌ఏలు మృతి చెందినా ముఖ్యమంత్రికి చలనం లేదన్నారు. కేసీఆర్ ప్రభు త్వానికి పోయేకాలం దగ్గర పడిందన్నారు. ఓటు అనే ఆయుధంతో మంచి నేతలను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు వనపర్తి వెంకటేశం, వైఎస్ఆర్‌టీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# చరిత్రను తుడిచేసేందుకు యత్నించారు!

## మంత్రిపై మాజీ ఎమ్మెల్యే మర్రి ధ్వజం

**బేగంపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట డివిజన్ పరిధి లోని ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం ఉన్నచోట చరిత్రను తుడిచి వేసేందుకు అధికార పార్టీ నేతలు యత్నించగా తాము అడ్డుకున్నామని మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి అన్నారు. ఆదివారం గాంధీజయంతి సందర్భంగా ఆయన గాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం ఎంజీ రోడ్డులో దాతల సహకారంతో ఇటలీ నుంచి తెప్పిం చిన పంచలోహ గాంధీవిగ్రహాన్ని ఏర్పాటు చేసారని, దాన్ని దివంగత ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభించారని చెప్పారు. ఆ చారిత్రక ఆనవాళ్లను చెరిపివేసేలా యత్నించారని, ఈ విగ్రహ ప్రాధాన్యత తగ్గించేందుకు కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచించారన్నారు. గాంధీ విగ్రహాన్ని అప్పట్లో అంజయ్య అనే దాత ఏర్పాటు చేసారని చెప్పారు. ఈ విషయాన్ని తాను ముందే పసిగట్టానని, విగ్రహ దాతలు,తాను అడ్డుకోవడంతో ఇక్కడ ఏర్పాటు చేయాలనుకున్న విగ్రహాన్ని గాంధీ ఆస్పత్రి వద్దకు తరలించారని, చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల విషయంలో కూడా కుటిలయత్నాలతో చరిత్రను తిరగ రాయాలని యత్నిస్తున్నారని, ఇవన్ని తాము అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే పార్కును ఆధునీకరించడం కోసం రూ 1.39కోట్లు ఖర్చుచేసారని చెబుతున్నారని, ఇందులో అవినీతి డబ్బు ఎవరికి చేరిందో ముఖ్యమంత్రి చెప్పాలని మర్రి డిమాండ్ చేసారు. కేవలం గ్రీనరీ,ఫ్లోరింగ్, ట్రాన్స్‌ఫార్మర్లకే ఇంత మొత్తం ఖర్చయిందా అని ఆయన ప్రశ్నించారు.



గాంధీవిగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి

### మహాత్ముడికి పూలదండ వేయని స్థానికులు

**ఘట్‌కేసర్ :** గాంధీ జయంతి రోజునే జాతిపితకు అవమానం జరిగింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ గాంధీనగర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి కనీసం పూలదండ కూడా వేయకపోవడం గమనార్హం. దేశవ్యాప్తంగా మహాత్మాగాంధీని ఘనంగా జరుపుకుంటుండగా ఇక్కడ మాత్రం విగ్రహాన్ని మరిచిపోయారు. గాంధీ యూత్ సభ్యులు 2014 అక్టోబర్ 2వ తేదీన గాంధీనగర్‌లో మహాత్ముని విగ్రహం ఏర్పాటు చేయగా అప ్పటి మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గాంధీనగర్ పేరుతో ఉన్న కాలనీలో ఉన్న విగ్రహాన్ని కూడా గౌరవించలేని స్థితిలో స్థానికులు ఉన్నారు. ఆదివారం సాయంత్రం మున్సిపల్ బిజెపి నాయకులు విగ్రహాన్ని గమనించి పాతమాలను తీసేసి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు జాతిపిత జయంతి రోజున గాంధీ విగ్రహానికి పూలదండ వేయకుండా అగౌరపరిచారని పేర్కొన్నారు.

### తల్లీకొడుకుల ఆత్మహత్య కేసు విషయంలో..

# మున్సిపల్ చైర్మన్ ఇంటిపై దాడిచేసిన వారికి నోటీసులు

**రామాయంపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన తల్లీ కొడుకుల ఆత్మహత్య కేసు మళ్లీ రామాయంపేటలో చర్చనీయంశమైంది. రామా యంపేటకు చెందిన గంగం సంతోష్, అతని తల్లి పద్మ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జిలో గత ఏప్రిల్ 16న ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. రామాయంపేట వాస్తవ్యులు, అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది ప్రజా ప్రతినిధుల వేధింపుల వల్లే తాము ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తల్లీకొడుకులు సూసైడ్‌నోట్‌లో రాసారు. తాజాగా పోలీసుల నోటీసులతో తల్లీకొడుకుల ఆత్మహత్య కేసు గురించి ప్రజలు మళ్లీ చర్చించుకుంటున్నారు. ఇకపోతే తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. గత ఏప్రిల్ 16న మున్సిపల్ చైర్మన్ ఇంటిపై దాడి జరగగా, అప్పుడే ఆయన తమకు ఫిర్యాదు చేశా రని, నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజేష్ మీడియాకు తెలిపారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి, దాదాపు 30 మందికి నోటీసులను అందజేశామని ఆయన తెలిపారు. నోటీసులు అందుకున్న వారందరూ తప్పనిసరిగా మూడు రోజుల్లోగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నోటీసులు అందుకున్న వారు హాజరుకాకపోయినా, వివరణ ఇవ్వకపోయినా వివిధ సెక్షన్ల కింద వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు. తమ విచారణకు వారందరూ సహకరించాలని, లేదా జైలుకు వెళ్తారని తెలిపారు.

### కాంగ్రెస్, బిజెపితోపాటు 30 మందికి నోటీసులు

తల్లీకొడుకుల ఆత్మహత్య అనంతరం రామాయంపేటలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఇంటిపై దాడిచేసిన సంఘటనలో పోలీసులు బిజెపి, కాంగ్రెస్ నాయ కులతోపాటు 30 మందిపై కేసు నమోదు చేసి నోటీసులు అందజేస్తున్నారు. ఈ దాడి ఘటనతో సంబంధం లేనివారికి కూడా నోటీసులు అందాయని, పోలీసులు తమకు నోటీసు ఇవ్వడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సం ఘటన జరిగిన ఆరు నెలల తర్వాత మళ్లీ తల్లీకొడుకుల ఆత్మహత్య కేసు తెరపైకి రావడంతో రామాయంపేటలో ఎక్కడ చూసినా పోలీసుల నోటీసుల గురించే చర్చించుకుంటున్నారు.

# 10 కిలోల గంజాయి పట్టివేత

## నలుగురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్ (దుండిగల్), అక్టోబరు 2, ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న నలుగురిని దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద 10కిలోల గంజాయి, కారు, మొబైల్స్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపిలోని విశాఖపట్నం గాజువాక ప్రాంతానికి చెందిన కొండూరు రోహిత్‌రెడ్డి(22)కి మిత్రుల ద్వారా నగరంలోని యూసఫ్‌గూడకు చెందిన దాసరి వెంకటేష్(24), మియాపూర్ ప్రాంతానికి చెందిన గుంజి భరత్‌చంద్ర(23), ఓల్డ్‌బోయిన్‌పల్లికి చెందిన జోగ ఫాల్గుణ(25)లు పరిచయమయ్యారు. వ్యసనాలకు అలవాటు పడిన వీరికి అడ్డదారిలో డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాన్ని ఎంచుకున్నారు. రోహిత్‌రెడ్డికి పరిచయస్తులైన వైజాగ్ పరిసర ప్రాంతానికి చెందిన కొందరి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి గుట్టుచప్పుడు కాకుండా నగరానికి తీసుకవచ్చి విక్రయిస్తుండేవారు. ప్రధానంగా శివారులోని కళాశాల విద్యార్థులే వీరి లక్ష్యం. కాగా శనివారం రాత్రి దుండిగల్ ఓఆర్ఆర్ రోటరి వన్ దగ్గర రాత్రి 9గంల సమయంలో ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మల్లంపేట నుండి సర్వీసురోడ్డులో కారు(ఎపి28బిఎక్స్3733)లో రోహిత్‌రెడ్డి, వెంకటేశ్, భరత్‌చంద్ర, ఫాల్గుణలు వస్తుండడంతో పోలీసులు అడ్డగించారు. వాహనం ధృవపత్రాలు, వారి వివరాలు అడుగగా నలుగురు పొంతన లేని సమాధానాలు తెలపడంతో అనుమానం వచ్చిన ఎస్సై కారులో తనిఖీలు చేయగా కారు డిక్కీలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద 10కిలోల గంజాయి, కారు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# తెలంగాణలో విస్తరిస్తున్న లంపీ స్కీన్

## 22 జిల్లాల్లో కన్పిస్తున్న వైరస్ ప్రభావం


**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** వివిధ రాష్ట్రాలను బెంబేలెత్తిస్తున్న లంపీ స్కిన్ వైరస్ తాజాగా తెలంగాణలో వేగంగా విస్తరిస్తోంది. రాష్ట్రంలోని 22 జిల్లాలకు చెందిన 255 గ్రామాల్లో పశువులకు లంపీ స్కిన్ వైరస్ ప్రభావం కన్పిస్తుండడంతో వాటి యజమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పశు సంవర్థక శాఖ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందుకుగాను ప్రభుత్వం 15 కోట్ల రూపాయల మంజూరుకు అనుమతినిచ్చింది. ఇందులో ఇప్పటికే 3 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా లంపీ స్కిన్ వైరస్ తెలంగాణతో పాటు, దేశంలోని 15 రాష్ట్రాలకు వ్యాపించింది. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, జమ్ము కశ్మీర్ రాష్ట్రాల్లో ఈ వ్యాధి సాధారణ స్థాయిలో ఉంది. అలాగే ఈ వైరస్‌కు సంబంధించి కొన్ని అరుదైన కేసులు ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులలో కూడా నమోదయ్యాయి. దేశ వ్యాప్తంగా లంపీ వైరస్ కారణంగా ఆయా రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ మొత్తం 19 లక్షల పశువులకు లంపీ స్కిన్ వైరస్ వ్యాపించింది. వీటిలో 80,500 పశువులు మృతి చెందినట్లు కేంద్ర పశుసంవర్థక మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. తాజాగా లంపీ స్కిన్ వైరస్ వ్యాధి సోకిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా చేరింది. మరోపక్క దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో లంపీ స్కిన్ ప్రబలుతుండడంతో కేంద్రం ఆయా రాష్ట్రాలతో పాటుగా, వాటి పొరుగున ఉన్న రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించినా కొన్ని రాష్ట్రాలు కేంద్ర ఆదేశాలను ఖాతరు చేయలేదు. దీంతో లంపీ వైరస్ మరికొన్ని రాష్ట్రాలకు విస్తరించాయని కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

# తెలంగాణలో ఇప్పటికీ శాంతి లేదు!

## ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది యువకులు ప్రాణత్యాగం

## న్యాయస్థానం అనుమతితో సభ నిర్వహించుకున్నాం: కెఎ పాల్

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటికీ ఇప్పటికీ రాష్ట్రంలో శాంతి లేదని,తెలంగాణా కోసం 1200మంది యువకులు ప్రాణత్యాగం చేసారని, ప్రపంచశాంతి దూత కెఎ పాల్ ఆరోపిం చారు.ఆదివారం సికింద్రాబాద్ జింఖానామైదానంలో ప్రపంచశాంతి సభ నిర్వహించారు. ఈ సభలో కే.ఏ.పాల్ మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత పేదలకు మేలు జరుగుతుందని,భావించారని,అయితే ప్రస్తుతం తెలంగాణాలో కుటుంబపాలన సాగుతు ందని ఆయన అన్నారు.తెలంగాణా కోసం పోరాడిన ప్రొఫెసర్ కోదండరాం వంటి వారు జైళ్లకు వెళ్లారని,ఏమి చేయ చేయని వారు అధికారాన్ని అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత పేదలు పేదరికంలోనే మగ్గుతున్నారని, ధనికులు మాత్రం మరింత ధనవంతులయ్యారని అన్నారు. శాంతిలేదని, ఉద్యోగాలు లేవని, తినడానికి సరియైన తిండి దొరకని పరిస్థితులు నేటికీ రాష్ట్రంలో కనిపిస్తున్నాయన్నారు. తాము ప్రపంచశాంతి సభ నిర్వ హించాలనుకుంటే కొన్ని చీకటి శక్తులు అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నాయని, న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారు అనుమతించడంతో సభ నిర్వహించుకున్నామని కే.ఏ.పాల్ వెల్లడించారు.రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందని, రెండు వేల కోట్లతో గుడి కడితే తమ కుటుంబం రక్షించబడుతుందని,కొందరు నమ్ముతున్నారని,డబ్బు మనిషిని కాపాడలేదని ఆయన అన్నారు. సోమవారం అమీర్‌పేటలో గం 1.19నిమిషాలకు ప్రత్యేక ప్రకటన చేయనున్నట్లు కే.ఏ.పాల్ ప్రకటించారు.గం 1.19నుంచి గం 1.30ల వరకు రా ష్ట్ర ప్రజలంతా తన సందేశాన్ని తప్పకుండా వినాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో మార్పు తప్పని సరి కావాలన్నారు.ఈ సందర్భంగా ప్రజా గాయకుడు,యుద్ధనౌక గద్దర్ కు గ్లోబల్ పీస్ అంబాసిడర్ అవార్డు ప్రధానం చేసిన కే.ఏ.పాల్ ఆయన్ను ఘనంగా సత్కరించారు.ఈ అవార్డును గద్దర్‌కు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ సభలో ఇంకా ప్రొఫెసర్ కొదండరామ్,విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్,జ్యోతి,అనువాద కర్త ఫాస్టర్ సువార్తరాజు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఈ సభ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.





# అల్లు రామలింగయ్య చిరస్మరణీయుడు : చిరంజీవి

ప్రముఖ నటుడు, నిర్మాత, స్వాతంత్ర సమయోధుడైన పద్మశ్రీ అల్లు రామలింగ్యగారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అల్లు ఫ్యామిలీ పలు కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గత రాత్రి రిగిన శతజయంతి వేడుకలకి మెగా పవర్‌స్టార్ రామ్‌చర్, ఆయన సతీమణి ఉపాసన, చిరంజీవి సతీమణి సురేఖ (అల్ల రామలింగ్య కుమార్తె), అల్లు అరంఇంద్, అల్లు అర్జున్, అల్లు శిరీష్, అల్లు బీ, సాయిధరమ్ తేజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లు రామలింగయ్యపై రాసిన పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించి, తొలి ప్రతిని మెగాస్టార్ చిరంజీవికి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంయక్యనాయుడు సహా పలువురు ప్రముఖులు సర్వాయ అల్లు రామలింయ్య సినీ రంగానికి చేసిన సేవల గురించి కొనియాడారు.

శతజయంతి వేడుకలో బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ముందుగా మెగాస్టార్ చిరంజీవిగారి గరించి మాట్లాడుతూ, అల్లు రామలింగయ్య గారితో తనకు ఏర్పడిన పరిచయాన్ని లిపారు. అల్లు రామలింగయ్య గారికి బ్రతుకు విలువ, మెతుకు విలువ తెలిసిన వాడు కాబట్టి ఆ కష్టం ఏంటో, ఆ బాద ఏంటో ఆయనకి తెలుసు. అల్లు అరవింద్ లాంటి బిడ్డను కన్నందుకు ఆయన తో ఆనందిస్తారు. ఆయన ఎప్పటికి మన మధ్యలోనే ఉంటారు. అల్లు రామలింగయ్య గారి గరించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజుతలు అన్నారు.

అల్లు అర్జున్ మాట్లాడుతూ..
అల్లు రామలింగయ్యగారికి సినీ పరిశ్రమలో అవకాశం ఇచిచన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు అల్లుడుగా వచ్చిన ఆయన స్థాయిని ఎన్నో రెట్లు పెంచిన చిరంజీవికి ప్రత్యేక కృతజ్ఞతలు. పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంయ్యనాయుడుగారికి, పుస్తకాన్ని రాసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ..ఆయనతో నాకు ఉన్న అనుబంధం ఇంకెవిరితోనూ లేదు. ఆయనకంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. అల్లు రామలింగయ్యగారిని మొదటిసారి చేసిన సమయంలోనే ఆయన తీరును చూసి ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో చాలా మంది ఉండగా ఆయన నావైపే పదే పదే చూస్తూ నన్ను గమనించడం చేసేవారు. ఆ సమయంలో నాకు ఆయన ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కాలేదు కానీ ఆ తర్వాత అర్థమైంది. అల్లు రామలింగయ్య గారు ఒకసారి షూటింగ్ పూర్తి చేసుకొని రైలులో వెళుతున్న నన్ను తన పక్కన కూర్చోబెట్టుకొని మందు తాగుతావా అంటూ నన్ను అడిగాడు. అప్పటికి నాకు అలవాటే లేదండి అని హనుమాన్ భక్తున్ని అంటూ అక్కడి నుంచి వెళ్లాను. అలా నాగరించి పలుసార్లు ఆనకు పాజిటివ్‌గా అనిపించింది. ఆ తర్వాత నా వద్దకు నిర్మాత వచ్చి పెళ్లి ప్రస్తావన తీసుకు వచ్చారు. నేను మాత్రం కెరియర్‌లో ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాను. కనుక ఇప్పుడే పెళ్లి చేసుకోను అని చెప్పేశాను. అయినా డా వినకుండా మెల్లగా మా నాన్నగారి దగ్గరికి వెళ్లి ఇండస్ట్రీలో చిరంజీవి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాడు. అమ్మాయిలు చాలా మంది ఆయన్ని లాక్కొనే ప్రయత్నం చేస్తారు. కనుక ఇప్పుడే పెళ్లి చేస్తే బాగుంటుంది అన్నట్లుగా మా నాన్నగారితో చెప్పడంతో మా నాన్నగారు నన్ను ఒప్పించారు. ఇష్టం లేకుండానే అల్లు రామలింగయ్యగారింటికి పెళ్లి చూపులకు వెళ్ళాము. అక్కడ సురేఖని చూసిన తరువాత నో చెప్పలేక పోయాను. ఇప్పుడిప్పుడే సినిమాలు చేస్తున్నాను, ముందు ముందు మరింత భవిష్యత్తు ఉంటుంది. పెళ్లికి ఎస్ చెప్పాలా నోచెప్పాలా అని సంశయిస్తూ ఉండగా సురేఖని చూసి నో చెప్పలేక ఓకే చెప్పాను, పెళ్ళయింది అంటూ సరదాగా అప్పటి విషయాలను చిరంజీవి గుర్తు చేసుకున్నారు. అల్లు రామలింగయ్యగారిని ఆయనొక నిరంతర విద్యార్థి, చిరస్మరణీయుడు ఆయన మరణించలేదు మన మధ్యే ఉన్నారని కొనియాడారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. అల్లు రామలింగయ్యగారి పుస్తకావిష్కరణలో పాల్గొనడం మనసుకి ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. ఆయన పిల్లలందరికి నా ఆశీర్వచనాలు, ఆయనకు నా నివాళులు. సినిమాలలో ఉన్నత విలువలు, కొన్ని సంప్రదాయాలు నిలబెట్టిన వాళ్లలో అల్లు రామలింగయ్య అగ్రగణ్యుడు. ఏ విధమైన అసభ్యత లేకుండా, కేవలం తన హావభావాలతో నవ్వించగల నటుడు అల్లు రామలింగయ్య అని కొనియాడారు.

ఆ సందర్భంగా మాటల మాత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లు రామలింగయ్యగారి గొప్పతనంను మరియు వారి కుటుంబ సభ్యుల విజయాలను గురించి అద్భుతంగా మాట్లాడి అందరి దృష్టిని ఆకర్షించారు. అల్లు రామలింగయ్యగారి వారసత్వం ఎక్కడివరకు ఉంటుంది అనేది ఊహించడం కూడా వృధా, వారి వారసత్వం ఎక్కడి వరకు ఉంటుందనేది ఊహించడం కూడా వృధా, వారి వారసత్వం రాబోయే తరాలు నిలిచి పోతుందని. రాబోయే తరాలు కూడా ఆయన గొప్పతనాన్ని నిలుపుతాయంటూ త్రివిక్రమ్ శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చిరంజీవిగారి వల్లనే 'గాడ్‌ఫాదర్' చేశా

## గాడ్ ఫాదర్ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సల్మాన్ ఖాన్



భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సలామన్‌ఖాన్ కలిసి నటించిన ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్‌ఫాదర్', మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తున్నారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదల ప్రొడక్షన్స్ సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్‌లపై ఆర్‌బవి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. అక్టోబర్ 5న దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ముంబైలో గ్రాండ్‌గా జరిగింది.

ఈ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. 'గాడ్ ఫాదర్‌లో ఒక బలమైన పాత్ర ఉంది. లూసిఫర్‌లో ఆ పాత్రని చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సకుమారన్ చేశాడు. గాడ్‌ఫాదర్‌లో ఈ పాత్రని సల్మాన్ భాయ్ చేస్తే బావుంటుందని భావించాం. మేము కోరగానే నేను చేయాలని మీరు కోరినట్లయితే మరో ఆలోచన లేకుండా చేస్తాను. మీరు ఇంకేం ఆలోచించకండి. నేను చేస్తాను" అని మాపై ఎంతో ప్రేమ చూపించారు సల్మాన్ భాయ్. సల్మాన్‌భాయ్ ఒకే చేసిన తర్వాత ఈ సినిమా ఆరా మరింత పెరిగింది. షూటింగ్‌లో మాకు ఎంతగానో సహకరించారు. సల్మాన్ భాయ్ గాడ్ ఫాదర్‌లోకి రావడం.. ఈ నిమా తప్పకుండా విజయం సాదీఇస్తుందని చెప్పడానికి తొలిమెట్టు. మాపై ఎంతో ప్రేమ, ఆప్యాయతతో ఈ సినిమా చేశారు. సల్మాన్ భాయ్‌తో కలిసి ఈ సినిమాని లా జోష్ ఫుల్‌గా చేశాను. ఆ జోష్‌ని తెరపై చూస్తారు' అన్నారు.

సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. చిరంజీవిగారు ఈ సినిమా గరించి చెప్పగానే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పాను. సినిమాల పట్ల చిరంజీవిగారికి, మాక్కున్న ప్రేమ దీనికి కారణం. చిరంజీవిగారితో నటించడం మంచి అనుభవం. ఇందులో చాలా కంఒత్త పాత్ర చేశాను. మల్టీ స్టారర్ల యడానికి నెనెప్పుడే సిద్ధంగనే వుంటాను. మల్టీ స్టార్ చిత్రాలు చేయడం పరిశ్రమకు మంచిది. సినిమాలని నార్త్, సౌత్ అనే తేడా లేకుండా ప్రపంచమంతా చూస్తారు. నెంబర్స్ పెరుగుతాయి. గాడ్‌ఫాదర్ నా తొలి తెలుగు సినిమా. ప్రేక్షకులని కచ్చితంగా అలరిస్తుంది" అన్నారు.

సత్యదేవ్ మాట్లాడుతూ.. ఇద్దరు మెగాస్టార్ల చిరంజీవి, సల్మాన్‌ఖాన్ ముందు నిలుచని మాట్లాడడం గొప్ప అనుభూతి. అన్నయ్యగారిపై ప్రేమతో నటుడిని అయా ్యను. అన్నయ్యే ఈ సినిమా కోసం నన్ను ఎంపిక చేశారు. అన్నయ్యకి ఎదురుగా నటించడం పెద్ద సవాల్. సల్మాన్‌కాన్‌గారి రూపంలో మరో సవాల్ వచ్చింది. ఇద్దరు మెగాస్టార్లుకి ఎదురుగా నిలబడే పాత్ర చేసేఅవకాశం వచ్చింది. ఈ అవాకాశాన్ని ఎప్పుడూ ఊహించలేదు. నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను. మోహన్‌రాజా గారు సినిమాని చాలా కూల్‌గా డీల్ చేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. అక్టోబర్ 5న మీ అందిరినీ అలరిస్తుంది" అన్నారు.

దర్శకుడు మోహన్ రాజా మాట్లాడుతూ.. ఇద్దరు మెగా స్టాలర్లని డైరెక్ట్ చేయడం నా కల నెలవేరినట్లయింది. ఈ సినిమా అన్ని వార్గల ప్రేక్షకులని ఆకట్టుకుం టుంది. ఈ సినిమాలో పనిచేసిన అందరికి కృతజ్ఞతలు. నిర్మాతలు ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా ప్రేక్షకులకు గొప్ప థ్రిల్‌ని ఇస్తుంది. సినిమా అందరూ తప్పకుండా థియేటర్లో చూడాలి' అని కోరారు. ఈ వేడుకల్లో నిర్మాతలు ఆర్‌బి చౌదరి, వివన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ది ఘోస్ట్' పక్కా మాస్ సినిమా

## డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు

కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల భారీ అంచనాల యాక్షన్ థ్రిల్లర్ 'ది ఘోస్ట్'. పవర్‌ఫుల్ పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో కనిపించబోతున్నారు నాగుర్జున. సోనాల్ చౌహాన్ కథానాయిక. నారయణ్ దాస్‌నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెకంటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కుర్ రామ్ మోహన్‌రావు, శరత్ మరార్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిసున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం దసరా కనుకగా అక్టోబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో దర్శకుడు ప్రవీణ్ సత్తారు విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.



**'ది ఘోస్ట్' టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఘోస్ట్ అనేది ఊహాతీతమైన పదం. రా, ఇంటిలిజెన్స్ ఫీల్డ్‌లో ఈ పదానికి ఒక పవర్ వుంది. ఘోస్ట్ ప్రొటోకాల్ అని అంటారు. ఇందులో కథానాయకుడి కోడ్ ఘోస్ట్. అండర్ వరల్డ్ అతనికి పెట్టిన పేరు ఘోస్ట్.

నాగార్జున గారిని కలిసి కథ చెప్పడం ఎలా అనిపించింది?

నిర్మాతలు సునీల్, శరత్ మరార్‌లని ముందు కలవడం జరిగింది. ఒక ప్రాజెక్ట్ చర్చ నడుస్తున్నపుడు.. వేరేది చేద్దామని నాగ్ అన్నారు. నాగార్జునగారంటే నా మనసులో ఒక ప్రత్యకమైన ఇమేజ్ వుంది. ఆ రకంగా చూపించాలని కథ రాయడం జరిగింది. నా కెరీర్‌లో హీరోకి కథ రాయడం ఇదే తొలిసారి. ఆయన ఇంటన్సిటీ, స్లయిల్, గ్రేస్ ఉపయోగించుకొని, ఆయన్ని ఎలా చూడాలనుకుంటున్నానో ఆ విధంగా డిజైన్ చేయడం రిగింది. తక్కువగా మాట్లాడి బలమైన యాక్షన్స్‌తో ఇంపాక్ట్ చేపే విధంగా వుంటుంది. చాలా పవర్‌ఫుల్ కార్యకెక్టర్. ప్రతి యాక్షన్ సీన్ వెనుక బలమైన ఎమోషన్ వుంటుంది.

**తొలిసారి హీరో అనుకోని కథ రాశారు కదా? ఎలాంటి సవాళ్ల ఎదురయ్యాయి?**

నిజానికి హీరోకి కథ రాయడం ఈజీ. మనకి ఒక స్పష్టమైన క్లారిటీ, డైరెక్షన్ వచేచస్తుంది. మన బౌండరీలు మనకి తెలిసిపోయినప్పుడు ఆ పరిధిలోనే ఆలోచిస్తాం. నాకు అడిగితే ముందు కథ రాసుకొని తర్వాత అందులో నటులని ఫిట్ చేయడమే కష్టం.

**ది ఘోస్ట్‌లో తమహగనే లాంటి ఆయుధాలు కూడా డిజైన్ చేశారు కదా?**

కథ రాసుకున్నప్పుడు ప్రతి పాత్రకు ఒక బ్యాక్ స్టోరీ రాస్తాం. అలాంటి బ్యాక్ స్టోరీ ఉన్నప్పుడే పాత్రకు బలం చేకూరుతుంది. నాగార్జునగారు ఇందులో 40 ఏళ్ల ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. అయితే ఈ జర్నీలో ఆయన చాలా మిషన్స్‌లో పాలంఒ్గని వుంటారు. అలా తన జర్నీలో జపాన్ వెళ్లినపుడు అక్కడ ఒక వ్తి ఇచ్చే మెటల్ తమహగనే. ది ఘోస్డ్ కంప్లీట ఫిక్షన్ స్టోరీ. 12 యాక్షన్ సీక్వెన్స్‌లు వుంటాయి.

**హీరోయిన్ సోనాల్ చౌహాన్ గరించి?**

సోనాల్ చౌహాన్ చాలా అంకితభావంతో పనిచేసే నటి. మీకు చాలా సమయం ఇచ్చి చాలా హార్డ్‌వర్క్ చేసి బ్రిలియంట్ పెర్‌ఫార్మ్ చేసింది.

**మీ తొలి మూడు చిత్రాలు సొంత ప్రొడక్షన్‌లో చేశారు కదా.. ఇప్పుడు వేరే ప్రొడక్షన్.. ఈ విషయంలో ఎలాంటి తేడాలు.. సవాళ్లు వుంటాయి?**

క్రియేటివ్‌గా ఆలోచిస్తే సొంత ప్రొడక్షన్ నిర్ణయాలు త్వరగా తీసుకోవచ్చు. సొంత ప్రొడక్షన్ చేయడం వలన నిర్మాత కష్టాలు కూడా తెలుసు. ఎంతవరకూ రాజీ పడోలో తెలుసు. అయితే సొంత ప్రొడక్షన్‌లో రిలీజ్ సమయంలో సమస్య వస్తుంది. సినిమాని రిలీజ్ చేయడం అంత తేలిక కాదు. మంచి ప్రొడక్ట్‌ని రెడీ చేసిన తర్వాత దాన్ని జనాల దగ్గరికి తీసుకెళ్ళాలి. ఇది చాలా ముఖ్యం. నా ప్రొడక్షన్‌లో వచ్చిన చిత్రాలకు రిలీజ్ దగ్గర ఇబ్బందిపడ్డా. అయితే వేరే నిర్మాణ సంస్థలో చేస్తున్నప్పుడు కూడా నిర్మాత సెట్‌లో వుంటే బావుంటుంది. నా వరకూ నిర్మాతని ప్రతి రోజు9 సెట్‌కి రమ్మని చెబుతాను. నిర్మాత సెట్‌లో వుంటే పనులు త్వరగా జరుగుతాయి.

**ది ఘోస్ట్ విషయంలో మీరు ఎదుర్కొన్న పెద్ద సవాల్ ఏంటి?**

కొవిడ్ సెకండ్ వేవ్, థర్డ్‌వేవ్ వలన షూటింగ్ షెడ్యూల్ కొంచెం డిస్టర్బ్ అయ్యాయి. దుబాయిలో షూట్ అనుకున్నాం. రెండు రోజుల ముందు క్యాన్సిల్ అయ్యింది. తర్వాత అక్కడికి వెళితే ముందు రెక్కీకి వెళ్లిన యాక్షన్ కొరియోగ్రాఫర్ అందుబాటులోకిరాలేదు. కొత్త వాడితో చేయాల్సి వచ్చింది. కొవిడ నిబంధనలు కారణంగాషూటింగ్ అనుమతులు కూడా కష్టమయ్యాయి.

**ఎక్కువ నార్త్ నటీనటులు వున్నారు కదా?**

పాత్రలకు తగ్గట్టుగనే ఎంపిక చేశాం, నార్త్ అయినప్పటికీ డబ్బింగ్ వారే చెప్పారు.

**ది ఘోస్ట్ ఎలా వుండబోతుంది?**

హై ఎమోషనల్స్ హీరోయిజం వున్న చిత్రమిది. చాలా గూస్‌బంప్స్ మూమెంట్స్ వుంటాయి. విజిల్ వేసే మూమెంట్స్ కూడా వుంటాయి. క్లాస్సగఆ తీసిన పక్కా మాస్ ఫిల్మ్ ఇది. థియేటర్లో ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. సినిమా మంచి విజయం సాధిస్తుం దనే నమ్మకం వుంది.

**ది ఘోస్ట్ విడుదలైన రోజునే చిరంజీవి గాడ్‌ఫాదర్ విడుదలౌతుంది కదా? పోటీ ఎలా వుండవడబోతుందని భావిస్తున్నారు?**

ఇందులో పోటీ లేదు. రెండు భిన్న మైన సినిమాలు. బావున్న ప్రతి సినిమాని ప్రేక్షకులు ఖచ్చితంగా చూస్తారని నమ్ముతాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

వరుణ్‌తేజ్‌తో సినిమా అక్టోబర్ 10 నుండి యుకెలో మొదలౌతుంది. ఒక వెబ్ సిరీస్‌ప్లాన్ కూడా వుంది.

# వినోదంతో కూడిన విభిన్న చిత్రం స్వాతిముత్యం

## నిర్మాత సూర్యదేవర నాగవంశి



ఈ ఏడాది ప్రారంభంలోనే 'డీజే టిల్లు', 'భీమ్లా నాయక్' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తోన్న తాజా చిత్రం'స్వాతి ముత్యం' యువ ప్రతిభను పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశి నిర్మించిన ఈ వినోదభరితమైన కుటుంబ కథా చిత్రంలో గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా నటించారు. లక్ష్మణ్ కె. కృష్ణ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత నాగవంశీ తాజా విలేకర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**స్వాతిముత్యం ఎలా ఉండబోతోంది?**

ఫన్ ఫిల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. థియేటర్ నుంచి నిస్సందేహంగా నవ్వుకుంటూ బయటకు వస్తారు. అద్భుతంగా తీశాం, అవార్డులు వచ్చే సినిమా తీశామని చెప్పను. పండగ రోజు థియేటర్‌కి వస్తేమాత్రం గ్యారంటీగా నవ్వుకునే బయటకు వస్తారు. అయితే ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని పాయింట్‌ని ఇందులో టచ్ చేశాం. ఒక కాంట్రవర్షియల్ టాపిక్‌ని ఫన్ టోన్‌లో చెప్పాం.

**కొత్త డైరెక్టర్‌కి మీరేమైనా సూచనలు చేశారు?**

ఇప్పుడొస్తున్న కొత్త డైరెక్టర్లు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటున్నారు. లక్ష్మణ్ కూడా చాలా కాన్ఫిడెంగ్‌గా తాను అనుకున్నది తీశాడు. మేం చిన్న చిన్న సలహాలు మాత్రమే ఇచ్చాం.

**గాడ్‌ఫాదర్, ఘోస్ట్ సినిమాలతోపాటు విడుదల చేసున్నారు కాన్ఫిడెన్సా? ఓవర్ కాన్ఫిడెన్సా?**

కాన్ఫిడెన్స్, ఓవర్ కాన్ఫిడెన్స్ అలాంటిదేం లేదండి. నేను మొన్న కూడా చెప్పాను. కోవిడ్ తర్వాత ప్రతివారం కనీసం రెండు మూడు సినిమాలు వస్తున్నాయి. పైగా దసరా సీజన్ కాబట్టి రెండు సినిమాలున్నా రిస్క్ తీసుకుంటున్నాం.

**చిరంజీవిగారు మీ సినిమా గరించి కూడా ప్రస్తావిస్తూ అభినందనలు తెలిపారు కదా.. మీరెలా ఫీల్ అయ్యారు?**

అందుకే ఆయన చిరంజీవి అయ్యారు. చిన్న సినిమాలను ఆదరించమని కోరతారు. చిన్న సినిమాలను అభినందిస్తారు. అందుకే ఆయన ఇండస్ట్రీ పెద్ద అయ్యారు.

**ఈ టైటిల్ పెట్టడానికి కారణమేంటి? టైటిల్ పెట్టేముందు బాగా ఆలోచించారా?**

హీరో క్యారెక్టర్ అమాయంకగా ఉంటుంది కాబట్టి స్వాతిముత్యం టైటిల్ సరిగ్గా సరిపోతుందని పెట్టాం. పైగా చిన్న సినిమాకి క్లాసిక్ ఫిలిం టైటిల్ పెడితే మా సినిమా ప్రేక్షకులలోకి త్వరగా వెళ్తుందన్న ఉద్దేశంతో పెట్టాం. అయితే సినిమా చూశాక ఇది యాప్ట్ టైటిల్ అని అందరికి అనిపిస్తుంది.

**స్వాతిముత్యం అంటే అమాయకుడా? పిచ్చోడా?**

పిచ్చోడు కాదు అమాయకుడు. ఈ జనరేష్‌లో ఉండాల్సిన వాడు కాదు. చాలా మంచోడు. శేఖర్ కమ్ములగారి సినిమాల్లో హీరోలా ఉంటాడు.

**కొంతకాంగా ప్రేక్షకులు వైవిధ్యమైన చిత్రాలనే ఆదరిస్తున్నారు? మీ చిత్రం ఆదరణ పొందుతుంది అనుకుంటున్నారా?**

బింబాసార, సీతారామం, కార్తికేయ-2 వేటికవే విభిన్న చాత్రాలు. అన్నీ ఆదరణ పొందాయి. అలాగే ఇటీవల ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు పెద్దగా రాలేదు. డీజే టిల్లు తర్వాత ఇదే అనుకుంటున్నాం. అలా అని కేవలం ఎంటర్‌టైనర్ మాత్రమే కాదు కొత్త కాన్సెప్ట్ కూడా ఉంటుంది.

**వర్షబొల్లమ్మ హీరోయిన్‌గా ఎంపిక చేయడానికి కారణం?**

మిడిల్ క్లాస్ మెలోడీస్‌లో ఆమె నటన చూసి ఎంపిక చేశాం. దీనిలో కూడా ఒక స్మాల్ టౌన్ అమ్మాయి క్యారెక్టర్. ఆ పాత్రకి ఆమె సరిపోతుందని ఎంపిక చేయడం జరిగింది.

**స్వాతి ముత్యం నుంచి ఇంకా సితారలో ప్రయోగాత్మక చిత్రాలు ఆశించ వచ్చా?**

డిజె టిల్లు నుంచే చేశాం కదా? అన్ని రకాల చిత్రాలు చేస్తాం. టిల్లు, వరుడు కావలెను, స్వాతిముత్యం ఇలా చిన్న చిత్రాలతో ప్రయోగాలు చేస్తున్నాం. అలాగే నెక్స్ బాలకృష్ణ, రవితేజ, వైష్ణవ్‌తేజ్, నవీన్ పోలిశెట్టి వంటి హీరోలతో పక్కా కమర్షియల్ సినిమాలు చేస్తున్నాం. అలాగే ఓ కాలేజ్ బ్యాక్‌డ్రాప్ మూవీతో తార్‌గారు బావమరిదిని లాంచ్ చేస్తున్నాం.

**చిరంజీవిగారితో ఎప్పుడు ఉండొచ్చు ప్రాజెక్ట్?**

నేను కూడా చాలా ఎదురు చూస్తున్నాను ఆయనతో త్వరగా సినిమా చేయాలని.

**మహేష్ బాబుగారి సినిమా గురించి చెప్తారా?**

త్రివిక్రమ్, మహేష్ కాంబినేషన్‌లో వచ్చిన అతడు, ఖలేజా సినిమాలకు థియేటర్స్‌లో రావాల్సినంత ఆదర్ణ రాలేదు. కానీ టీవీల్లో పిచ్చి పిచ్చిగా చూసి ఆ కాంబినేషన్‌పై విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ఏ స్థాయిలో అంచనాలు పెట్టుకొని థియేటర్‌కి వచ్చినా అంతకు మించి మెప్పించేలా ఈ సినిమా ఉంటుంది.0

# ఐక్యూ టీజర్ విడుదల



కాలేజ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఐక్యూ'. కాయగూరల సాయిశరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో హీరోయిన్లు. శ్రీనివాస్ జీఎల్‌బి దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేశారు. హైదరాబాద్, అనంతపూర్‌లో చిత్రీకరణ జరిగాయి. ఈ సినిమా టీజర్ ఫస్ట్‌లుక్, పోస్టర్ విడుదల వేడుక విజయవాడలో ఘనంగా జరిగింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వీటిని ఆవిష్కరించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అద్భుతంగా నటించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బోండా ఉమామహేశ్వరరావు, బూరగడ్డ వేదవ్యాస్, అమ్మిశెట్టి వాసుతో పాటుగా చిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. 'ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, నవంబర్‌లో సినిమా విడుదల చేస్తామని' శ్రీనివాస్ జీఎల్‌బి ఈ సందర్భంగా తెలిపారు. యువ ప్రేక్షకులు మెచ్చే విధంగా సినిమా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇతర పాత్రల్లో సుమన్, సత్యప్రకాశ్, సూర్య గీతాసింగ్, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం ఘటికాచలం, ఛాయాగ్రహానం టి.సురేంద్రరెడ్డి.

# సంప్రదాయాలను ప్రతిబింబించే సద్దుల బతుకమ్మ





బతుకమ్మ అంటేనే ఆడబిడ్డలను గౌరవించుకునేటటువంటి తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది. ఆచార వ్యవహారాలను కనుమరుగుకాకుండాచేసేంది. ఐక్యతను పెంచేటటువంటి జీవన విధానాన్ని అలవాటుచేసేది. కుటుంబ సంబంధాలను తెలిపే జీవన విధానం నుండి వచ్చిన అచ్చ తెలుగువారి పండుగ బతుకమ్మ.

ఇది ప్రకృతి పర్యావరణానికి సంబంధించిన పండుగ. సహజ సౌందర్యానికి ప్రతిక బతుకమ్మ అలంకరణ ఎంత కళాత్మకంగా ఉంటుందో అంత శ్రమతో కూడుకుని ఉన్నదే. బతుకమ్మను పేర్చడానికి పిల్లలు, పెద్దలు, ఆడ, మగ అందరూ కష్టపడాల్సిందే పూలమీదపూలు పెట్టి వరుస మీద వరుస పెట్టి ఎత్తుయిన బతుకమ్మను తయారుచేస్తారు. ప్రతియేటా బతుకమ్మ పండుగ వస్తోందంటే చాలు ఇప్పుడు బతుకమ్మ చరిత్రను సంబంధించి ఏటేటా పదుసంఖ్యల్లో పాటలు విడుదలవుతున్నాయి.



అక్కాచెల్లెలను హుషారెత్తిస్తున్నాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు నివేదించి సత్తుపిండి, సలివిడి, మలిద ముద్దలను ప్రసాదంగా పెట్టి ఊరి చెరువుల్లోకి సాగనంపుతారు. ఆడుతూ పాడుతూ సాగే బతుకమ్మను నీళ్లలోకి సాగనంపేముందు గౌరమ్మగా భావిస్తూ పూజచేస్తారు. గంగమ్మ చెంతకు గౌరమ్మను సాగనంపుతారు. ఈ సద్దుల బతుకమ్మ ఆటతో అలిసినవారికి శక్తి, ఆనందం ఇచ్చేందుకు రుచికే కాకుండా బలానికి కూడా ప్రాధాన్యతనిస్తారు. సద్దుల బతుకమ్మను సాగనంపడమంటే ఆడబిడ్డను అత్తారింటికి సాగనంపడమే ఉన్నంతకాలం ప్రేమతో చూసు కొన్న అమ్మాయిని/కూతురిని అత్తగారింటికి పంపించే క్రమంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, బుద్ధిమాటలు చెప్పి పంపిస్తారో 9 రోజులు బతుకమ్మ ఆడి సద్దుల బతుకమ్మనాడు అంత ప్రేమతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడమే సద్దుల బతుకమ్మ ఉత్సవం. సద్దుల బతుకమ్మ తెంటాణకు ఒక 'ఐకాన్' తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ బతుకమ్మ సంబురాలు వేడుకను నిర్వహించే బాద్యతనుతీసుకుంటుంది. ఎల్.బి.స్టేడియం మహిళలతో నిండిపో తుంది. టాంక్‌బండ్ పట్టచాల నంతగా మారుతుంది. వాగులు, చెరువులు నిండిపోతాయి. గడిచినపోయిన ఎనిమిది రోజుల మాదిరిగా కాకుండా చివరి రోజయిన సద్దుల బతుకమ్మనాడు ప్రతి ఒక్కరూ పోటీపడి పూలను సేకరించి పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. నగరాల్లో ఎంతయినా తక్కువేకానీ గ్రామాల్లోనియితే తంగేడు. గునుగు, అల్లి, తామరలు ఎన్నో రకాల పూలు లభిస్తాయి. ఇవేకాకుండా ఈ మధ్య కాలంలో టేకుపూలతో బతుకమ్మలను పేరుస్తున్నారు. వీటితో పేర్చడంవల్ల బతుకమ్మలు బరువు తక్కువగా ఉంటాయి. చాలా పెద్దగా/ఎత్తుగా కనిపిస్తాయి. నగరాల్లోనయితే సద్దుల బతుకమ్మను పేర్చడంకోసమని వందల రూపా యలు ఖర్చుచేసి పూలుకొంటారు. సదుల బతుకమ్మను తెలుగురాష్ట్రంల్లో (ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం)నే కాకుండా విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఉండేవారంతా దగ్గర దగ్గరగా ఉన్నవారు ఒక్కచోటకుచేరుకుని సద్దుల బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలుగువారి గొప్పతనాన్ని, భారదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా రాష్ట్ర పండుగలుగా గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఇలాంటి ఆచార వ్యహారాలను మరిచిపోకుండా ఉండాలంటే మనముందు తరాలవారికి సంస్కృతి, సంప్రదాయాల గురించి చక్కగా అర్థమయ్యే విధంగా చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగానే భావించాలి. లేకుంటే చరిత్రలో కొంతకాలానికి కనుమరుగైపోతాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు కూడా



కలిసి ఆడతారు. కానీ చివరి రోజయినటువంటి సద్దుల బతుకమ్మ రోజు మాత్రం అందరూ కలిసి ఒకే దగ్గరకు చేరి ఊరంతా చెర్వు గట్టుకు చేరుకుని బతుకమ్మను ఆటాపాడ లతో ఆడుతుంటే అక్కడ ఒక ఉత్సవ వాతావరణం కన్పిస్తుంది. ఎవరికున్నంతలోవారు ఖరీదయిన చీరలు, నగలు వేసుకొన ఆడుతుంటే చూడటానికి కళ్లుచాలవు. స్త్రీలందరూ మైమరచి పోయి ఎంతో ఉత్సాహంతో, కోలాలు వేస్తూ పాటలను పాడు తారు. ఇప్పుడు డిజేలు ఎట్టి బతుకమ్మలు ఆడుతున్నారు. సద్దుల బతుకమ్మకు సంబంధించి పాటలే ప్రాణం. సద్దులరోజు అందరి బతుకమ్మలు ఒకదగ్గరపెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడు తారు. బతుకమ్మ పాటలన్నీ కూడా ప్రజల జీవనాన్ని గురించి చెప్పేవే. తరువాత నీటిలో బతుకమ్మను వేస్తూ వెళ్లిరా అమ్మా మళ్లీ సంవత్సరం రా అంటూ వేస్తారు. తరువాత మహిళాలందరు ఒక్కరికి ఒక్కరు తాము బతుకమ్మతో తెచ్చిన ప్రసాదాలు పంచుకుంటారు. అవి తింటూ వారి వారి ఇంట్లోకి చేరుకుంటారు.

**- సుమశ్రీ**

## నేటి దుర్గమ్మ

# శ్రీ దుర్గాదేవి అలంకారం



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలద్దస్తా భిరాసేవితాం!
హస్త్యైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చావం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిథిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాని న్న ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## ఉయ్యాలో, ఉయ్యాలో ..

కోసలాధీశుడు ఉయ్యాలో - దశరథ నాముండు ఉయ్యాలో
కొండ కోనలు దాటి ఉయ్యాలో - వేటకే బోయెను ఉయ్యాలో
అడవిలో దిరిగెను ఉయ్యాలో-అటు ఇటు జూచెను ఉయ్యాలో
చెట్టు గుబురుల చాటు ఉయ్యాలో-చెరువొకటి కనిపించె ఉయ్యాలో
శబ్దమేదో వినెను ఉయ్యాలో-వరమును సంధించె ఉయ్యాలో
చెంతకు చేరగా ఉయ్యాలో - చిత్తమే కుంగెను ఉయ్యాలో
కుండలో నీళ్లను ఉయ్యాలో-కొనిపో వచ్చిన ఉయ్యాలో
బాలుని గుండెలో ఉయ్యాలో-బాణమే గ్రుచ్చెను ఉయ్యాలో
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో-ఏడ్పుతో దశరథుడు ఉయ్యాలో
శ్రవణుడు నేననె ఉయ్యాలో-చచ్చేటి బాలుడు ఉయ్యాలో
తప్పుజరిగెనంచు ఉయ్యాలో-తపియించెను రాజు ఉయ్యాలో
నా తల్లిదండ్రులు ఉయ్యాలో-దాహంతో ఉండిరి ఉయ్యాలో
ఈ నీళ్ళు గొంపోయి ఉయ్యాలో-ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో
ఒకచోట జూచెను ఉయ్యాలో-ఒణికేటి దంపతుల ఉయ్యాలో
కళ్ళైన లేవాయె ఉయ్యాలో - కాళ్ళైన కదలవు ఉయ్యాలో

### చిత్తు చిత్తుల బొమ్మ

చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన..
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన
రాగిబిందె దీస్క, రమణి నీళ్లకు బోతే..
రాములోరు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
ముత్యాల బిందె దీస్క, ముదితా నీళ్లకు బోతే..
ముద్దు కృష్ణుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
వెండి బిందె దీస్క, వెలది నీళ్లకు బోతే..
వేంకటేశుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
పగిడి బిందె దీస్క, పడతీ నీళ్లకు బోతే..
పరమేశుడు ఎదురాయనమో , వీ వాడలోన..
బంగారు బిందె దీస్క, బామా నీళ్లకు బోతే..
బగవంతుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన
బగవంతుడు ఎదురాయనమో, ఈ వాడలోన
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన

# సాంప్రదాయ నృత్యం దాండియా



నవరాత్రి ఉత్సవాల్లో గుజరాతీ సంస్కృతిని ఎలా మర్చిపోగలరు. దాండియా పునాదిగా భావించే గుజరాత్‌లోని సూరత్‌లో నవరాత్రులు విభిన్నంగా జరుపుకుంటారు. సూరత్‌ను దాండి లేదా తర్బా నగరం అని కూడా అంటారు. దేశ రాజధాని ఢిల్లీలో నివసించేవారు కూడా దాండియా నైట్స్‌ని ఆస్వాదిస్తారు. అనేక ప్రదేశాల్లో నవరాత్రి వేడుకలను నిర్వహిస్తారు. ఇక్కడ గర్బా లేదా దాండియకా నైట్స్‌ను ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో నవరాత్రి ఉత్సవాలు డిపరెంట్ ఉంటాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో దాండియా సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. నగరంలో నవరాత్రి వేడుకల కోసం



దేశవ్యాప్తంగా ఘనంగా దసరా సంబరాలు దాండియా నృత్యాలు కనువిందు చేస్తున్నాయి. నవరాత్రి సందర్భంగా భారతదేశంలోని అనేక ప్రదేశాలలో దాండియా నైట్స్ నిర్వహిస్తారు. సాంప్రదాయ నృత్యం వివిధరకాల పాటలతో డ్యాన్స్ చేస్తూ పండుగ సంబరాలను అంబరం తాకేలా చేస్తారు. మీరు కూడా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చాలా చోట్ల దాండియా నైట్స్ నిర్వహిస్తారు. ఈ నగరంలోని ఇతర ప్రదేశాల మాదిరిగానే, గర్బా, దాండియా నైట్స్‌ని నిర్వహించడానికి చాలా రోజుల మందుగానే సన్నాహాలు చేస్తారు. లేదా దాండియా నైట్‌ని ఆస్వాదించే వారికి వేడుక తర్వాత బహుమతులు కూడా అందిస్తున్నారు. దాండియా లేదా గర్బా అనగానే అందరి మదిలోన ముందుగా గుర్తుకొచ్చేది గుజరాత్. దాండియా రాత్రులు కూడా నిర్వహిస్తారు. ఈ నగరంలో దాండియా నైట్స్ నిర్వహించబడుతున్నాయి. డోమ్ రాన్ గర్బా కూడా ఇక్కడే జరుగుతుంది. ❑

# అమ్మవారి నైవేద్యాలు

## పూర్ణం బూరెలు



**కావలసినవి :** మినపప్పు-ఒక కప్పు, బియ్య 2 కప్పులు, పచ్చి సెనగ పప్పు-2 కప్పులు, బెల్లం తరుగు - 2 కప్పులు, ఏలకుల పొడి - అర టీస్పూను, నూనె-తగినంత, నెయ్యి-అరకప్పు.

**తయారీ :** ◗ ముందుగా మినపప్పు, బియ్యాన్ని కడిగి, సరిపడా నీళ్లుపోసి సుమారు నాలుగైదు గంటలపాటు నానబెట్టాలి. ◗ మెత్తగా రుబ్బి పక్కకు పెట్టుకోవాలి. ◗ పచ్చి సెనగపప్పును కుకరలో వేసి తగినన్ని నీళ్ల జతచేసి ఉడికించి దింపేయాలి ◗బాగా చల్లారాక బెల్లం తరుగు జతచేసి, తడి పోయేవరకు మరోమారు ఉడికించాలి (లేదంటే వేయించేటప్పుడు విడిపోయి నూనెలో కలిసిపోతుంది) ◗ చివరగా ఏలకుల పొడి, నెయ్యి జతచేసి మరోమారు కలిపి దింపేయాలి ◗ఈ మిశ్రమం చల్లారిన తరువాత నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసుకోవాలి. ◗ స్టౌ వెలిగించి పాన్ పెట్టి నూనె వేసి, కాగిన తరవాత ఉండలను మినపప్పు బియ్యం మిశ్రమంలో పూర్తిగా ముంచి నూనెలో వేయాలి. ◗ బంగారు వర్ణం వచ్చేంతవరకు వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి. ◗ పూర్ణం మధ్యలో రంధ్రం చేసి, కాగిన నెయ్యి వేసుకుని తింటే రుచిగా ఉంటాయి.

## నేతిగారెలు



**కావలసినవి :** మినపప్పు-4 కప్పులు, పచ్చిమిర్చి-10, పచ్చికొబ్బరి తురుము-ఒక టీస్పూను, అల్లం ముద్ద- 5 టీస్పున్లు, నెయ్యి-తగినంత, దాల్చినచెక్క-రెండు, లవంగాలు-2, ఉప్పు-తగినంత, నల్ల మిరియాలు-ఒకటీస్పూను, జీలకర్ర: ఒక టేబుల్ స్పూను.

**తయారు చేయువిధానం :** ◗ ముందుగా మినపప్పును మూడు గంటలపాటు నీళ్లలో నానపెట్టాక, మిక్సీలో వేసి మెత్తగా చేయాలి ◗ మీక్సిలో నూనె మినహా మిగతా పదార్థాలన్నీ జతచేసి మెత్తగా చేసి, రుబ్బుకున్న మినప్పిండిలో వేసి బాగా కలపాలి. - స్టౌ వెలిగించి పాన్ పెట్టి తగినంత నెయ్యివేసి కాచాలి. ◗ గారెలు వేసే ముందు ఉప్పు జతచేయాలి ◗ పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ, ప్లాస్టిక్ పేపర్‌పై గారెలుగా ఒత్తి, కాగిన నేతిలో వేసి బంగారు వర్ణం వచ్చేంతవరకు వేయించి, పేపర్ మీదకు తీసుకోవాలి. (అల్లం చట్నీతో తింటే రుచిగా ఉండమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మంచిది).

## కొబ్బరి పులిహోర

**కావలసినవి:** బియ్య-2 కప్పులు, ఎండుకొబ్బరి తురుము-ఒక కప్పు, చింత పండు-50 గ్రా, ఆవాలు-ఒకటీ స్పూను, జీలకర్ర-ఒకటీ స్పూను, పచ్చి సెనగపప్పు-ఒక టేబుల్ స్పూను, మినపప్పు-ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి-6, పిచ్చి మిర్చ-4, కరివేపాకు-మూడు రెమ్మలు, ఉప్పు-తగినంత, పసుపు-కొద్దిగా, ఇంగువ-పావుటీస్పూను, నూనె-2 టేబుల్ స్పూన్లు, వేయించిన పల్లీఉ-ఒక టేబుల్ స్పూను, జీడిపప్పులు-10.

**తయారు చేయువిధానం :** ◗ బియ్యాన్ని శుభ్రంగా కడిగి, తగిన్ని నీళ్ల జతచేసి ఉడికించాలి. ◗ అన్నం వేడిగా ఉండగానే ఒక ప్లేటులోకి తీసుకుని, గరిటెతో పొడిపొడిలాడేలా కదపాలి ◗ స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, పచ్చి సెనగపప్పు, మినపప్పు, జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి పచ్చిమిర్చి కరివేపాకు, ఇంగువ ఒకదాని తరువాత ఒకటి వేసి బాగా వేయించాలి. ◗ చింతపండు పులుసు, ఉప్పు, పసుపు జతచేసి బాగా కలిపి, కొద్దిసేపు ఉడకనివ్వాలి. ◗ దింపే ముందు ఎండు కొబ్బరి తురుము జతచేసి కలిపి దింపేసి, అన్నం మీద వేసి బాగా కలియబెట్టాలి. పల్లీలు, జీడిపప్పులు జతచేసి మరోఆరు కలిపి, గంటసేపటి తరువాత అందిస్తే రుచిగా ఉంటుంది. (ఇదే పద్ధతిలో పెసర పిండి పులిహోర, ఆవపులిహోర, దానిమ్మ రసం పులిహోర, నువ్వుల పొడి పులిహోర కూడ తయారుచేసుకోవచ్చు.)



## పెసర పప్పు పొంగలి


**కావలసిన :** బియ్యం ఒక కప్పు, పెసరపప్పు-ఒక కప్పు, బెల్లం 2 కప్పులు, నీళ్లు:నాలుగున్నర కప్పులు, జీడి పప్పులు-10, కిస్‌మిస్-10, ఎండుకొబ్బరి ముక్కలు, అరకప్పు, ఏలకుల పొడి, అరకప్పు, నెయ్యి అర కప్పు.



**తయారు చేయువిధానం :** - ముందుగా స్టౌ మీద పాన్ పెట్టి దానిలో నెయ్యి వేసి కరిగాక, ఎండుకొబ్బరి ముక్కలు వేసి కొంచెం ఎర్రగా వేగి, సువాసన వచ్చే వరకు వేయించాక, జీడిపప్పు, కిస్‌మిస్ కూడా వేసి వేయించిన పక్కన పెట్టుకోవాలి.◗ అడుగు మందంగా ఉన్న గిన్నె తీసుకొని బియ్యం, పెసరపప్పు కలిపి కడిగి నాలుగున్నర కప్పుల నీరు పోసి స్టౌమీద పెట్టుకోవాలి. ◗ అన్న వండినట్లుగానే ఉడికించుకుంటూ (అన్నం మొత్తం పలుకు లేకుండా ఉడకాలి) ◗ అన్నం మొత్తం ఉడికిన తరువాత ఎసరు లేకపోతే కొంచెం నీరు పోసుకోవచ్చు)కొంచెం నీరు ఉన్నప్పుడే దానిలో బెల్లం తురుము వేసి కరిగే దాకా మధ్యమధ్యలో కలుపుతూ అడుగు అంకుండా చూసుకోవాలి.◗ బెల్లం మొత్తం కరిగిన తరువాత, ముందుగా వేయించి పెట్టుకున్న కొబ్బరి ముక్కలు, జీడిపప్పు, కిస్‌మిస్‌లతో పాటుగా నెఇయ్య కూడా వేసి బాగా కలిపాలి. ◗ అంతే... ఎంతో రుచికరమైన తియ్యటి పెసర పప్పు పొంగలి సిద్ధమై నట్లే. నవరాత్రి సందర్భంగా కేరళ, తమిళ నాడు రాష్ట్రాలలో ఈ వంట కాన్ని ప్రత్య కంగా తయారు చేస్తారు.

## బాదం పాయసం

**కావలసినవి :** బాదం పప్పులు, ఒక కప్పు, పాలు-6 కప్పులు, పంచదార - ఒక కప్పు, కుంకుమ పువ్వు-కొద్దిగా, నీల్లు - ఒక గ్లాసుడు.



**తయారీ :** ముందుగా బాదం పప్పులు వేడి నీటిలో వేసి గంట సేపు ఆనిన తరువాత,నీల్లు ఒంపేసి, బాదం పప్పులనై వుండే పొట్టును తీసే యాలి. ◗ తరువాత నీటిని వంచి బాదం గింజలపై వుండే పొట్టును తీసేసి, బాదం పప్పులను మిక్సీలో వేసి, మెత్తటి పేస్టులాగా చేసు కోవాలి (అవసరం అయితే పాలు వేసు కోవాలి). ◗ బాదం పేస్టును పాన్‌లో వేసి 5-10 నిమిషాలు వేడి చేయాలి. ◗ చక్కెర జత చేసి మరి కాసేపు ఉంచి, బాగా చిక్కగా

◗ చక్కెర జత చేసి మరి కాసేపు ఉంచి, బాగా చిక్కగా అయిన తరువాత పాలు మొత్తం పోసి ఉడికించాలి.◗ కుంకుమపువ్వుతో అలంకరించితే, రుచకరమైన బాదం పాయసం రెడీ. ❑

# ఎక్స్‌పైరీ డేట్ చూసి..

ఇంట్లో సరకులు కొనేటప్పుడు ఎక్స్‌పైరీ డేట్ చూసి మరీ తీసుకుంటాం. మరి ఆ డేట్ లేకుండా మన ఇంట్లోనే ఎక్స్‌పైరీ అయిన వస్తువులను మాత్రం అలాగే వదిలేస్తాం. కానీ వాటి వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి అని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ అవేంటంటే..!



**తడి టవళ్లు..** తడిగా ఉన్న టవల్ మీద బ్యాక్టీరియా త్వరగా చేరుతుంది. కాబట్టి వీటిని వీలైనంత త్వరగా ఆరబెట్టాలి. అలాగే ఒక టవల్‌ను సంవత్సరం కన్నా ఎక్కువ **వాడకూడదు. -**

**టూత్ బ్రష్‌లు :** మనం రోజూ వాడే టూత్ బ్రష్‌లు కూడా కనీం మూడు నెలలకోసారి మార్చుతుండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**దిండ్లు..** తలగడ లేకపోతే నిద్ర పట్టదు కొంతమందికి. అయితే వాటిని కూడా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాలి.

**మసాలా దినుసులు ..** కొన్ని రకాల లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వంటివి ఎక్కువ రోజులు నిల్వచేయరాదు. వీటిని అరునెలలకంటే ఎక్కువ రోజులు వాడొద్దు.

**దువ్వెనలు ..** దువ్వెనల్ని కూడా వారినికి లేదా కనీసం 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలి. అలాగే ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజులు దువ్వెనని వాడకూడదు.

**జాగింగ్ షూస్..** రోజూ వేసుకునే జాగింగ్ షూలను కూడా సంవత్స రం కంటే ఎక్కువ రోజులు వాడకూడదు. అలా వాడటం వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. ❑

# మెరుపునిచ్చే పోషకాలు

విటమిన్-ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే బాదంలు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ఈ పోషకాల గనులను అందానికి మెరుగులు దిద్దుకోవడానికి వాడొచ్చు.

**నునుపుగా మారాలంటే :** ఐదారు బాదం గింజల్ని రాత్రి నానబెట్టి మర్నాడు కాస్త బరకగా పేస్టు చేయాలి దీంట్లో రెండు చెంచాల తేనె, అర చెంచా పాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి స్క్రబ్ చేయాలి. అరగంట తర్వాత గోరుమెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల మృత కణాలు తొలగి చర్మం సులువుగా మారుతుంది.

**తేమగా ఉండాలంటే :** నాలుగు చెంచాల బాదం పేస్టులో రెండు చెంచాల అరటి పండు గుజ్జు చెంచా



గులాబీనీరు కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఇరవై నిమిషాల తర్వాత శుభ్రంగా కడిగేయాలి. వారినికోసారైనా ఇలా చేస్తే ముఖం తేమటా, తాజాగా కనిపిస్తుంది.

**మెరవాలంటే :** నానబెట్టి రుబ్బిన రెండు చెంచాల బాదం పేస్టులో చెంచా సెనగ పిండి, కొద్దిగా పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి పావుగంట అరనివ్వాలి. తర్వాత వేళ్లను తడిచేసు కుని సవ్య, అపసవ్య దిశల్లో మృదువుగా మర్దనా చేయాలి. తరచూ ఇలాచేస్తే తేడా మీకే తెలుస్తుంది. ❑

# సఫారీలను బెంబేలెత్తించిన టీమిండియా

## రెండో టి20లో 16 పరుగుల తేడాతో గెలుపు



**గువాహతి:** గెలుపేలక్ష్యంగా గౌహతి వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టి20 మ్యాచ్‌లో భారత్ 16 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈ పోరులో దక్షిణాఫ్రికా మూడు వికెట్ల నష్టానికి 221 పరుగులుచేసి ఓవర్లు పూర్తికావడంతో ఇక భారత్ 16 పరుగుల తేడాతో విజయం సాధిం చేందుకు మార్గం వేసింది. సఫారీలతో సిరీస్ ఆధిక్యంతోనిలిచింది. 2:0 తేడాతో ప్రస్తుతం టీమిండియా మూడో మ్యాచ్‌నుసైతం గెలిచేవిధంగా ఉరకలు వేస్తోంది. గెలుపేలక్ష్యంగా టీమిండియా బ్యాటర్లు దూకుడు చూపించారు. మొదటినుంచే దొరంవగా సాగిన టీమిండియా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. రాహుల్, సూర్యకుమార్ యాదవ్, కోహ్లీలు చెలరేగి ఆడటంతో 20 ఓవర్లకు 3 వికెట్లనష్టానికి 237 పరుగులు చేసి భారీ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఉంచింది. ఓపెనర్లుగా వచ్చిన రోహిత్ రాహుల్‌లు దూకుడుతో సాగారు. తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య కుమార్ యాదవ్ ఫోర్లు, సిక్సర్లతో రెచ్చిపోయాడు. కోహ్లీకి దినేశ్‌కార్తీకజత కావడంతో 20 ఓవర్లు ముగిసేసరికే భారత్ భారీ స్కోరుచేసి సఫారీలకు భారీ లక్ష్యం ముందుంచింది. 9.5 ఓవర్లలోనే భారత్ 96 పరుగులుకు చేరింది. వీరిద్దరిని కేశవ్‌మహరాజ్ వేరుచేయగా భారీ షాట్‌కు ప్రయత్నించి కెప్టెన్ రోహిత్‌శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ చేతికి దొరికిపోయి పెవిలియన్‌కు చేరుకున్నాడు. 37 బంతుల్లో 43పరుగులుచేసిన రోహిత్ తృటిలో అర్థసెంచరీ మిస్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లీ కాసేపటికే అర్థసెంచరీపూర్తిచేసుకున్న రాహుల్‌కూడా కేశవ్‌మహరాజ్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. 28 బంతుల్లోనే 57 పరుగులుచేసి ఎల్బీ డబ్ల్యు అయ్యాడు. తర్వాత సూర్యకుమార్ ఎంట్రీతో సౌతాఫ్రికా బౌలర్లకు చుక్కలు కనిపించాయి,. వచ్చినబంతిని వచ్చినట్లు బౌండరీకి తరలించడంతో సఫారీ బౌలర్లకు దిమ్మదిరిగింది. 18 బంతుల్లోనే సూర్యకుమార్ అర్థసెంచరీపూర్తిచేసాడు. 22 బంతుల్లోనే ఐదుఫోర్లు, ఐదు సిక్సులతో 61 పరుగులుచేసి స్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. 18 ఓవర్లలో మొదటి బంతికి అవసరమైన పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా క్రీజును వీడాడు. కోహ్లీకూడా దూకుడుగా ఆడి 28 బంతుల్లోనే ఏడుఫోర్లు ఒక సిక్స్‌తో 49 పరుగులుచేసాడు. సూర్యకుమార్ వికెట్‌తోక్రీజులోకి వచ్చిన దినేశ్‌కార్తీక్ రెండుసిక్సులు ఒక పోరుతో 17 పరుగులుచేసాడు. 20 ఓవర్లుపూర్తి చేసేసరికే 237 భారీ పరుగులతో టీమిండియా సఫారీలకు పనిచెప్పింది. బ్యాటింగ్‌లోదూకుడుచూపించిన టీమిండియా సభ్యులు మొత్తం బౌలింగ్‌లోను తమ సత్తాచూపించి సఫారీ జట్టుసభ్యులకు ఊపిరాడనీయకుండా కట్టడిచేసారు. లక్ష్యఛేదనకు వచ్చిన సఫారీ బ్యాటర్లు తొలినుంచే తడబడ్డారు. ఓపెనర్లుగా క్వింటన్ డీకాక్, టెంబా బువమా క్రీజులోకి రాగా తొలి ఓవర్‌ను దీపక్‌చాహర్ మెయిడిన్‌చేసాడు. తర్వాత బౌలింగ్‌చేసిన అర్ష్‌దీప్‌సింగ్ రెండో బంతికే దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా కోహ్లీచేతికి క్యాచ్ ఇచ్చి డకౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రొసోవ్, అదే ఓవర్‌లో నాలుగో బంతికి దినేశ్‌కార్తిక్‌కు చిక్కాడు. ఒక్కపరుగుకే సఫారీజట్టు రెండు వికెట్లు నష్టపోయింది. భారత్ బౌలర్ల ధాటికి 47 పరుగులవద్ద సఫారీలజట్టు మూడో వికెట్ నష్టపోయింది. జట్టును ఆదుకునే బాధ్యత డీకాక్, డేవిడ్‌మిల్లర్లపైనే పడింది. పది ఓవర్లకు 70 పరుగులు మాత్రమే ఉన్న స్కోరును వీరిద్దరూ 17వ ఓవర్‌ముగిసే సమయానికి 175 పరుగులకు చేర్చారు. చివరి ఓవర్‌లో మూడో బంతికి భారీ సిక్స్ కొట్టి మిల్లర్ తన సెంచరీపూర్తిచేసాడు. డేవిడ్ మిల్లర్ సెంచరీచేసినా జట్టు విజయం సాధించలేకపోయింది.



# ఒడిఐ కెప్టెన్‌గా శిఖర్‌ధావన్

## వైస్‌గా శ్రేయస్ అయ్యర్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ ఆడుతున్న భారత ద్వితీయ శ్రేణిజట్టును బిసిసిఐ వెల్లడించింది. 16 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలను వెల్లడించింది. శిఖర్ దావన్ జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడు. సంజూశాంసన్‌కు వైస్‌కెప్టెన్సీ ఇస్తారని భావించినా సెలక్టర్లు శ్రేయస్ అయ్యర్‌ను ధావన్ డిప్యూటీగా ఎంపికచేసారు. యువ ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్ ఛాన్స్ దక్కించుకోగా ఇండియా ఎ జట్టు తరపున చెలరేగిన ఆర్సీబి స్టార్ బ్యాటర్ రజత్ పటీదార్‌కు తొలిసారి టీమిండియా పిలుపు వచ్చింది. షమీ తప్ప స్టాండ్‌బై ఆటగాళ్లంతా ఉన్నారు. రాహుల్‌త్రిపాఠికి మరోసారి అవకాశం దక్కింది. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, సంజుశాంసన్‌కు అవకాశం దక్కితే స్పిన్ ఆల్‌రౌండర్లు షాబాజ్ అహ్మద్, పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్ ఠాకూర్ జట్టులోకి వచ్చారు. స్పెషలిస్టు స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లను తీసుకున్నారు. దేశవాలీ క్రికెట్‌లో సత్తాచాటిన ముకేష్‌కుమార్‌కు తొలిసారి టీమిండియా పిలుపు అందింది. ఇక వరల్డ్‌కప్ టీమ్ స్టాండ్‌బైలో ఉన్న మహ్మద్ సిరాజ్, దీపక్ చాహర్‌లను కూడా ఈసిరీస్‌కు ఎంపికచేసారు. ఆసియా కప్‌లో దారుణంగా విఫలమైన ఆవేశ్‌ఖాన్ మళ్లీజట్టులోకి వచ్చాడు. ఇక తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మకు మరోసారి మొండి చెయ్యి చూపించారు. టి20 ప్రపంచకప్ స్టాండ్‌బైగా ఉన్న అందరినీ సిరీస్‌కు ఎంపికచేసారు. మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ లక్నో వేదికగా దసరా పండుగ మరుసటిరోజే జరుగుతుంది. రెండోమ్యాచ్ రాంచీ వేదికగా తొమ్మిదిన జరుగుతుంది. చివరిమ్యాచ్ ఢిల్లీ వేదికగా ఈనెల 11న జరుగుతుంది. చివరిగా వన్డేసిరీస్‌కు కెప్టెన్‌శిఖర్‌ధావన్, వైస్‌గా శ్రేయస్ అయ్యర్, రుతురాజ్‌గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటీదార్, రాహుల్‌త్రిపాఠి, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్, షెహబాజ్ అహ్మద్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, రవిబిష్ణోయ్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, మహ్మద్‌సిరాజ్, దీపక్‌చాహర్‌లున్నారు.

# ప్రపంచంలో బుమ్రా లాంటి పేసర్లు ఎవ్వరూలేరు!

## ఆసీస్ మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్





**న్యూఢిల్లీ:** జస్‌ప్రీత్‌బుమ్రా లాంటి భారతపేస్‌బౌలర్‌ప్రపంచంలో మరొకరు లేరని, మిగిలిన ఎవ్వరూ ఆతడిస్థానం భర్తీచేయలేరని ఆసీస్‌మాజీ ఆల్‌రౌండర్ షేన్‌వాట్సన్ పేర్కొన్నాడు. అటాకింగ్, డిఫెన్సివ్ బౌలర్ అయిన బుమ్రా లేకపోతే ప్రపంచకప్ గెలవడం భారత్‌కుకష్టమేనన్నాడు. అద్భుతనైపుణ్యం కలిగిన బుమ్రాఅటాకింగ్, డిఫెన్సివ్‌గా బౌలింగ్‌చేయడంలో ప్రపంచంలోనే ఉత్తమం అని అన్నాడు. పిట్‌గా లేక ఆతడు ఈ ప్రపంచకప్‌లో ఆడలేకపోతే టీమిండియాకు తీవ్రనష్టం అన్నాడు. డెత్‌ఓవర్లలో విజయవంతంగా బౌలింగ్‌చేసే బౌలర్లు దొరకడమే అదృష్టమని, అదే పెద్ద ఛాలెంజ్ అన్నాడు. టోర్నీలో భారత్‌చివరివరకూ నిలవాలంటే జట్టులోని పేసర్లు ఆతడి పాత్రను పోషించాలని అన్నాడు. బుమ్రాగాయంపై కోచ్ ద్రవిడ్ ఇప్పటికే స్పందించాడు. పరీక్షలకోసం జాతీయ క్రికెట్ అకాడమికి వెళ్లాడని, అక్కడ వైద్య బృందం పరిశీలించి పరిస్థితి ఏంటనేది వెల్లడిస్తుందని తెలిపాడు. ఇప్పటివరకూ అధికారిక ప్రకటన ప్రకారం బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కుమాత్రమే అందుబాటులోలేదని, జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడని అక్కడవైద్యబృందం పరిశీలించిస్పష్టంచేస్తుందన్నాడు. బుమ్రాను దక్షిణాఫ్రికాతోసిరీస్‌కు మాత్రమే తప్పించారని, సానుకూల నిర్ణయం వస్తుందనే భావిస్తున్నట్లు చెప్పాడు.

# అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్




**ముంబై, అక్టోబరు 2:** మీరు వంట గ్యాస్ వాడకం నుంచి ఆదాయపు పన్ను దరఖాస్తు చేసే వరకు ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. ఎందుకంటే అక్టోబరు 1 నుంచి దేశంలో కొన్ని పెద్ద మార్పు లు జరగబోతున్నాయి. దీని కారణంగా మీకు మరింతగా ఖర్చు పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులు, అటల్ పెన్షన్ యోజన ప్రయోజనాన్ని అక్టోబరు 1 నుంచి పొందలేవు. దీనితో పాటు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి నియమాలు కూడా మారుతాయి. నామినేషన్ ప్రక్రియ కూడా అవసరమవుతుంది. అదే సమయంలో ఎన్‌పిఎస్ లో ఇ-నామినేషన్ తప్పనిసరి చేయబడుతుంది. ఇది కాకుండా ఆన్‌లైన్ కొనుగోళ్లకు కార్డులకు బదులుగా టోకెన్లను ఉపయోగించబడుతుంది. మీరు ఎల్‌పిజిని ఉపయోగిస్తుంటే గ్యాస్ సిలిం డర్ల ధరలు ప్రతి నెల 1వ తేదీన సమీక్షించబడ తాయనే విషయం తెలిసిందే. ఈ సారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు తగ్గుతాయని భావించినా, వాణిజ్య సిలిండర్‌పై రూ.25 మేర తగ్గించాయి చమురు కంపెనీలు. దీంతో కొంత ఊరట లభించినట్లయింది. ఆర్‌బిఐ సూచనల మేరకు అక్టోబర్ 1 నుంచి కార్డు చెల్లింపులకు టోకెన్ విధానం అమల్లోకి రానుంది. దీని అమలు తర్వాత, వ్యాపారులు, చెల్లింపుల అగ్రి గేటర్లు, చెల్లింపు గేట్‌వేలు కస్టమర్ల కార్డ్ సమా చారాన్ని రక్షించలేరు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసా లను అరికట్టడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ విధా నం ఏర్పాటుతో మీరు మోసాల బారినుంచి కాపాడుకోవచ్చని అంటున్నారు నిపుణులు. ఇంతకుముందు కస్టమర్ తన క్రెడిట్ కార్డు, డెబిట్‌కార్డ్ వివరాలను చెల్లింపు కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌తో పుంచుకోవాల్సి ఉండేది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఈ సమాచారాన్ని తమ వద్ద సురక్షితంగా ఉంచడానికి, తదుపరి ఏదైనా లావాదేవీ కోసం ఈ సమా చారాన్ని ఉపయోగించేందుకు ఉపయోగించబడ తాయి. దీంతో సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. దీన్ని నివారిం చేందుకు రిజర్వ్ బ్యాంకు టోకనైజే షన్ నిబంధనను రూపొందించింది. వాస్తవానికి మీ క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలకు బదులుగా టోకెన్ జారీ చేయబడుతుంది. మీరు ఆన్‌లైన్ చెల్లింపు చేసి నప్పుడు వ్యాపారి ఈ టోకెన్ నంబర్‌ను మాత్రమే పొందుతారు. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే వారు అక్టోబరు 1 నుంచి అటల్ పెన్షన్ యోజన ప్రయోజనాన్ని పొందలేరు. అంటే రూ.2.50 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు అటల్ పెన్షన్ యోజనలో పెట్టుబడి పెట్టలేరు. ప్రస్తుత నిబంధ నల ప్రకారం, 18సంవత్సరాల నుంచి 40సంవ త్సరాల మధ్య వయస్సు గల భారతీయ పౌరుల ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లించినా చెల్లించక పోయినా ఈ ప్రభుత్వ పెన్షన్ పథకంలో చేర వచ్చు. ఈ పథకం కింద ప్రతి నెలా రూ.ఐదు వేల ఫించన్ అందచేస్తారు. అక్టోబర్1 నుంచి మ్యూచు వల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వ్యక్తులు నామినే షన్ సమాచారంఇవ్వడం తప్పనిసరి. ఇలా చేయడంలో విఫలమైన పెట్టుబడిదారులు డిక్లరేషన్ ఫారమ్‌ను పూరించాలి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును పెంచిన తర్వాత బ్యాంకు లు పొదుపు ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీని పెంచాయి.

# వ్యాపార వృద్ధిలో డిజిటల్ మార్కెటింగ్ కీలకం

ముంబై, అక్టోబరు 2: ప్రపంచీకరణ విస్తరిస్తున్న తరుణంలో కాలానుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే వాణిజ్య సంస్థలన్నీ కొత్తదారులు వెతుక్కుంటూ వ్యాపార విస్తరణ చేసుకుంటున్నాయి. శాస్త్రీయ సంప్రదాయ మార్కెటింగ్‌ను పక్కను నెట్టి డిజిటల్ మార్కెట్‌పై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. డిజిటల్ మార్కె టింగ్‌లోకి ప్రవేశించకపోతే భవిష్యత్తులో వ్యాపా రం వృద్ధి చెందకుండా మన పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. దానికి ఉదాహరణే నోకియా సెల్ ఫోన్ల తయారీ కంపెనీ. ఒకప్పుడు మార్కెట్‌లో ఒక ఊపు ఊపున నోకియా కంపెనీ నేడు దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిం ది. దానికి కారణం మారుతున్న కాలానుగుణంగా నోకియా మారకపోవడమే. డిజిటల్ మార్కెటింగ్ వ్యాపారానికి ఎన్నో అవకాశాలను, వృద్ధిని తీసు కొస్తుంది. కంపెనీ వస్తువులను ప్రపంచానికి తెలియచేసి అమ్మకాలు పెంచుతోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.